
ఆంధ్రసచిత్ర వారపత్రిక






రాసలీలలు
వ్యాసం





ANDHRA SACHITRA
VARA PATRIKA
25-5-60 25 న.పై.



చ క్రా కా ర ము

ఫోటోలు:— కె. యస్. వి. ప్రసాద్, (ముమ్మిడివరం.)

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
మరియు ఫేస్ పౌడరు వాడి
అందాల భరిణగా కనపడండి

మొదట, తేలికైన మరియు మంచువలె మన్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమును రాసుకోండి. అది మీ మన్నికమైన ము: చర్మమునకు రక్షణనిచ్చి దానిని మృదువుగా, మనోహరముగా ఉండేలా ఉంచుతుంది. జిడ్డులేని యీ క్రీము ముఖముమీద చిన్నచిన్న కళంకములన కనపడకుండా ఉంచుతుంది మరియు పౌడరును అంటుకొని ఉండేలా చేస్తుంది

తరువాత, మెత్తని పాండ్స్ ఫేస్ పౌడరును తేలికగా పైపైన అద్దుకోండి. అది మీ ముఖముయొక్క రంగులో కలిసిపోతుంది మరియు దానికి శోభను చేకూరుస్తుంది!

ప్రతి సారి పైవిధముగా చేస్తే మీరు గంటలతరబడి అందముగా కనబడతారు!

ప్రపంచమంతటా
సౌందర్యవతులు
వీటినే ఎన్నుకొంటారు



IWT. P. 72

చీస్‌బ్రొ-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ. లో సంస్థాపించబడినది)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 37

25-5-60
బుధవారం

శార్వరి వైశాఖ అమావాస్య

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రాలు:
హైదరాబాద్ ముబీస్ వారి
'జల్సారాయుడు' చిత్రంలో
జగ్గయ్య, జమున.

ఉత్తరాలు

కొంటె కోణం?

18-5-60 వారపత్రికలో జ్యోతిషం-శాస్త్రమా కాదా అనే విషయంలో, అది శాస్త్రం ఎంతమాత్రం కాదు అనే విషయమే దృష్టిలో పెట్టుకుని కేవలం పాక్షికదృష్టితో చర్చించినట్లు కనిపిస్తోంది. చంద్రగారు దీన్ని అన్ని కోణాల్లోంచి చూసివుండవలసింది. జ్యోతిశ్శాస్త్రంలో అసలు నిజమనేది యెంతమాత్రం లేకపోతే మనదేశంలోనేకాక, పాశ్చాత్యదేశాలలో కూడా దీన్ని యెందుకు అంతమంది గుర్తిస్తున్నారు? మానవజీవితంపై గ్రహాల ప్రభావం కొంత కాకపోతే కొంతైనా వుండి తీరుతుంది. కాకపోతే జ్యోతిష విద్యాప్రవీణులమని చెప్పుకునేవారు, అసలు ఫలితాలు కొద్దిగా వున్నవాటిని గోరంతలు కొండంతలు చేసి చెప్పడం కద్దు. అదే వారి వృత్తి కావడం మూలాన వచ్చినవారిని తృప్తిపరచడం వారి విధి అనుకుంటారు. అంతేగాని యీ శాస్త్రం శుద్ధ అబద్ధాల పుట్ట అని, యేమాత్రం నమ్మడానికి వీలులేదని చెప్పడం సమంజసంకాదు.

అనిపెద్ది వెంకటరమణరావు
(విజయవాడ)

* * *

జ్యోతిషం అక్షరాలా శాస్త్రం. ముమ్మాటికీ శాస్త్రం. కాదంటూ వాదించిన చంద్రగారి వ్యాసం కాదని నిరూపించలేకపోయింది.

డి. కృష్ణశాస్త్రి
(విజయవాడ)

* * *

పొట్టకూటికి కక్కుర్తిపడి అవాకులూ చెవాకులూ కూసేవారి మాటలు చెల్లవని శాస్త్రాన్నే కాదంటారా? హరా! ... పోతే భాస్కరాచార్యుడి కథ మీరు చదివితే ఓహో అనుకోవాలి తప్ప, అది నిజమైనట్టు దాఖలా లేవీ లేవు.

రావు, (విశాఖపట్నం)

* * *

వంచనా శిల్పానికి పుట్టిల్లయిన జోస్యాన్ని ఇంత నిశితముగా ధైర్యముగా ఖండించిన చంద్రగారికి నా జోహారులు.

కుమారి ప్రమీల
(ఏలూరు)

* * *

జ్యోతిషంశాస్త్రమునో కాదో చెప్పగల తాహతే నాకు లేదుకాని, మా తండ్రిగారి విషయంలో నైతేనేమి, నా విషయంలో నైతేనేమి, మా చిన్నక్క విషయములో నైతేనేమి జ్యోతిషం ద్వారా మేము రూఢిగా తెల్సుకొన్నవి అన్నీ సక్రమంగా జరిగాయని చెప్పటను ఆనందిస్తున్నాను.

పి. రాజారత్న
(సికిందరాబాద్)

* 'చాలా దూకుడుగా రాశారు' అని ఇదివిని మా అమ్మమ్మగారన్నారు.

పి. అన్నలక్ష్మి, (మద్రాసు).

* * *

...నాకు ఒళ్ళు మండిపోతోంది. నాక్కూడా కానీ శోకాలు వస్తే బాగుణ్ణు చంద్రగారి పని పడుదును.

పి. వి. వి. ఎల్. నరసింహారావు, (గుంటూరు),

తెలుగు వెలుగులు

ఉత్తర భారతంలో గొప్ప పదవిలో ప్రకాశిస్తున్న 'క్షీణ కాయుడు' శ్రీ కొత్త రఘురామయ్యగారిని తెలుగు వెలుగులలో ప్రకాశింపజేసినందుకు ధన్యవాదములు.

జే. సి. శ్రీరాములు, (గుంటూరు).

* * *

తెలుగు వెలుగులలో కొత్త శక్తి 'రఘురామయ్యగారు' కళ్ళు మిరుమిట్లు గొలుపుట లేదు. నాడీ ఇంచుమించు అలాటి పేరు కాబట్టి ఇది అన్యాయంతో రాసింది అయితే కానచ్చు.

సి హెచ్. రఘురాం, (హైదరాబాద్).

* * *

భాగ్యనగరంలో భాగ్యవంతులు యింట్లో పుట్టి, దేశం కాని దేశంలో చదువుకుంటూ, స్వదేశం నుంచి విదేశానికి వచ్చిన తన తోటి క్రికెట్ ఆటగాళ్ళకు అండగా నిల్చి, మాంచెస్టరు కన్నా రెండంతలు గొప్పతనాన్ని ప్రదర్శించి, దేశగౌరవాన్ని ఇనుమడింప చేయుటయే కాక, ముఖ్యంగా ఆంధ్రపత్రిక తెలుగు వెలుగుల శీర్షికలో వెలుగుగా ప్రకాశించిన బేగ్ ధన్యుడు.

వి. జి. కృష్ణ (మద్రాసు.)

'బడిలో అలజడి'

ఈ వారం "ఆంధ్ర సచిత్రవారపత్రిక" (11-5-60) చాలా బాగుంది. అందులో మధురాంతకం రాజారాంగారు వ్రాసిన "బడిలో అలజడి" చాలా బాగుంది.

ఎం. ఎం. కె. గాంధీ (కడ్లాది)

* * *

ఉపాధ్యాయునికి మేము మేలు చేకూరుస్తున్నాము అనుకుంటూనే పతివారూ ఏదో రీతిగా ఉపాధ్యాయునికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చేవారే—ఉపాధ్యాయుని లోపాలను ఎంచిపోసే ఉపన్యాస వాక్యాలు తమ ఆస్తి అన్నట్లు ఉంటారు.

ఉపాధ్యాయుని అరికట్టడంలో చూపే వారెవరూ కానరారు. ఒక వేళ చూపినా ప్రక్కవాళ్ళలా నటిస్తూ తప్పించుకు తిరుగుతారు. ఈ వ్యాసములో ఉపాధ్యాయుల అగచాట్లు ఎంచిపోసినా ఉపాధ్యాయునికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వకుండా ఉండలేక పోయారు "రాజారాం"గారు.

యస్. నారాయణరావు (హైదరాబాద్.)

* * *

"బడిలో అలజడి" అనునది బాగున్నా సమగ్రంగా లేదు; కేవలం లోపాల్నే యునా సరిగా ఆలోచించలేదు. విద్యావిధానాన్ని ఉపాధ్యాయుడి దృష్టితో నే విమర్శించడం జరిగింది; సరియైన సద్భావాలకు తోడ్పడమిచ్చే సూచనలు ఏమీ లేవు

వి. ఎల్. ఎన్. మూర్తి, (ఖమ్మంమెట్టు).

* * *

వ్యాసం సమంజసంగా లేదు. రచయిత చెప్పినరకం ఉపాధ్యాయులు ఏ కొద్దిమందో వుంటారు. కోర్సు కంప్లీట్ చెయ్యటానికి పాటుపడేవారు చాల తక్కువుంటారని నా అభిప్రాయం.

కవికల వెంకటేశ్వరరావు, (సామర్లకోట).

"బడిలో అలజడి" కేటి "బడిగంటలు"లా గాక "గుడిగంటలు"లా ఉపాధ్యాయ విద్యార్థి లోకాలకు మేలుకొలుపు పాడుతుందని ఆశిస్తున్నా.

వనిగళ్ళ పూర్ణచంద్రరావు, (గుంటూరు).

* * *

రచయిత నిజంగా బడిపంతులే అయి ఉండాలి. రెండుమూడు టీచర్ల యూనియన్లు ఓ వెయ్యి బహిరంగ సభలు కూడా బడిపంతుళ్ళ బాగోగుల మీద పత్రికాముఖాన ప్రచురితమైన వ్యాసమంత చక్కగా ప్రజలకు తెలియజేయలేవు.

పులగం గోపిరెడ్డి, (హైదరాబాద్).

* * *

"అల్లరికి అసలు కారణం" "పూర్వ విద్యార్థి" అద్భుతంగా చిత్రించారు. వారు చెప్పినట్లు 'విద్యను బహుముఖాలుగా ప్రత్యేకించి శిక్షణ నివ్వాలి. చదివే చదువు తన అభివృద్ధికి, దేశానికి ఒక ప్రయోజనం చేకూర్చగలనను ధైర్యం వున్నప్పుడే, విద్యార్థికి ఆ చదువుమీద గౌరవం కల్గుతుంది.

"రాబిన్ హుడ్" కథలో 'రాబిన్,' ఆంధ్ర పత్రికలోని "హాయి" కథలో ఒక దొంగకి కథానాయకుడైనందుకు సంతోషిస్తున్నాడుట."

పి. వి. యస్. ఆర్. ఆంజనేయులు (నర్సాపురం)

బడిలో అలజడి

'బడిలో అలజడి అను వ్యాసం' శ్రీ మధురాంతకం రాజారావు చక్కగా వ్రాశారు.

కొడితి రామారావు

(యువజన సంఘం కె. ఎల్. పురం)

నుడికట్టు

11-5-60 తేది ఆంధ్ర పత్రిక చూడగానే నాకు చాలా సంతోషమయింది. మరల గళ్ళ నుడికట్టు ప్రారంభించినారు. కానీ ఆనుడికట్టులో 6 అడ్డమునకు ఆధారం వేయలేదు. 15 తప్పు వేసినారు. దయవుంచి యికముందు యిలాంటి పొరపాట్లు పడకుండా చూడవలయునని కోరుచున్నాను.

జి. ఎస్. శర్మ.

రైట్. 6 అడ్డమునకు ఆధారము చేర్చలేదు. 15 అడ్డములో ఇచ్చిన ఆధారము 16 కు చెందుతుంది. ఈ పొరపాటుకు మన్నించ గోరుతున్నాము.

గడుసరి

ఆగ్రా నేను పంపిన "గడుసరి" అనే కథ వేసుకోకపోటానికి కారణాలు వివరిస్తూ కథకుండవలసిన ముఖ్యలక్షణాలేవో తెలిపారని ఆశిస్తున్నాను. నేను పంపినకథ వచ్చే వారమే నా ఈ ప్రకటన "ఉత్తరాల శీర్షిక"లో ప్రచురించినాసరే చూచి సంతోషిస్తాను. దయచేసి అలాచేస్తారని ఆశిస్తున్నాను

అకుండి సత్యనారాయణమూర్తి పిఠాపురం.

చమత్కారిదారి

మీ పత్రికని మేము ఎప్పుడూ సాయంకాలం కొంటూవుంటాము. కాని ఈ సారి వారపత్రికను (11-5-60) కొనడం కొంచెం ఆలస్యమైంది. అయినా మాకు ఆరాత్రి "శత్రువరాత్రి"-అరాత్రి మాకు ఏ "స్వప్నకలా" రాలేదు. మీ పత్రికలోని కథలు చూచి మేము "ప్రతిమల్లా నిశ్చేష్టుల"మవుతున్నాము. ఈ "జీవనగంగ"లో మీరు వచ్చే "వల"లో చిక్కుకొని తప్పించుకోలేకపోతున్నాము. మంచినీరు లేక ఎండలలో పత్రిక వచ్చేరోజు "ప్రాణవచ్చిన రోజు"లా చల్లగా, హాయిగా వుంటుంది. మీ పత్రిక మా మనస్సుకి ఒక "రాణి!" మీ "వనితాలోకం" ఆరోగ్యకరం మా 'పురుషలోకం' ఒక 'హాట్ కేక్' (ఉపగ్రహం)లా తయారైంది.

కె. సత్యేంద్ర, యజ్ఞశ్రీ—(చీరాల)

న్యూనోక్తా ?

పొట్టికథలు అనే ప్రత్యేక శీర్షిక పెట్టి, పాటకులెక్కువయ్యేటట్లు ఆవిష్కరించారంటే అతిశయోక్తి కాదు.


పులూరి మోహన్,

(పెద్ద గొర్పాడు.)

కొత్త శీర్షిక

మీరు వేస్తున్న ప్రతిశీర్షిక చాలా బాగుంటున్నది. ఈ విషయములో ఇంకొక శీర్షిక ప్రవేశపెట్ట వలెనని నా అభిలాష. మన ఆంధ్రప్రదేశంలో ఉన్న ప్రతి పట్టణము

(52-వ పేజీ చూడండి)



రాజధాని కబుర్లు

ప్రవీణ్

రచనలు, రచయితలు, సంపాదకులు, మంత్రులు

అఖిలభారత తెలుగు రచయితల మహాసభ అత్యంత వైభవోపేతంగా నాల్గుదినాలు హైదరాబాదులో జరిగింది. నాల్గవరోజునాటికే కార్యకర్తలు నిద్ర నాలుగోరోజు రాత్రి ఈ కబుర్లు రాస్తూను ఎవరైనా చూసివున్నట్లైతే—స్పష్టంగా కనబడ్డ లోపాలను గురించి ప్రస్తావించడమా 'రాజధాని కబుర్ల'లో, లేక అత్యంతోత్సాహం ప్రకటించిన కార్యకర్తలను, అతిథులను, సభ్యులను ప్రశంసించడమా అన్న ధోరణిలో, "హేమ్లెట్ లా—ఇప్పుడు షేపసిలోఉన్న గిరీశంలా—ముఖం పెట్టుకొని కనబడేవాడు.

కారణం? మహాసభ కార్యకలాపాల నిర్వహణలో క్షమించరాని లోపాలు కనబడ్డాయి. ఈ లోపాలకు కారకులైన వారిలోనే అపూర్వమైన, అత్యంత ప్రశంసనీయమైన ఉత్సాహం కనబడింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని, సాంస్కృతిక దృక్పథం నుంచికూడా ఆంధ్రుల రాజధాని అయింది. లోపాలనే ఎన్నితే, ఈ ఉత్సాహానికి అన్యాయం జరుగుతుంది. ఉత్సాహం సంగతే ప్రస్తావిస్తే, లోపాలు మరుగున పడిపోయి వచ్చే మహాసభల్లో అవి బయటకు వస్తాయి.

ఈ మహాసభలు నాలుగురోజులు జరిగాయి. నలభై ఏభైమంది ప్రసంగించారు. ఉపన్యాసాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. రచనల చరిత్రను, రచనా పరిస్థితిని చాలమంది వక్తలు సమగ్రంగానే పరిశీలించారని చెప్పాలి. కాని—ఈ రచనల బరువు క్రింద రచయితలు అణిగిపోయారు. ఇది అఖిలభారత తెలుగు రచయితల మహాసభా? లేక తెలుగు రచనల మహాసభా? అనే ప్రశ్న మిగిలిపోయింది.

రచయితలు వ్యక్తులు. వ్యక్తులుగా చరిత్ర స్థానం చేర్చుకోవాలివారు. వ్యక్తులుగా పోతూ ముందుకు నడవడమా, లేక నిద్రపట్టకుండా పడుకోడమా అన్న ప్రశ్నలకు సమాధానాలు వెదుక్కోలేని పరిస్థితిలో తూలిపోతూ నిలబడ్డారు.

సామాజిక అవసరాలను, ప్రయోజనాలను గ్రహించగలగాలి వ్యక్తిత్వం కూడుకున్న రచనలు బాగా సాగించేటప్పుడు, చరిత్ర, సమాజం చేర్చిన పాఠాలు ఆ రచనల్లో ప్రతిఫలించాలి. మహాసభలలో పాల్గొన్న రచయితలకు ఈ ప్రయోజనం సగంవరకే సిద్ధించింది.


వ్యక్తులుగా రచయితలకు సమస్యలున్నాయి. 'సంపూర్ణ విద్యం ఉంటే ఆరోగ్యం బాగుపడి, రచయితలు కలకాలం మంచి రచనలు చేస్తారా? ఉత్తమ రచయితలు భక్తి గీతాలు వ్రాస్తే, పంచవర్ష ప్రణాళికలను గురించి పద్యాలు కడితే ఆకాశవాణి కేంద్రాలలో ఉద్యోగాలు దొరుకుతాయా?' వంటి సమస్యలు కావు. 'తాను మనస్సులో ఆవేశపడి రచయిత సృష్టించినదానికి ప్రచురణావకాశాలు ఈనాడు లభిస్తున్నాయా? ప్రచురణావకాశాలు లభించిన రచయితలకు తగిన పారితోషికం లభిస్తోందా? తగిన పారితోషికం కోసం రచయిత తన్ను తాను కించపరచుకోవలసి వస్తుందా? చుట్టూ ఉన్న సమాజంతో సంబంధ బాంధవ్యాలు రచయిత కోల్పోతున్నాడా?' వంటి సమస్యలు.

ఈ సమస్యల దృష్టినుంచి పరిశీలిస్తే, అఖిల భారత రచయితల మహాసభ జరిపిన ఫలితం లేకపోయిందనే చెప్పాలి. ఈ మహాసభ సమావేశాల్లో రచనలు సమగ్రంగానో, అసమగ్రంగానో పరిశీలించబడ్డాయి. కాని—రచయితలు, వ్యక్తులు, దారి ప్రక్కన నిలబడిపోయారు.

ఈ మహాసభల సందర్భంలో ప్రతినిధుల సమావేశాలు రెండు జరిగాయి. ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం ఒక గంట పరస్పర పరిచయ కార్యక్రమంతోనే సమాప్తమైంది. తొమ్మిదవ తేదీ మధ్యాహ్నం మరో గంట, గంటన్నర సమావేశం జరిగింది. ఐదారు తీర్మానాలు ప్రవేశపెట్టబడ్డాయి. ప్రవేశపెట్టినవారెవరో తెలియదు; 'సెకండు' చేసినవారెవరో తెలియదు. తీర్మానాలలో అధికారవర్గం చెప్పదలచుకొన్నదేదో తెలియదు. రచయిత రాసే ప్రతీ వాక్యంలోనూ స్పష్టత ఉండాలి. ఆ స్పష్టత ఇక్కడ కనపడలేదు. అంతా పెద్ద గందరగోళం. తీర్మానాల వెనుక ఉద్దేశమేమో తెలుసుకోదలచిన ప్రతినిధులు కొందరికి మాటాడడానికి అవకాశం లేకపోయింది. తరువాత జరిగే సమావేశానికి అవకాశం లేకుండా పోతుందన్న భయంతో, విసుగుతో, స్పష్టత కోరిన ప్రతినిధులను కూచోపెట్టేశారు. ఆ సమావేశానికి అధ్యక్షత వహించిన పూజ్యులు. మహాసభ సమావేశాలకు ప్రాతిపదిక కావలసిన ప్రతినిధుల సమావేశం ఒక భయంకర దుస్స్వప్నంగా పరిణమించింది. మహాసభల ఐక్యమే చెదిరిపోయింది.

ఆ సమావేశం జరిగిన తీరుకి నిదర్శనం: అక్కడ బ్రహ్మాండమైన మెజారిటీతో నెగ్గిందని అధ్యక్షులు వారు ప్రకటించిన ఒక తీర్మానం కార్యనిర్వాహకులు నిశ్శబ్దంగా ఉపసంహరించుకున్నారు: సమావేశానంతరం!

ఇది అలా ఉంచి—మహాసభల సందర్భంలో ఒక గ్రంథ, చిత్రకళా ప్రదర్శనం జరిగింది. శ్రీ వారంకి దక్షిణామూర్తి, 'మంజుశ్రీ' అదితరులు ఈ ప్రదర్శనానికి ఆధ్వర్యం వహించారు. ఈ ప్రదర్శనం కొరకు 1908 నాటి 'ఆకాశవాణి' ప్రతులు; 1907 నాటి 'సత్యవాదిని' ప్రతులు; 1908 నాటి 'ఆంధ్రకేసరి' ప్రతులు; 1915 నాటి 'సర్వసాధని'; శార్వరి ఫాల్గుణ మాసపు 'కళావతి'; సౌమ్యమాఘం నాటి 'ఆంధ్రభారతి'; సత్యవోలు సోమసుందరకవి విరచితము—1881 నాటి 'వాసవ నాటకము'; 'వసుచరిత్ర' ప్రథమ ముద్రణ ప్రతి; గురుగంటి సీతారామయ్యగారి అముద్రిత గ్రంథ ప్రతులు సేకరించబడ్డాయి. ఏ. హైదర్ జా, కె. రాజయ్య, ఎం. గోఖలే, దామెర్ల రామారావు, కొండపల్లి శేషగిరిరావు, బుచ్చిబాబు, వారి సతీమణి ఎస్. వి. రామారావు, పి. టి. రెడ్డి ప్రభృతుల ఉత్తమ



హైదరాబాదులో జరిగిన అఖిల భారత తెలుగురచయితల మహాసభకు ఉపరాష్ట్రపతి డా|| రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరిపారు. కేరళగవర్నర్ శ్రీ బి. రామకృష్ణరావు అధ్యక్షత వహించారు.

చిత్రాలు ప్రదర్శింపబడాయి.

ఈ ప్రదర్శనంలో యూనెస్కో, జాతీయ సాహిత్య అకాడమి, హైదరాబాదు ఆర్ట్ సొసైటీ, రాజమహేంద్రవరం ఆంధ్ర చారిత్రక పరిశోధక సమితి మున్నగునవి పాల్గొన్నాయి. ఈ సమితికి చెందిన శ్రీ రాళ్ళబండి సుబ్బారావు మహాసభ సమావేశాల్లో నకగా ఆహ్వానితులై వచ్చి, తమ విరామ కాలాన్నంతటిని ఈ ప్రదర్శనంలో గడిపారు. ప్రదర్శన చూడవచ్చిన వారికి ఓపికతో నాణెములను గురించి, తామ్రశాసనాలను గురించి వివరంగా తెలిపారు.

తక్కువకాలంలో తక్కువ స్థలంలో సాధ్యమైనంత ఎక్కువ ప్రదర్శించాలని శాస్త్రబద్ధంగా నిర్వాహకులు. ప్రదర్శనా పద్ధతిలో లోపాలు లేకపోలేదు. ఆ లోపాలు సవరించడానికి సంసిద్ధులు కాకపోలేదు నిర్వాహకులు. ఇది ప్రశంసనీయమైన విషయం.

మధ్యలో మనదో మాట

సత్యహరిశ్చంద్రుడు రాజధాని కబుర్లు రాయడం ప్రారంభిస్తే, ఇంద్రుడి కోర్టులో విశ్వామిత్రుడు హార్సన్ వసిష్ఠుడు కేసులో వాదిస్తే జయం లభిస్తుందని అనుమానం వేస్తోంది.

రాజధానిలోని జీవితంలో చూసుకుంటే ఎక్కువైపోతాం. క్రిందటివారం వాగ్దానం చేశాను, ఈ వారం రాస్తానని, ఆంధ్ర ప్రదేశ్ సాహిత్యసంఘంవారి నాటకోత్సవాలను గురించి రాస్తానని ఈ వారం పుటలు తిరగేసే, చోటు కనబడటంలేదు......

రాముడు పుట్టకముందే రామాయణం రాశాడు వాల్మీకి అంటారు కొందరు. అలా అంటే, వినడానికి చాలా బాగా ఉంటుంది. అబ్బే, అది అబద్ధం! రాముడు పుట్టిన తర్వాతనే. అతడు బ్రతికున్న కాలంలోనే రామాయణం రాశాడు వాల్మీకి' అంటారు పెద్దలు మరికొందరు. అనేది పెద్దలు తనుకు నమ్మాల్సివస్తుంది.

అసలు కవులందరికి మూడో కన్నొకటి ఉంటుందని, మిగిలిన వాళ్ళకి తెలియని విషయాలన్నీ ఆ మూడో కన్నుతో చూసి, అద్భుతమైన కావ్యాలు రాసి పోతారని ఒక ప్రతీతి. 'రవి కాంచనిచో కవి కాంచునే కదా'! అని ప్రశ్నించి నిలబడాడు వనకటికి ఒక పెద్దమనిషి. అది ఈ మధ్య పుస్తకాల్లోకి చేరిపోయింది. అందుకే రాముడు పుట్టకముందే రామాయణం రాశాడు వాల్మీకి అంటే మాటాడకుండా నమ్మేశాం.

ఏతే విమర్శకుల జాతి అనే ఒక జాతి ఉంది. ఏ జాతి చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం,—'మాట వరసకి' చెబితే పత్రిక పరాయాధీనం? ఈ జాతి మనుష్యులు మనల్ని ఏదీ నమ్మనివ్వరు సజావుగా. అక్కడే నేను సాహిత్యాన్ని అర్థంకాని పిచ్చివాడు ఎవ్వరూ రామారావు అని మనం అనుకుంటే చాలు, వెంటనే అంతేలు కష్టాలు మనముందు కుమ్మరిస్తారు. ఇతని బాల్యంలో, అతని యవ్వనంలో, ఇతని వార్ధక్యంలో అతని బతుకులో. మనం ఉక్కిరిబిక్కిరై పోతాం. ఈ అంకెల గందరగోళం, అక్షరీకి నవ్వుకుంటూ కథలు లేకుండా చేసుకున్నారీ మనుష్యులు. మనుష్యులా వీరు?

ఈ విమర్శకులకు సరిగ్గా బుద్ధిచెప్పాడు ఇటీవల ఒక సంపాదక మహాశయుడు.

(62- వ పేజీ చూడండి)

న్యూఢిల్లీ లేఖ



శ్రీకృష్ణ

అధికారులూ అమెరికా యాత్రలూ

"భారత వైమానికదళములో చేరుము! – చేరి, దేశ దేశాలను చూచి ఆనందించుము" అనే నినాదం యుద్ధంరోజులలో వినబడేది; యుద్ధంలో చేరేవారిని ఈ మాటతో ఆకర్షించేవారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఇందులో చిన్న సవరణ జరిగింది.

"స్వరాజ్య మంత్రివర్గములో చేరుము; – చేరి దేశ దేశాలనుచూచి ఆనందించుము" అనేది ఈనాటి జనవాక్యం.

ఈ వారం జారీఅయిన ఈ క్రింది అధికార ప్రకటన ఈ దృష్టితో చదువుతుంటే, దేశాటనం చేయాలని సరదాపడేవారికి చాలా సరదాగా కనిపిస్తుంది.–

"వాణిజ్యం పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర అమెరికా బయలేరివెళ్లారు.

"అక్కడ, ఆయన ఆహార వ్యవసాయ వ్యవహారాల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కలుసుకుంటారు. అమెరికతో ఆయన జరిపే చర్చలలో పాల్గొంటూ ఉంటారు. మూడవ పంచవర్ష ప్రణాళిక క్రింద దేశంలో ఎరువుల పరిశ్రమను వృద్ధిచేసే కార్యక్రమంలో అమెరికా సహాయ సహకారాలపై ఈ చర్చలు సాగుతాయి.

ఉపమంత్రి అక్కడ 15 రోజులు ఉంటారు; ఈ చర్చలలో తోడ్పడడమే గాక, దేశీయ వస్తువులను ఆ దేశంలో అమ్మడానికి ఉన్న సదుపాయాలను ఏర్పాట్లనూ పరిశీలిస్తారు. అలాగే న్యూయార్కు వాణిజ్య ప్రదర్శనం చూస్తారు. అందులో మన దేశం కూడా పాల్గొంటోంది.

'తిరుగు ప్రయాణంలో, శ్రీ సతీష్‌చంద్ర జపాన్, హాంగ్ కాంగ్, థాయిలాండ్, బర్మా దేశాలను సందర్శిస్తారు. (అక్కడ కూడా రాయబార కార్యాలయాలున్నాయి.) భారత దేశానికీ ఆ విషయంలో జరిగే ఎగుమతి వ్యాపారాన్ని వృద్ధిచేసే విషయమై అక్కడి వారితో ముచ్చటిస్తారు."

ఈ ప్రకటన గూర్చి రెండు ముక్కలు చెప్పటం అవసరం. ఎరువుల పరిశ్రమ విషయమై పరిశ్రమ చేస్తున్న అధికారి ఒకరున్నారు. పేరు ఎల్. కె. ఝా; ఐ.సి.ఎస్. పరిశ్రమలశాఖ కార్యదర్శి. అమెరికా వెళ్ళిన ఉపమంత్రిగారికి ఆ పరిశ్రమ సంగతి సందర్భాలు ఏమిటో టూకీగా తెలియచెప్పినవాడు ఈయనే. చదివి చెప్పాను గాని, గట్టిగా అక్కడివాళ్ళతో నాలుగు ముక్కలు మాట్లాడేందుకు అవసరమని, ప్రభుత్వం ఈయనను కూడా అమెరికా పంపించింది 12 న. అక్కడ ఎస్. కె. పాటిల్‌కు వ్యవహారంలో కుడిభుజంలాంటిది అవసరమైతే అందుకు పనికొచ్చేవాడు కార్యదర్శి ఎల్. కె. ఝా తప్ప ఉపమంత్రులు కారు; సగవున్నగా నేమి పరిశ్రమలవగా నేమి అని టూకీగా రెండు ముక్కలు ముక్కున కట్టుకుపోయే ఉపమంత్రులు అంతకన్నా కారు.

అందువల్ల సతీష్‌చంద్ర అమెరికా వెళ్ళటం అంటే అందులో ఉద్దేశ్యం అక్కడ ఎరువుల గురించి గుండె గుబిలి పోయేలా, పాటిల్‌కు మాటాడేదాన్ని దొరకనివ్వనంత ధారాళంగా మాట్లాడేసి అపారమైన దేశసేవ చేసి దక్కారంగం అనుభవిస్తారు. ఏమిటో, మరోమంత్రి ఎలిరాం భగత్‌లా ఈయనకూ వీలైనప్పుల్లా ఏదో ఒకదేశం పుచ్చుకుని ఆ దేశం ఈ దేశం చూసి దక్కారావడం సరదా.

అందువల్ల ఆయన అమెరికా యాత్ర గురించి మనం వ్యాఖ్యచేసినప్పుడు విమర్శించడం తగవు కాగు; విచారించాలి. అన్నట్లు, వీరు తిరుగు టపాలో చూచే దేశాల జాబితాలో దక్షిణ అమెరికా, న్యూజీలండ్, ఆస్ట్రేలియాల సంగతి మరచిపోయినట్టున్నది అని. అదికూడా చూసి రమ్మని చెప్ప మరచిన కార్యదర్శుల మతిమరపుతనంపై కోప్పడాలి.

'అరుణ' రేఖలు

ఢిల్లీ మేయరు కూడా అమెరికా వెళ్లారు. దేశ దేశాలకు చెందిన మేయర్లంతా న్యూయార్కులో సభ చేస్తున్నారు. దీనికి ఈయన హాజరవుతారు.

మేయరుగా పదవికి ఎన్నికయి అప్పుడే నెల దాటుతోంది. ఇంతవరకూ ఈయనేం ఘనకార్యం సాధించినట్లు అని అడిగేవారు ఉన్నా, గుణాలంకారాలకి ఇదో పెద్ద జవాబు. నెల తిరిగేసరికి ఆయన అమెరికా యాత్ర ఏర్పాటుచేసుకోగలిగారు. అభినందనీయులు.

అసలు ఈ మేయరు గిరీ ఎన్నికల కథే ఎంతో ముచ్చటగా ఉంటుంది.

శ్రీమతి అరుణా అసఫాలీ మేయరు అయిన తరువాత ఏడాదిపాటు ఆవిడకి సహాయ సహకారాలిచ్చి నిలబడ్డ కాంగ్రెసుపార్టీకి హఠాత్తుగా ఒక రోజు ఉదయాన తూర్పు దిశన ఉదయకాంతులలో నే కాక, అరుణాగారి అభిప్రాయాలలో కూడా 'అరుణ' రేఖలు కనబడ్డాయి...

అరుణా అసఫాలీ మేయరుగా చాలా మంచిపనులు చేసింది. ప్రజలచేత ఔననిపించుకుంది. అయితేనేం ఆవిడ అమెరికా టూరు ఏర్పాటు చేసుకోలేకపోయింది; కనీసం దక్షిణాది రాష్ట్రాలనైనా ఈ ఉద్యోగం ఉండగా చూదామని ముచ్చట పడింది గాను.

న్యాయంగా మేయరు వ్యవహరించవలసిన పద్ధతిలో పనిచేసి పెద్దకొచ్చినందువల్లనే బహుశా గిట్టనివాళ్ళకి నచ్చక ఆమెను ఆపదవినుండి తొలగించేసి ఉంటారు.

అధికారం మనకి ముఖ్యమోయ్..

క్రిందటేడాది కార్పొరేషన్‌లో కాంగ్రెసుకు మెజారిటీ ఉంది కాని, అప్పట్లో కమ్యూనిస్టులు కాంగ్రెసేతరవర్గాలతో ఏకమై నిలబడి స్వతంత్ర అభ్యర్థిని బలపరచడంతో కాంగ్రెసు తనపార్టీ మనిషిని ఎన్నిక చేయించలేకపోయినది.

ఈయేడాది చైనా ప్రధాని చౌఎన్‌లాయ్ కాంగ్రెసును ఆదుకున్నారు... చైనా వ్యవహారంలో కమ్యూనిస్టులూ జనసంఘ్‌వారు భాయ్‌భాయ్ అనుకోడం మానేశారు. కాంగ్రెసు తక్షణం ఆ చీలికలో జొరబడి కమ్యూనిస్టులతో లోపాయికారీగా మంచి మాటచేసుకొని తనపార్టీ మనిషిని గెలిపించుకుంది.

ఒక్కముక్కలో చెప్పాలంటే, కాంగ్రెసు లోకరీతి నీతి — 'అధికారం మనకి ముఖ్యమోయ్, అది వచ్చేపద్ధతి కాదోయ్' అన్నమాట... భగవంతుడొకడే. ఆయనను చేరే మార్గాలు మతాలు ఎన్నో. అలాగే అధికారం అనేది ఎట్నించి సాధించినా ఘనతే.

కొత్త మేయరుకూడా పదవికి వచ్చీ రాగానే, "తన శక్తిసామర్థ్యాలన్నీ ఢిల్లీ సమస్యలకోసం ఖర్చుపెట్టేస్తానని" హెచ్చరిక చెప్పారు; వెంటనే అమెరికా వెళ్ళిపోయారు.

న్యూయార్కులో సభచేసే మేయర్లకు ఆయన మహత్తరసందేశాన్ని, గొప్ప రాజనీతివాక్యాన్ని ధర్మసూక్ష్మాన్ని బట్వాడా చేయవలసి ఉంది: పదవికి రావడంలో కమ్యూనిస్టులనుకూడా ఎంత అద్భుతంగా ఉపయోగించుకోవచ్చునో వారికి బోధపరచవచ్చు. కార్పొరేషన్ కార్యవర్గంతో ఎలా పోరాడడమోకూడా చెప్పి మప్పిపెట్టవచ్చు.

చక్రనేమి

"అబ్బాయీ, అలా గోళ్ళు గిల్లుకొంటూ కూర్చోకపోతే ఏమైనా చదువుకోరాదా?"

"ఆలోచిస్తున్నానండి!"

"ఏమిటో ఆ ఆలోచన?"

"ప్రపంచయుద్ధం వస్తుందేమోనని!"

"కారణం ఉండద్దా?"

"మొన్న రష్యావాళ్లు అమెరికా విమానం పడగొట్టారండి అలా మళ్ళీ ఎప్పుడైనా జరిగితే అమెరికా ఊరుకుంటుందా" అని ఆలోచిస్తున్నాను.

"ఊరక ఉంటుందిరా, పిచ్చివాడ? తిరిగి దెబ్బ తీస్తుంది."

"ఆలాంటప్పుడు........"

"ప్రపంచయుద్ధం రావచ్చు."

"మరి మన మాట ఏమిటండి?"

"ప్రపంచంలోకల్లా గొప్పవైన రష్యా, అమెరికాలే నాశనం అయ్యేటప్పుడు మనలను విడిచి పెట్టుతారా వెర్రివాడా? బలవంతుల పోరాటం బలహీనులకూ చేటే."

"అంటే......"

"వాటితోపాటు మన దేశమూ నశిస్తుంది."

"మరి చదువుకొని ఏమి లాభమండి?"

నేనూ, నాదేశమూ

నాగురించి ఒక్కమాట చెప్పుకుంటాను. ఈవారం నాకళ్ళకి జబ్బుచేసింది. డాక్టరు ఏవో మందులు కొనమని రాసిచ్చారు. నాకబుచేసే ఆ మందులు దొరకవనీ, వాటి దిగుమతిని నిషేధించారనీ తెలిసింది. అలాగే గుండెజబ్బుమూలంగా నేను కొనుక్కోవాలన్న మందులుకూడా దొరకటం లేదు. వాటినీ నిషేధించారట. చాలాగా, నాకన్న ఎక్కువగా మందులకోసం బాధపడేవారు. ఎందరో గాఉన్నారు. విదేశీద్రవ్య మారకం పొదుపు చేస్తున్నారు శ్రీ ప్రభుత్వంవారు.

ఇలా పొదుపుచేసిందంతా ఉపమంత్రి సతీష్‌చంద్ర, ఢిల్లీ మేయరుగారు అమెరికా వెళ్ళి రావడానికి ఖర్చు అవుతోంది. వాళ్ళిద్దరూ అమెరికా వెళ్ళి రాకపోతే (అక్కడే ఉండిపోతే అనికాదు; అసలు వెళ్ళకపోతే) దేశానికి అపారమైన నష్టం వాటిల్లుతుందని గాని, ఐక్యరాజ్యసమితిలో భారతప్రతిష్ఠ దారుణంగా దెబ్బ తింటుందని గాని, అమెరికా రష్యాలసఖ్యత చెడుతుందని గాని, చైనాతో తగాయిదాలో మనం ఓడిపోతామని గాని, దాద్రా నగర హవేలీలను పోర్చుగల్ తిరిగి సంపాదిస్తుందని కాని, దుబారా ఖర్చులగురించి విమర్శించడానికి పత్రికలవాళ్ళకూ ఆడిటర్ జనరల్ కూ ఉదాహరణలు బొత్తిగా కరువైపోతాయని గాని భారతపౌరుడుగా నేను అనుకోను...

మేలు చేసిన కీడు

అసలు ఈ ఎగుమతి దిగుమతి వ్యవహారాలలో ఎల్. కె. ఝాగారి సిద్ధాంతం ఒకటి ఉంది. దేశంలో ఒక పరిశ్రమను వృద్ధికి తేవాలంటే, ముందర అది ఆ వస్తువుకోర పక్కండా దాని దిగుమతిని పూర్తిగా నిషేధించాలని. పరిశ్రమలశాఖ కార్యదర్శిగా తన అనుభవాన్ని పురస్కరించుకొని ఈయన ఈముక్క అన్నారు. ఇపుడు విదేశీ ద్రవ్య మారకం సమస్య అయి మూసుకువచ్చిన మూలానే దేశంలో దిగుమతులు తగ్గి పరిశ్రమలు పెరిగాయనీ. అదిలేకపోతే ఇవి ఇంత భారీఎత్తున వృద్ధి చెందేవి కావనీ ఈవిధంగా ఆసమస్యను 'మేలుచేసిన కీడు' అని చెప్పుకోవాలని కాబినెట్ మంత్రి ఒకరు ఈమధ్య నాతో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

అందువల్ల ఈవిషయం దృష్టిలో ఉంచుకొని, అమెరికా భారత దేశాల ఆహారసరఫరా ఒప్పందాన్ని అర్థం చేసుకోవాలన్నమాట మొదటి పంచవర్ష ప్రణాళిక ఆరంభించిన నాడు, దేశంలోకి తిండిగింజల దిగుమతిని రద్దు చేయించారు ప్రధాని.

పై సూత్రం దృష్ట్యా ఇది సముచితమైన చర్య అని సంతోషించారంతా. 1951 లో

(63-వ పేజీ చూడండి)

స్థూలాదిజాతకాలనుపరిశీలించినిర్ణయించిన

జ్యోతిశ్శాస్త్రం సత్యమే

వ్యాధి ఒకటి అయి, మందు మరొందుకిచ్చినపుడు అది పనిచేయకపోతే దోషం ఔషధానిదా?

"జ్యోషమూ అంతే. గ్రహస్థితిగతులు లభించకనో, శాస్త్రజ్ఞుడికి చక్రనిదానవిధానం తెలియకనో, సమన్వయం చేతకాకనో అతడు చెప్పిన ఫలం తప్పితే ఆ దోషం ఆయా వ్యక్తులదే తప్ప శాస్త్రానిది కాదు."

వేదాంగంగా ప్రాచీనుల గౌరవ మందుకొన్న జ్యోతిషాన్ని ఒక్క ముక్కతో త్రోసిరాజనడం సంభావ్యంకాదు— అంటూ వ్యాసకర్త ఈ వ్యాసంలో జ్యోతిష ప్రభావాన్ని చర్చించారు.

జ్యోతిషం మీ దృష్టిలో శాస్త్రం అవునా కాదా? మీ అనుభవంలో శాస్త్రం అవునా కాదా? తర్కానికి ఒకలా తోచి, అనుభవానికి మరొకలా దొరకవచ్చు. మీ అభిప్రాయాన్ని మీరుకూడా వ్రాసి ఈ చర్చలో పాల్గొనవచ్చు.

పి. గణపతిశాస్త్రి

నా చిన్నతనంలో ఒక జ్యోతిశ్శాస్త్రవేత్త ఒక గుమాస్తా జాతక చక్రం చూసి 'ఇతనిప్పుడు నెలకి 80 రూపాయలే సంపాయిస్తున్నాడు గాని పదేళ్ళ తరవాత నెలకి సుమారు 5 వందల రూపాయలు సంపాదిస్తాడు!' అన్నాడు. పాపం! ఆ గుమాస్తాకా మాట ఏదో వేళాకోళంగా కనిపించింది! అతనది నమ్మలేదు! ఆ జ్యోతిశ్శాస్త్ర విద్వాంసుడు ఆమాట వేరొక కాగితంమీద రాసి, సంతకంచేసి, తారీఖు వేసి ఇచ్చి 'ఇదే జరక్కపోతే నేనిక జ్యోతిశ్శాస్త్రంమాటే తలపెట్టను.' అని చెప్పి వెళ్ళిపోయాడు! ఆ రోజుల్లో ఆ గుమాస్తా ఉద్యోగ పరిస్థితుల్ని బట్టిచూస్తే సర్వీసు ఉన్నంతకాలం పనిచేసినా 60 రూపాయలకంటె ఎక్కువయ్యే అవకాశాలెక్కడా కనబడలేదు!

అయితే కొంతకాలానికి అతను ఆ ఉద్యోగం మానేసి వైద్యం ప్రారంభించాడు. క్రమంగా ప్రాక్టీసు అందుకుంది. ఆ జ్యోతిష్కుడు చెప్పినట్టు పదేళ్ల తరవాత ఆ వృత్తివల్ల అయిదారువందల రూపాయలు సంపాదించాడు! ఇప్పటికీ ఆ కాగితం అతని దగ్గర ఉంది. స్వయంగా నేనది చూశాను. ఇంకా ఇలాంటి అత్యద్భుత నిదర్శనాలెన్నో ఉన్నాయి! ఇవి ఎలాగ నిజమవుతున్నాయి? జ్యోతిష్కులివి కేవలం శాస్త్రీయ పద్ధతిలోనే సాధిస్తున్నారు. ఆయా గ్రహాల స్థితిగతులు పరిశీలించి లెక్కలుకట్టి 'ఫలానా తేదీనాటికి ఇది జరుగుతుంది' అని నిర్ణయిస్తున్నారు.

ప్రాచీన జ్యోతిర్వేత్తలు కొన్ని లక్షల జాతకాలలో "ఆయా గ్రహాల ఉనికినిబట్టి ఆయా ఫలితాలు కలుగుతున్నాయి" అని నిశ్చయించి కొన్ని సామాన్య సూత్రాలు, కొన్ని విశేషసూత్రాలు రూపొందించారు. కళత్రము, వృత్తి, సహోదరులు, విద్య, బుద్ధి, లాభము, వ్యయము, మృతి మొదలైన విషయాలకన్నిటికి జాతక చక్రంలో వేర్వేరు స్థానాలు నిర్ణయించారు. ఆ తరవాత మరి కొంతమంది శాస్త్రవేత్తలు బాగా పరిశోధనలు సాగించి ప్రమాణ గ్రంథాలు రచించి జ్యోతిషానికొక శాస్త్ర గౌరవం కల్పించారు. ఈ విధంగా జ్యోతిషం విస్తృతానుభూతి ఆధారంతో, సునిశిత పరిశోధన దృష్టితో ప్రత్యేక శాస్త్రమై ప్రాచ్య పాశ్చాత్య విజ్ఞుల మన్నన లందుకొంటున్నది.

వేదాంగం

జ్యోతిషం చతుర్వేదాలకొక ప్రధానాంగమని ప్రాచీనులు గౌరవించారు. రామాయణంలో, మహాభారతంలో చాలాచోట్ల జ్యోతిషశాస్త్ర ఫలిత ప్రసక్తి కానవస్తున్నది. అయిదు గ్రహాలు ఉచ్చస్థానంలో ఉన్న శుభ సమయంలో రఘువు జన్మించాడని కాళిదాస మహాకవి పేర్కొంటున్నాడు. ఇలాగ చాలా ప్రాచీనకాలంనించి నేటివరకు మనదేశంలో విజ్ఞులందరు జ్యోతిషం శాస్త్రీయ దృష్టితో గౌరవించారు. గౌరవిస్తున్నారు. ఇక అమెరికా, ఇంగ్లండు, ఫ్రాన్సు, ఇటలీ, జర్మని మొదలైన విజ్ఞదేశాలలో నేడు సుప్రసిద్ధ జ్యోతిర్వేత్తలెందరో ఈ శాస్త్రంలో నిరంతర కృషి సాగిస్తున్నారు. భారతీయ జ్యోతిశ్శాస్త్రం అత్యంత ప్రాచీనమయినదని గౌరవించి శిరసావహిస్తున్నారు. మన దేశంలో దైవజ్ఞులు కొందరు పాశ్చాత్యుల

జ్యోతిష పద్ధతు ...గగాహన చేసుకొని దక్కని సమన్వయదృష్టితో జాతకాలు పరిశీలించి అత్యద్భుత ఫలితాలతో ఈ శాస్త్ర గౌరవం ఇనుమడింపజేస్తున్నారు. గగన వీధిలో లక్షలకొలది మైళ్ళ దూరంలో పరిభ్రమిస్తున్న ఆయా గ్రహాల ప్రభావంవల్ల మానవజీవితాలలో ఏర్పడుతున్న శుభాశుభ ఫలితాలు ప్రత్యక్షంగా నిరూపిస్తున్నారు. ఇంకా కొందరు వినూతన పరిశోధనలు సాగించి ఈ నవగ్రహాలేగాక, నెప్ట్యూన్ యురేనస్ మొదలైన కొత్తగ్రహాలు కొన్ని మానవుల జీవితాలలో శుభాశుభ పరిణామాలు కలిగిస్తున్నాయని సప్రమాణంగా నిరూపించి కొంగ్రొత్త సిద్ధాంతాలు ప్రతిపాదిస్తున్నారు. ఇలాగ మనదేశంలోనే కాక పాశ్చాత్య దేశాలలో కూడా దినదినాభివృద్ధి పొందుతున్న జ్యోతిషం అసలు శాస్త్రమే కాదనీ, మానవుని మనోదౌర్బల్యమే దీనికి ప్రధానకారణమనీ ఇదంతా కట్టుకథ అనీ శ్రీ 'చంద్రా'గారు రొక్కముక్కలో కొట్టిపారేశారు! విస్తృతానుభూతివల్ల, సునిశిత పరిశోధనలవల్ల మనజీవితంపై గ్రహాల ప్రభావం ఫలితరూపంలో పరిణమిస్తున్నదని ఋజువవుతున్నప్పుడు, ఇదంతా కట్టుబూటకాల నాటకమని బుకాయించినంత మాత్రాన ఆ శాస్త్రగౌరవం పోతుందా?

నిదానం తప్పితే శాస్త్రనిందా?

వాస్తవానికి జ్యోతిషం వైద్యంవంటి ఒక ప్రధానశాస్త్రం. దానికి, దీనికి అనేక విషయాలలో చాలాదగ్గర పోలికలున్నాయి. ఓ ఘనవైద్యుడు జాగ్రత్తగా రోగి లక్షణాలు గ్రహించి సుపరిశుద్ధౌషధాలే వాడి ఉండవచ్చును. అయినా ఫలితం కనపడక పోవచ్చును. అంతమాత్రంచేత వైద్యశాస్త్రం అంతా పనికిమాలినదనీ, అబద్ధాలపుట్టనీ కొట్టిపారేస్తున్నామా? అలాగే జ్యోతిషంలో ఒక్కొక్కప్పుడు ఫలితాలు తప్పడానికి అనేక కారణాలుండవచ్చును.

చాలా జాతకాలు జననకాలం సరిగా తెలియకుండానే ఉజ్జాయింపుగా ఊహించి గుడిబారెడు దూరంలో తయారుచేస్తారు. ఒక్కొక్కప్పుడు రెండు నిమిషాల వ్యత్యాసంతో లగ్నాలే మారిపోయి ఫలితాలు తారుమారవుతాయి. ఒకవేళ జాతకచక్రం సరిగా ఉన్నా దైవజ్ఞుల పాండిత్యం లోపంవల్ల నయితేనేమి, అశ్రద్ధవల్ల నయితేనేమి ఫలితాలు తప్పవచ్చును. మిడిమిడి జ్ఞానం కలిగిన జ్యోతిష్కులు కొందరు వట్టి రాశికుండలిచేత బట్టి జోస్యం ప్రారంభిస్తారు. అలాంటప్పుడు ఫలితాలు తప్పకేం జేస్తాయి?

రాశిచక్రము, అంశచక్రము, ఆరూఢచక్రము మొదలయినవన్నీ కూలంకషంగా పరిశీలించి, ఆయా భావాల గ్రహాల బలాబలాలు జాగ్రత్తగా అవగాహన చేసుకొని ఫలితాలు చెప్పేవారిని రోజులలో వేళ్లమీద లెక్కపెట్టవచ్చును. అడిగేవారు తమ ఆత్రతకొద్దీ నిలుచున్నపాటుగా ఫలితాలు చెప్పమంటారు! అప్పుడు అరకొరగా జ్యోతిష పరిశ్రమ చేసిన వారేవో తమకు తోచిన ఫలితాలు చెబుతారు. దానాదీనా దేశంలో కొందరికి శాస్త్రం మీద కొంత అపోహ కలుగుతున్నది. ఇందుచేత వీరు మొత్తంమీద జ్యోతిషమే శాస్త్రంకాదని తోసిపారవేస్తున్నారు. వీరి సిద్ధాంతాన్ని అనుసరించిన శ్రీ చంద్రగారు వసిష్ఠ మహర్షిమీద ఒక పెద్ద అభాండం వేశారు! ఆ విజ్ఞానమూర్తి లోకకల్యాణం అర్థించి శ్రీరాముని అరణ్యనివాసానికే ఆవిధంగా పట్టాభిషేక ముహూర్తం రూపొందించాడేమో! ఎవరు చెప్పగలరు?

జ్యోతిష శాస్త్రంలో పారాశర మునీ, జైమినీయమునీ, నాడీగ్రంథమునీ అనేక ప్రస్థానా

(51 వ పేజీ చూడండి)

గ్రహబలాలమీద నమ్మకంవున్న ఒక సుబ్బారావు, నమ్మకంలేని వరసన్న పంతాలుపట్టి పందాలుకట్టి గ్రహచారబలాన్ని టూకీగా పరీక్షించి తేల్చుకోబోయారు.

ఒక జ్యోతిశ్శాస్త్రజ్ఞుడిని పిలిచి తమ యిద్దరికీ రెండుముహూర్తాలు పెట్టమన్నారు. సుబ్బారావు ఏరికోరి అద్భుతమైన గ్రహకూటమి ఏర్పడిన వేళ శుభయోగాలు చూచుకొని మంచి ముహూర్తం పెట్టించుకొన్నాడు;

ప్రతిస్పర్థి వరసన్న గారు అమావాస్యపూట రాహుకాలం, యమగండం దగ్గిరా దుర్ముహూర్తాలలో శ్రేష్ఠమైనది ఎంచి కాకులు కూడా కదలడానికి భయపడే దుర్ముహూర్తం పెట్టించుకొన్నాడు. ఇద్దరూ ఆయా ముహూర్తాలలో తమ పనులమీద పొరుగూరుకు బయల్దేరి వెళ్లారు.

శుభముహూర్తంలో వెళ్లిన సుబ్బారావు అపారనష్టాన్ని పరాభవాన్ని పొందాడు. దారిలో దొంగలు అడ్డగిలి దోచుకుని అతన్ని సున్నంలోకి ఎముకలేకుండా తన్ని మరీ వదిలారు. నావుతిప్పి కన్నులొట్టపోయి తిరిగివచ్చాడు సుబ్బారావు.

దుర్ముహూర్తంలో వెళ్లిన వరసన్న పొరుగూళ్ళో తన దూరపు బంధువుకు బాకీ చెల్లించబోయాడు. ఆ వేళకు ఆ దూరపు బంధువు మంచాన ఉంది. ఇతన్ని చూచి సంతోషపడి బాకీ వద్దండమే కాక ఆ సీలో పదివేలరూ.లు ఇతనికిచ్చి పారేసింది.

ఏమి యీవింత? ఇది వాళ్ళ గ్రహచారమేనా? ముహూర్తం తప్పా? అసలు ఈ శాస్త్రమే తప్పా అని పెద్దలంతా ముహూర్తం పెట్టిన పండితుడిని అడిగారు

ముహూర్తం తప్పుకాదు; శాస్త్రం అంతకన్న తప్పుకాదు. అంతా సవ్యంగా సలక్షణంగా జరిగింది" అన్నాడు పండితుడు. ఆయన వ్యాఖ్య తాత్పర్యం ఏమై ఉంటుంది?

ఒకనిముషంలో మీకు స్ఫురించకపోతే కథని తలక్రిందులు చేసి చూడండి!

* * *

"సుబ్బారావు జాతకరీత్యా అతనికారోజు మరణగండం ఉంది. అతడు మంచి ముహూర్తం చూచుకొని వెళ్లాడు కాబట్టే గ్రహబలంవల్ల చావు తప్పింది. ముందు తన్నులు ఏపాటివి!

ఇక, వరసన్నకి ఆరోజు రాజయోగం రాసిపెట్టి ఉంది. అతడు చూడబోయిన ముసలమ్మ మరణశయ్యమీద ఉండి అవిడ, లక్షలకొద్దీ ఉన్న తనఆస్తి యావత్తూ ఇతనిపేరిట వ్రాసి ఇవ్వాల్సింది. కాని ఇతడు దుర్ముహూర్తంలో వెళ్ళినందువల్ల ఆమెకా బుద్ధి పుట్టలేదు. ఆస్తికి ధర్మసంధులకిచ్చేసి ఇతనికిమాత్రం బాకీ చెల్లగట్టి మరో పదివేలు చేతబెట్టి పోయింది. అందువల్ల ఇతడు 9 లక్షల 90 వేలు నష్టపోయాడు."



మాత్స్య సప్తకం

— మధురాంతకం రాజారాం

క్రొత్త పెళ్ళికొడుకు రామకృష్ణకు, మామగారు జగన్నాథంగారికీ మధ్య చిన్న సైజు గలాటా ఒకటి జరిగింది.

అప్పటికీ సుమిత్ర తన శాయశక్తులా ఆ వాగ్వాదాన్ని కుదమట్టించడానికి ప్రయత్నించింది. కొంతసేపు ఆమె కళ్ళతో నే రామకృష్ణను వారించింది. భ్రుకుటిని కుంచించి/ ఈ గొడవంతా తన కిష్టంలేనట్టు కాసేపు భర్తకు పెడముఖంగా నిల్చుంది. ఇంత చేసీ అతడు తన సంజ్ఞను అర్థం చేసుకోకపోయేసరికి వెనుకనుంచీ అతని చొక్కా కాలరును లాగిచూచిందికూడా! ఊహూ, లాభంలేకపోయింది. రామకృష్ణ పతిమే రామకృష్ణది. అతడు పరేంగితాన్ని గ్రహించే స్థితిలో లేడు!

సుమిత్ర మనోరంగంపైన ఓ భయవీచిక విసురుగా పొరాడింది. చిన్న చిన్న విషయాలకంతా ఇంత పట్టింపైతే, ఈయనతో వేగడం మెలాగబ్బా! పైగా ఇది ఈయనకు సంబంధించినవిషయంకూడా కాకపోయె! అమ్మో, తనిన్ని రోజులుగా పసిగట్టలేక పోయిందిగాని ఈయనగారిలో కలహశీలత్వం కాస్తాఎక్కువమోతాదులో నేవున్నట్టుంది!

సుమిత్ర రామకృష్ణను సౌమ్యుడనే భావించింది. పరిచయం యీనాటిది గాదు. రెండేళ్ళపాటు లెక్చరరు రామకృష్ణ దగ్గర చదువుకున్న విద్యార్థిని సుమిత్ర. చదవడంకన్నా రామకృష్ణను గురించిన ఆలోచనలే ఎక్కువకావడంవల్ల ఆమె ఇంటరుపరీక్షలో ఫెయిలయింది. ఇక ఇంటో కూర్చుని, ప్రవేటుగా పరీక్షకుగట్టి, మళ్ళీ పాఠ్యగ్రంథాలలో ఘర్షణపడడంకన్నా పెళ్ళి చేసుకోడమే మంచిపనిలా తోచింది సుమిత్రకు! జగన్నాథంగారు వృత్తికోవిది. వెంటనే ఆయన కుమార్తె యింగితాన్ని కనిపెట్టేశారు. వివాహమూ జరిగిపోయింది.

ఇదంతా పూర్వ గాథ.

"మీరు నా మాటను కాస్తా మన్నించాలి. దీనివల్ల మీకు ఖర్చయ్యేది చాలా తక్కువ. అది మీ కోశ లెక్కలోనిది గాదు. మరి ఇదంటేనా ఓ కుర్రాడి జీవితానికి సంబంధించినవిషయం. మీరు ఒకమాటలో కొట్టిపారేయకూడదు..." అని ప్రాధేయపడ్డాడు రామకృష్ణ.

"ఇదిగో అబ్బాయ్! ఈ తనకుమాలిన ధర్మాలంటే నాకు తగనిచిరాకు. ఇదివరకూ ఒకటి రెండుసార్లు నేనిలాంటి కుర్రాళ్ళను ఇంట్లో తిరగనిచ్చి టోపీలోపడ్డాను. నాకింతకన్నా నొక్కి చెప్పడం అనవసరం!"

జగన్నాథంగారు పేపరు చూచుకుంటూ వాలుకుర్చీలో నిశ్చలంగా కూర్చున్నారు. రామకృష్ణ సుమిత్రవైపోసారి చూచి మళ్ళీ తల దించుకున్నాడు. ఈ పేచీకి కారణభూతుడైన కుర్రవాడుమాత్రం గోడకు చేరగిలబడి నిల్చున్నవాడు నిల్చున్నట్టుగానే విగ్రహమైపోయి. కనుపాపల్ని మాత్రం ఒకరిపైనుంచీ మరొకరిపైకి త్రిప్పు

తున్నాడు.

నాలుగైదు నిమిషాలు యిలా మౌనంగా గడిచిపోయిన తర్వాత జగన్నాథంగారు చేతి నున్న పత్రికను టేబిలు పైకి విసిరారు. ఈ వ్యవధిలో ఆయన కొంచెం మెత్తబడ్డారు కూడా నేమో, ముఖకవళికల్లో ఏదో ప్రసన్నతా, అనునయభావనూ గోచరించాయి.

ఆయన ఈసారి చాలా సున్నితంగా ప్రారంభించారు—

"ఇక్కడికొచ్చినా నన్ను అపార్థం చేసుకోవడానికి వీలుందనుకో రామకృష్ణా! నువ్వు కూడా నన్ను అర్థం చేసుకోలేవు. కాని అలా భావించినట్లయితే నువ్వు తీవ్రంగా పొరబడుతున్నావని మాత్రం హెచ్చరించక తప్పదు. తిరిగి అమ్మాయి పెళ్లి తలపెట్టు కున్న తర్వాత బోనసులు కట్టడానికి చందా వేసుకున్నారు. కళ్ళు మూసుకుని రెండు వందల నూట ఒక్క రూపాయిలు వేయడం జరిగింది. అంతకుమునుపు అదేదో నాటక సమాజంవాళ్ళు చీకటింపల్లా తిరుగుతుంటే పాతిక రూపాయల టికెట్టు కొనుక్కునే దాకా వదిలిపెట్టారు గదు. పైగా మన వ్యాపారంలో లాభం వచ్చిన ప్రతి రూపాయికూ ఒక కాని దానధర్మాలకు వినియోగింపబడాలన్నది కచ్చితంగా అమల్లో వున్న నిర్ణయం......"

"అలాగే ఈ అబ్బాయికి కూడా అయిదో పదో యిచ్చి పంపివేసి వుండకూడదా నాన్నా!" అంటూ సుమిత్ర యిక్కడ తండ్రికి అడ్డు తగిలి మధ్యవర్తిత్వం నెరపింది.


జగన్నాథంగారు ఆశ్చర్యంగా కుమార్తె వైపు చూశారు. ఆమె సమయస్ఫూర్తికి మెచ్చుకుంటున్నట్లు తల వూపుతూ "ఆఁ! అలాగన్నావు, బాగుంది. ఆ పూట వాడూ తిట్టేందిగదు, రామకృష్ణా తిట్టేంది గదు" అని తనలో బాటు, అల్లుణ్ణి కూడా కుమార్తె ఎదుట కించపరచి ఆ తరువాత జేబులోనుంచి ఎర్ర పైకి తీశారు.

అంతవరకూ అప్రతిభుడై నిల్చున్న పుత్రుడిలో యిప్పుడు కదలిక ప్రారంభమైనది. అతడు చేతులు జోడించి "మన్నించండి సార్! నా కష్టాలు డబ్బుతో అవసరంలేదు. మీదగ్గర వుంచండి..." అంటూ రివ్వున బయటికి వెళ్లిపోయాడు.

జగన్నాథంగారు తెల్లబోయారు. సుమిత్ర ముఖం మందుదెబ్బతిన్న తామర పువ్వులా ముకుళించుకుపోయింది. ఇందుకు వ్యతిరిక్తంగా రామకృష్ణ ముఖంలో వెలుగు తేటతెల్లంగా వ్యాపించింది.

దెబ్బతిన్న తర్వాత చెంపను తడవు కుంటూగా "పైగా అహంకారి! దొరికిన దానితో తృప్తిపడేరకంగాడు వీళ్ళు..." అన్నారు జగన్నాథంగారు.

రామకృష్ణ గంభీరంగా నవ్వాడు.



"ఆ ఊదే దేదో పొయ్యిదగ్గర ఊదితే వంటైనా అవుతుంది"

చిత్రకారుడు: కోటా జగన్మోహన్.

నవ్వుతూ "అలా తృప్తిపడేవాడైతే ఆ పుత్రాడు స్వగ్రామాన్ని విడిచిపెట్టి చదువు కోసం యింతదూరం వచ్చేవాడు కాదేమో!" అన్నాడు

*　　　*　　　*

పై సంఘటన జరిగిన తర్వాత నాలుగైదు రోజులకు రామకృష్ణ భార్యాసమేతంగా బెజవాడ యాత్రకు బయలేరాడు.

బహుశా హనీమూన్‌లాంటి విలాసయాత్ర కాబోలు — అనుకున్నారు జగన్నాథం గారు.

సుమిత్రకు మాత్రం అయోమయంగా వుంది. ఆమె "ఎక్కడికో చెప్పరూ ఏటండీ?" అని ప్రశ్నించింది.

"తప్పకుండా చెబుతాను. ఆగండి. తొందరేముందు! బయల్దేరు, బయల్దేరు..." అన్నాడు రామకృష్ణ.

కూతురికీ అల్లుడికీ వీడ్కోలివ్వడానికి జగన్నాథంగారు రైల్వేస్టేషనుకు వచ్చారు.

మాటిమాటికీ అల్లుణ్ణి తర్కించి అడగడానికి మనస్కరించడంలేదు జగన్నాథంగారికి. ఐనా మనసుండక రైలు కదలబోతుండగా "యింతకూ వెళ్తున్నదెక్కడికో చెప్పలేదే!" అన్నారు.

"మొదటి మకాం కాళహస్తి అండీ!" అన్నాడు రామకృష్ణ.

రైలు కదిలింది.

"కాళహస్తిలో ఎవరున్నారు?" అన్నారు జగన్నాథంగారు.

రామకృష్ణ కిటికీలోనుంచి తొంగిచూస్తూ "తెలిసినవాళ్ళున్నారు" అన్నాడు.

జగన్నాథంగారు లోలోపల మండి పడ్డారు — తెలిసినవాళ్ళట! ఎవరువాళ్ళు! ఎవరైతేనేం, వాళ్లు కూడా యితగాడికి తోడుబోయినవాళ్ళుగానే వుంటారు! అసలు ఆదినుంచీ యితడి వాలకమే అనోరకంగా వుంది. ఇతని వ్యక్తిత్వంలోనుంచి ఆ లెక్క గదు కూడాను మోసం చేసే మిగిలేది గుండు సున్నే నేమో అనిపిస్తుంది! ఇలు లేదు, వాకిలి లేదు, నా అన్నవాళ్ళు లేరు. వెనకటి కెవరో రాజుగారు తెల్లవారగానే ముందుగా కోటలో ప్రవేశించినవాడికి కూతురి నిచ్చి పెళ్ళి చేసేయాలన్న నిర్ణయానికి వచ్చారట! అలా కోటలో అడుగుపెట్టినవాడు ఓ బైరాగిముండా వాడట! గత్యంతరమేముందిక? పెండ్లయిపోయాక బుర్ర గోక్కోవాల్సిందే! లేక లేక ఒక్క కూతురుకదా, ఆమె ముద్దూ ముచ్చటా తీర్చడం తన భాగ్యమనుకుంటే, ఈమె చూసిచూసి యితగాణ్ణి వరించాలా? ఏమిటో అంతా విధివిధానం...

జగన్నాథంగారు కొంత వెనుకపీటులో కూలబడి తలపు తీమని వేసుకున్నారు.

అక్కడ పడగొట్టుతున్న రైల్లో సుమిత్ర

(53-వ పేజీ చూడండి)

దాంపత్యము

గుంటూరి మహేశ్వరి

ఉప్పు లేనిది, పులుపు లేనిది, కారము లేనిది తీపి లేనిది చేదు లేనిది—సత్యము

ఉప్పు, పులుపు, కారము, తీపి, చేదులతో మేళవించినది—దాంపత్యము.

ఇదీ సత్యము.

* * *

'సుగుణా'

'ఏమండీ?'

'ఆకలి వేస్తున్నాది.'

బార్లీ గంజి తీసుకురానా?

'రెండు రోజులనుంచి పోసున్నావుగా గంజి నా మొహాన్ని' కోపం ధ్వనించింది.

'నేనేం చెయ్యనండి. జ్వరం తగ్గితేగా అన్నం తినడానికి'

విసుగు, దీనత్వం తొంగిచూశాయి.

అబ్బ! జ్వరం బాగా తీసిపోయింది.

'కొయ్యండి కోతలు! ఒళ్ళు మరిగిపోతున్నాది' చిరునవ్వు తొణుకుతుంది.

'ఇంతకీ! అన్నం పెడతావా? లేదా?' నిలదీసి అడిగేడు.

ఇదేం మొండిపట్టండీ! ఇంతకు ముందు కందంలో అన్నం పెట్టి వాళ్ళకు రోళ్ళకి నిద్ర బళ్ళేలా అరిచినా వచ్చేవారు కారు. ఇప్పుడేమో...అన్నం, అన్నం అని ప్రాణం తీసున్నారు. ఏమైనా సరే అన్నం పెట్టను.'

'ఏం చెప్పినా సరే! నేను బార్లీ త్రాగను.' మొండితనం జవాబు.

"ఎంగారు కదూ! చెప్పినట్లు......"

"...వినను వినను..."

"ఇలాంటివారితో ఈ ఇబ్బందులు గేళ్ళు ఆ తెయ్య ఎలా గడిపేనో గాని..."

"మా అమ్మ నీలాగ లంకణాలు పడుకో బెట్టదు. చక్కగా..."

"ఆ అవును! గారెలు, బొబ్బట్లతో అన్నం పెట్టేవారేం? జ్వరము లేదు గిరమూ లేదు అంటున్నారే? మరి పక్కమీద నిరసంగా అలాగే పడుకున్నారే? టెంపరేంగాముని తిరగక..."

"రెండు రోజులు వచ్చి మంచినీళ్ళయినా యిస్తూక, టెంపరంగాముని తిరగమంటావా? ఈపూట కొత్త అన్నం పెడితే పాయం కాలను ఒ మైలు షికారు వెళ్ళి వస్తాను. తెలుసా."

"అలాగే! గొప్పపని చేస్తారు. పక్కింటి అవ్వగారు రానీండి. ఆవిడని అడిగి పెడమంటే, అన్నం పెడతాను. ఆవిడ చెప్పే మందులు కషాయాలు మంచిపని చేస్తాయి. ఏ డాక్టరుకీ ఆవిడ తీసిపోదు.

* * *

"అమ్మాయీ, ఎలా ఉందమ్మ అబ్బాయికి" అంటూ సుబ్బమ్మగారు వచ్చేరు.

"ఆ! రండి. జ్వరం అలాగే ఉంది. దంతే పిల్లాడిలాగ అన్నం తింటానని ఒకటే మారాం చేస్తున్నారు, బార్లీ త్రాగరట".

"అన్నీ అబద్ధాలండీ అవ్వగారూ! మాడండి జ్వరం ఎలా తగ్గిపోయిందో! జ్వరం తగ్గినా అన్నం పెటదుట."

అవ్వగారు ప్రకాశరావు నుదుటిమీద చెయ్యి వేసిచూసింది, "అబ్బే! జ్వరము లేదు ఏమీ లేదు. వెచ్చగా ఉండడం అందరికీ ఉంటుంది ఈ చలికాలంలో..."

"అయినా! జ్వరం పూర్తిగా తగ్గితే నే గాని ఎవరికీ అన్నహితవు కలుగదు. అన్నం తినాలనిఉంది కాబట్టి ఈపూటకి కొత్త అన్నం పెట్టు. ఫరవాలేదు,"

ఏదో గొప్ప విజయం సాధించినట్లు ప్రకాశరావు సుగుణవంక చూసేడు, సుగుణ తలవంచింది.

* * *

"సుగుణా! అయిందా అన్నం!

"ఇదిగో అవుతున్నాది."

"కొత్త కారంగా పెసరపప్పు పచ్చడైనా కంగపప్పడైనా చెయ్యి హితవుగా ఉంటుంది."

"ఆ...బాగున్నాయండీ మనసులు, కోరికలు. ఏదో తేలికగా నిమ్మకాయ, చారు వేసుకొని తినక."

* * *

ఏమండీ! అన్నం వడ్డించమంటారా?

"ఆ వస్తున్నా"

చెయ్యి ముట్టుకొని చూచి, "ఒళ్లు ఇలా మరిగిపోతున్నది. జ్వరము లేదు. అన్నం పెట్టమంటారు. నాకు భయం బాబూ!" అంది సుగుణ.

"నీ మొహం! నా ఆకలి మంటకి ఒళ్ళు వేడెక్కింది అంతే"

"సరే మీ యిష్టం. అవ్వగారుకూడా ఫరవాలేదన్నారు. కంచంలో అన్నం పెట్టేను. తినండి."

"అన్నం వేడిగా వుంది"

"అయితే చల్లార్చి చేతిలో ముద్దలు పెడతాను తినండి .. ఊ తినండి ... చెయ్యి చాచరే?"

"ఊహూ...నాకు వద్దు"

"ఏం. ఎందుకు ఆకర్ర లేదు?"


"జ్వరం కాస్తున్నాది కనుక"

"ఇదేమిటండీ! చిన్నపిల్లలలాగ చిలిపి చేష్టలు. ఇంతసేపు ప్రాణాలు తీసి, ఇప్పుడేమో తిననంటున్నారు."

అవ్వగారు వచ్చారు. సుగుణ ఆవిడతో 'మాడండి అన్నానికి అన్నం పెడితే...'

"—వద్దంటున్నారు అంతేనా! నాకు తెలుసు నేను ప్రొద్దున ఇక్కడకు వచ్చేను. నువ్వు తులసి చెట్టు దగ్గర వున్నావు. అబ్బాయికి జ్వరం వచ్చినదగ్గరనుండి నువ్వు అన్నం తినడం మానేశావుట. అన్నమే వండడం లేదు. బన్ రొట్టె అరటిపళ్ళతో గడిపేస్తున్నావుట నీచేత వంట చేయించి తినిపించాలని నేను, అబ్బాయి ఈ నాటకం వేశాము. ఇంక నా అభినయం అయింది ఇంక మీ ఇద్దరి సంభాషణ బాకీ" అంటూ వెళ్ళిపోయింది నిండుగా నవ్వుకుంటూ.

ప్రకాశరావు సుగుణవేపు కొంటెగా చూశాడు, సుగుణ కళ్ళలో ఆశ్రుబిందువులు తళతళ మెరిసేయి. ★



తెలుగు వెలుగులు 35

బందరు హిందూ హైస్కూలులో హిస్టరీ మేస్టరీనుండి, నవాబుగిరిలాంటి హైదరాబాదు రేడియో ఉద్యోగం దాకా ఏ ఆదరబాదరా, ఒడుదుడుకులూ లేకుండా, క్రమంగా సుఖాంతమయ్యే కాంతం కథలా జీవితం సాగినా. మొన్న మొన్న షష్టిపూర్తి కూడా జరిపించుకున్న కథక మాణిక్యం శ్రీ మునిమాణిక్యం.

భావకవుల ఆధ్యాత్మిక ప్రేమజోలికి, చలం కిర్రు ప్రేమజోలికి పోకుండా, అసలు ఒక దృక్పథం, ఒక సిద్ధాంతం అని పెట్టుకోకుండా సంసారపక్షంగా కాంతం కథలు వ్రాసి కలుపరి దృష్టిని ఆకర్షించిన ఆయన స్థానం ఏనాడో నరసింహారావుగారి కలంలో ఉంది.

తెలుగు కథారచయితల ప్రథమశ్రేణిలో అంగుష్ఠమాత్రం పొట్టి. ఆయనకు ఒక ప్రత్యేక స్థానం ఉన్నది. ఎప్పటికప్పుడు ఆ ప్రత్యేక స్థానంనుండి జారిపడిపోకుండా నిలద్రొక్కుకుంటున్నారు. ఇంగ్లీషులో ప్రసిద్ధికెక్కిన హాస్యరచయితల ప్రభావము, ఇంగ్లీషులో అందరికీ తెలిసిన జోకుల ప్రభావము, కొందరి కథలో యథాతథంగా తెలుగు భాషా వేషాల్లో ఆ వేజోకులు మునిమాణిక్యం రచనలలో తొంగిచూస్తాయి. తెలుగులో అద్భుతమైన పాండిత్యం లేకపోయినా సహజంగానే వీరికొక సరళశైలి అలవడింది. పాండిత్యం ప్రకటింపజూచినప్పుడెల్లా అపహాస్యం కలగడము, హాస్యపదాలనుకుని వాడినవి హాస్యాస్పదాలు కావడము జరిగింది.

కాని సంసారజీవితంలోని సుఖదుఃఖాల మాధుర్యం మూర్తీభవించిన కాంతం మునిమాణిక్యం గారి మనోహర సృష్టి. మధ్యతరగతి కుటుంబాలలో జరిగే సరససల్లాపాలు, ప్రణయకలహాలు. చమత్కార వన్నె వేషాలు తీసుకుని వాటిలోంచి తెలుగుదనపు గగురుతం, పరువం నిండిన కాంతం అనే సుందరకల్పన శిల్పించారు. మామూలుగా మనపూర్వప్రబంధాలలో గాని, ఆధునిక కథానికలలో గాని, స్త్రీపురుషుల ప్రేమ వివాహంలో పర్యవసిస్తుంది. వివాహాంతమైన ప్రేమకథను ఎంతమాత్రం పొడిగించినా విషాదాంతం అవుతుంది. పెళ్లి కావడంతో శృంగారం. రొమాన్సు జీవితపు పుటాలలో ఇంకిపోతాయి, కాని మునిమాణిక్యంగారి కథలన్నీ పెళ్ళికి తరవాత సంసారంలో జరిగినవే. ఆ సంసారంలోని తీపిచేదుల సారం రుచి చూపించినవే. నిజమైన రొమాన్సు పెళ్ళికి తరవాతే ఉండునుసుమా అనిపిస్తాయి ఆ కథలు.

తెలుగురచయితలలో ఎక్కువమంది ఉపాధ్యాయవృత్తిలో ఉంటూ రచనలు సాగించడం ఒక చిత్రం. ఉపాధ్యాయుడుగా మునిమాణిక్యంగారు విద్యార్థులకు పన్ని హితులై, స్నేహితులై మెలగేవారు. ఒక విద్యార్థి అల్లరిచేస్తే కోపం కూడా తమాషాగా ప్రకటించి మిగతా విద్యార్థులను నవ్వించడం ఆయనకొక సరదా. మామూలుగా మాట్లాడేటప్పుడు ప్రతి ఘట్టంలోనూ, హేళనను తనమీదికే త్రిప్పుకుని ఇతరులను నవ్వించడం ఆయన హాస్యపద్ధతి. ఆయన కథల్లోనూ అదే కనబడుతుంది.

కాంతం కథల తరవాత ఆయన వ్రాసిన రచనలు ఆంధ్ర సరస్వతికి అమూల్య అలంకారాలుగా ఎన్నబడే ప్రమాదం ఎన్నడూ లేదు. తొలి రచనల్లోనే వారి హాస్యపు నిల్వలు హరించిన తనవచ్చు. కొందరు రచయితలు కొద్దిగా వ్రాసినా, ఇంకా వ్రాస్తే ఎంత బాగుంటుందో అనిపిస్తారు. మునిమాణిక్యం అలా అనిపించుకోదలచనట్లు వారి ఇటీవలి రచనలు వెల్లడిస్తున్నాయి.

బంధుప్రేమ

ఏలూరు పెళ్ళిలో — ఆ వుదయం తొమ్మిది గంటల వేళ...

తాము మగ పెళ్ళివారికి సంబంధించిన వాళ్ళవటంవల్ల — విడిదిలో ప్రత్యేకగదిలో మంచంమీద ధర్మారాయుడు కూర్చొని భార్య లలితతో జరిగిపోయిన పెళ్ళివేడుకలు తమాషాగా ముచ్చటించుకుంటూంటే ఒక నలభై అయిదు సంవత్సరాల ముత్తయిదువు "ఏరోయ్ ధర్మారాయుడూ! జ్ఞాపకం వున్నానా" — అంటూ మందహాసంతో ఆ గదిలో ప్రవేశించింది.

ఆవిడను చూటంతోటే, ధర్మారాయుడు కూర్చున్న పెట్టెమీంచి గౌరవంగా లేచి, ఆప్యాయతతో: "రా...రాధమ్మ పెద్దమ్మా! నిన్ను చాలాకాలానికి చూశాను...అంతా కులాసా...? ఇలా కూర్చో" — అంటూ ఆహ్వానించాడు.

ఎవరో అపరిచితవ్యక్తిని భర్త అలా ఆహ్వానించటం పడుచు భార్య లలితకు — పచ్చి మిరపకాయ కరకర నమిలినప్పుడుంటే టటువంటి బాధ కలిగినా...విధిలేక చాప మీంచి లేచి నిల్చొని ఆవిడవైపు చుర, చుర చూస్తూ వూరుకుంది.

రాధమ్మగారు — ఆ దంపతులతో పెద్ద పరిచయం, సంబంధం వున్న వ్యక్తిలాగ, ఆ పెట్టెమీద కూర్చొని ముసిముసి నవ్వుతూ, లలితవంక చూస్తూ ధర్మారాయుడితో: "మీ ఆవిడ కాదూ? పెళ్ళికి వద్దామనుకొన్నా రాలేకపోయాను. ఎక్కడి హైదరాబాదు...ఎక్కడి అమలాపురం! ప్రయాణం అంటే మాటలా? అడుగు అడుగుకూ డబ్బు కావాలి...అందులో పిల్లలతో...ఇప్పుడయినా ఏదో" — అని, లలితను

"ఇంతకీ కోడలుపిల్లా! నీ పేరేమిటమ్మా?" — అని అడిగింది.

లలిత — విటుగా సమాధానం యివ్వకుండా వూరుకొంది! వేష, భాషలనుబట్టి, పీడగాన్ని గుర్తు తెస్తున్న, ఆవిడకు 'మనం సమాధానం యివ్వటం యేమిట'ని, లలిత భావించి వుండవచ్చు. అయితే: "నిన్నే! పేరడుగుతూంది. మా పెద్దమ్మ..." అని ధర్మారాయుడు కటింపటంతోటే తన పేరు వినుడుగా చెప్పింది లలిత! "నీ పెళ్ళా-నికి కొంచెం కోపం యెక్కువేరోయ్!"... రాధమ్మగారు తిరిగి నవ్వింది ఆ మాటలకు లలిత ఆవిడ వయిపు కోపంతో చూసింది.

"ఆ...యింతకీ యింకా పిల్లలు?..."

"లేరు పెద్దమ్మా!" — నిష్ఠపడుతూ అన్నాడు ధర్మారాయుడు.

"అదేమిట్రా! — ఈపాటికి నలుగురు బిడ్డల తండ్రివవవలసింది"...రాధమ్మగారు.. ఆ భార్యాభర్తలకేసి విచిత్రంగా చూసింది.

"మాయదారి పిల్లలు! కనటంతోటే సరిపోయిందా? మేత పెటద్దూ?..." లలిత వినుడుగా — దెప్పిపొడిచే ధోరణిలో అన్న యీ మాటలు రాధమ్మగారర్థం చేసుకుంది! ఆమె అన్నమాటలు తనపట్లయే ఖార్ధకు చేసినా కూడా!

ఆవిడ తమాషాగా లలితవైపు చూసి అంది: "ఓరేయ్! ధర్మారాయుడూ! మా కోడలపిల్ల దూరదృష్టికలది ... అందుకనే యింత వరకూ మీకు పిల్లలు కలగలేదు" — అని.

శివరామ

తన పెద్దమ్మతో లలిత ప్రవర్తించిన విధం, ధర్మారాయుడికి నచ్చలేదు. అతను భార్యవైపు అదోవిధంగా చూశాడు. కాని రాధమ్మగారే అతడి దృష్టిని గమనించి మాట మార్చింది: మ్చు...ఏదో ఇంతదూరం పని కట్టుకువచ్చాంగనుక — అమ్మా, నాన్నా ఇక్కడికి వస్తారని ... చూద్దామని భావించాను. కాని నా దురదృష్టంకొద్దీ వాళ్లు రాలేదు.

"పోనీ ఓమారు వెళ్ళి - నాలుగు రోజులుండిపోకూడదు పెద్దమ్మా...మనవూరు చూసి పదిహేను సంవత్సరాలైందికదా! అక్కడ మనవాళ్ళంతా నిన్ను చూసి బ్రహ్మానందపడతారు..." ధర్మారాయుడు ఆపేక్షతో ఈ మాటలన్నా అతడిమాటలు యధార్థం! అతడితల్లి, రాధమ్మగారూ అప్పచెల్లెళ్ళ బిడ్డలు. ఇద్దరి అత్తవారిదీ ఆవూరే! అయితే - దీర్ఘకాలం క్రితం - రాధమ్మగారి తల్లితండ్రులూ: ఇటు భర్తా అనుకోకుండా ఓ వ్యాపారంలో దివ్వతిని తినడానికి తిండిలేని పరిస్థితిలో పిల్లాజెల్లాతో పాటలు చేతపట్టుకొని హైదరాబాద్ వెళ్ళిపోయారు! అక్కడ వాళ్ళు పదిహేను సంవత్సరాలనుంచి యేవో వృత్తులు చేసుకుంటూ వుంటున్నా పుట్టి పెరిగిన వూరుమీదా...బంధువులమీదా అభిమానం పోకుండా వుంటుందా? అందులోనూ రాధమ్మగారు ఇప్పుడు పస్తుండుమంది పిల్లలకు తల్లి అయినా ఒకప్పుడు ధర్మారాయుణ్ణి పెంచి పెద్ద చేసిందావిడే! కన్నతల్లి అంటూ వున్నా, ధర్మారాయుడు...ఆవిడ చేతితో పెట్టిన అన్నం చాలాసార్లు తిన్నాడు. ఆవిడ వేసిన పక్కమీదే చాలాసార్లు పడుకున్నాడు. అటువంటప్పుడు ఆవిడను మక్కువతో పలకరించటం ఎందుకు ధర్మం కాదూ?"

ఎంత ప్రేమవున్నా, ఎంతదూరాన వున్నా, వచ్చిపోతూంటేనే కదా బంధుత్వాలు. ఏమిటో పెరిగిన వూరుమీదా, పెంచినపిల్లల మీదా మమకారం పొమ్మంటే పోతుందా నాయనా? అయినా అక్కడ ముసలాయన్ని వదిలేసివచ్చాను. ఆయన చేతికి ఆసరా యెవరు?...నాతో పిల్లలంతా బయలుదేరి వచ్చేశారుకదా...అక్కడికు వెళ్ళి నాలుగు రోజులుండటం ఎలాగా జరగదు కాని..."

"అయితే అసలు మనవూరు వెళ్ళే లేదన్నమాట ... మ్చు ... ఇంతకీ నువ్వు చెప్పేదేంటి పెద్దమ్మా?"

"మీరు రాజమండ్రం ఎప్పుడువెళతారు?" రాధమ్మగారి యీ ప్రశ్నకు ఓరగా లలిత ఆవిడకేసి చూసింది. ఆ మధ్యాహ్నం ఒంటిగంట బండికి వెళదామనుకుంటున్నట్టుగా చెప్పాడు ధర్మారాయుడు.

"ఇక్కడ లక్ష్మీనారాయణగారూ వాళ్ళూ మావారికి దగ్గరబంధువులు! ఒక్క రెండురోజులు వాళ్ళయింటిలో వుండమని బలవంతం చేస్తున్నారు. ఆయనా...ఓపూటయినా, వుండి రమ్మని చెప్పారు. ఈ వేళ బుధవారమా...రేపూ, ఎల్లుండీ వాళ్ళయింట్లో వుండి ఆదివారం సాయంకాలం బండీ ఎక్కుదామనుకుంటున్నా."

"ఇంకా ఇవి, ఆదివారాలు మిగిలాయిగా!" — ధర్మారాయుడు తమాషాగా నవ్వాడు!

"ఆ...మిగిలాయి! అయితే ఆ రెండు రోజుల్లోనూ అమలాపురం వెళ్ళి మనవాళ్ళను చూసిరావటం యెలా జరుగుతుంది చెప్పు?... అందువల్ల ఓ పని చేదామనుకుంటున్నాను."

"ఏమిటి పెద్దమ్మా అది?" — ధర్మారాయుడు ఆశగా రాధమ్మగారికేసి చూశాడు. ఒక మూల జరుగుతున్న సంభాషణకు పడుచు భార్య లలితకు వొళ్లు మండిపోతూంటే — బ్రహ్మాండంమీద కోపాన్ని అణుచుకుంటూ వాళ్ళవయిపు చురచుర చూస్తోంది.

"నీ పెళ్ళికి కొండాంతరాలచేత రాలేకపోయినా - నిన్ను యీ చేతులతో పెంచి,

పెద్ద చేసిన మమకారం యెక్కడికి పోతుం దిరా నాయనా?"

"అవును పెద్దమ్మా!"—ధర్మారాయుడు ప్రేమగా రాధమ్మగారి కేసి తిరిగి చూశారు. ఆవిడ మాటలు యథార్థమే కదా!

"అందుకని...ఇంకా వుండటానికి వీలున్న ఆ రెండు రోజులూ మీ యింట కాలక్షేపం చేదాం అనుకుంటున్నాను. అంటే-శనివారం ప్రొద్దుట బండికి మీవూరు వచ్చి—ఆదివారం రాత్రికి మేం వెళ్ళి పోతాం. ఆ మాటలు వినటం తర్వాయిగా ధర్మారాయుడి ముఖం వికసించింది. అతి ఆనందంతో: "చాలా సంతోషంగా వుంది పెద్దమ్మా! తప్పకుండా అలా చెయ్యి; నన్ను పెంచి, పెద్దచేసి నా అభివృద్ధికి అనేకవిధాల తోడ్పడ్డ నువ్వు నా యింట...మీ పిల్లలతో రెండు రోజులు మసలటంకంటె నాకు కావలసిందేముంది? తప్పకుండా రా సుమా"...అంటూ, అప్పటికప్పుడే తీపి తలపులు యేర్పాటు చేసుకుంటూ కాగితం మీద వ్రాసి, తన నివాసం చిరునామా ఆవిడ కిచ్చాడు. అతడీలా అంటూంటే లలిత ముఖం ముడుచుకుపోయింది. అయితే రాధమ్మ గారు దాన్ని గుర్తించకుండా: "నా కొడుకూ, కోడలూ. కాపురం చేస్తూంటే—చూడకుండా వెళ్ళటానికి నా మనస్సు యేలా వొప్పుకుంటుంది నాయనా? తప్పకుండా వస్తా...మీ పెద్దమ్మకు యేమేమి ముట్టచెబుతావో...అన్నీ సిద్ధంగావుంచు; వస్తానే లలితా"—అంటూ అక్కడనుంచి నవ్వుతూ నిష్క్రమించింది.

ఆవిడ అలా నిష్క్రమించటం తర్వాయిగా, ఉబికివస్తున్న కోపాన్ని—ఒక్క సారి లలిత: "ఆవిడ మన కుమ్మం యొక్కడానికి వీల్లేదు"—అని వెలిబుచ్చేసింది! కాని ధర్మారాయుడు: "ముందు నోరుముయ్యి"— అని విసురుగా అనటంతోటే—"అనువుకాని చోట అధికులమనరాదు"—అనే ధోరణిలో లలిత అప్పటికి నోరు మూసుకు వూరుకుంది.

ఆ మర్నాటి రాత్రి...ఎనిమిది గంటల వేళ...

రాజమండ్రంలో, ఆర్యాపురంలో ధర్మారాయుడు—తన నివాసగృహంలో భోజనం కానిస్తున్నాడు. లలిత—అతడికి కావలసిన పదార్థాలు జాగ్రత్తగా వడ్డిస్తూ, మధ్య మధ్య-ఏదో చెప్పేధోరణిలో అతడి కేసి చూస్తోంది. పదార్థాలు రుచిగా కుదరటం వల్ల, హాయిగా తింటూ "అమ్మగారు ఆ వరుపుల్లో యీ పూట అమృతవర్షం కురిపించి పారేశారే"—అన్నాడు ధర్మారాయుడు; పెళ్ళినుంచి వచ్చాక-ఆ దంపతులు తీరుబడిగా మాట్లాడుకొన్నదే లేదు!

"అయ్యగారి కిష్టమయితే అన్నీ అమృతమయమవుతాయ్!..." లలిత భర్త కేసి కొంటెగా చూసింది.

"అలాగా!"—ధర్మారాయుడు నవ్వాడు!

"ఏమైనా నా ధోరణి నాకు నచ్చటం లేదు"—లలిత డొంకతిరుగుడుగా తన వుద్దేశాన్ని చెప్పబోయింది.

ధర్మారాయుడు భోజనం చేయటం మాని ఆమెకేసి చూస్తూ: "అంటే" అన్నాడు.

"తేరగా వస్తే...తినటానికి "మీ వాళ్ళూ" "మా వాళ్ళూ" చాలామంది వస్తుంటారు."

"అయితే—"

"మీకా రాధమ్మగారు చుట్టమయితే అవవచ్చు; మిమ్మల్నావిడ పెంచి పెద్దచేసి వాకేం! ఆవిడ ఆ కుచేల సంతానంతో-మన యింటికివచ్చి తిష్టవేయటం నా కిష్టం లేదు."

"రెండురోజుల భాగ్యానికి నువ్వింత ఖంగారు పడతావేమిటే?..."


ధర్మారాయుడు సదుద్దేశంతో యేమిటో చెప్పబోయాడు. కానీ—(కతందినం"అనువు కానిచోట అధికులమనరాదు"నే దృష్టిలో వూరుకొన్న లలిత—యిప్పుడు తాపట్టిన కుందేటికి మూడేకాళ్ళ ధోరణిలో అనేసింది "ఈ బంధుత్వాలు...యీమాత్రంగా వుంటేచాలు ... అందువల్ల రెండురోజులు కాదు. రెండు నిముషాలకాలమయినా... వాళ్ళు మన యింటికి వచ్చి వుండటానికి వీల్లేదు...తెలిసిందా"—అని.

ధర్మారాయుడు నిజంగా నిర్ఘాంత పోయాడు! తినవలసిన అన్నంముద్ద ఆలా అతడి చేతిలో వుండిపోయింది! పదిహేను సంవత్సరాలకు కళ్ళబడ్డ పెద్దమ్మకు-తనమీద యెంత ప్రేమ వున్నదీ అతడికి తెలుసు. ఈనాటికి అతడు ప్రయోజకుడై యేదో వుద్యోగం చేసుకుంటూంటే-పెంచి, పెద్ద చేసినపెద్దమ్మమీదా, ఆమె సంతానంమీదా— ఆమాత్రం అనురాగం చూపటం ధర్మం కాదూ? ఆవిడ తనకు తాను...రెండు రోజులు వచ్చి 'మీ యింట వుంటానంటే' అతడు కాదంగలడా? ఆవిడలా అనటమే అతడికి బ్రహ్మానందమయిందే! ఓ వంద రూపాయలు ఖర్చయితే అయింది, పెద్దమ్మకూ, పిల్లలకూ కొత్తబట్టలు కొనియిద్దామని అమాయకంగా అతడనుకొన్నాడే! కాని అతడి భార్యలో పెంకితనం యెక్కువగావుంది. ఆమె వుద్దేశంప్రకారం, యిష్టప్రకారం అతడు చేయవలసిందే! అలా అతడు నడవకపోయాడంటె కొంప మునిగిందన్నమాటే! అక్కడికి చేతిలోని ముద్దను యేలాగో మింగి, లలితకేసి ప్రాధేయపూర్వకంగా చూస్తూ "మా పెద్దమ్మ పెంచిన ప్రేమకొద్దీ తనకు తాను వచ్చివుంటానని కోరారా అన్నప్పుడు నే వద్దని ఎలా చెప్పగలను చెప్పు? ఏదో. రెండు రోజులు. కళ్ళు మూసుకుంటేయిట్టే జరిగిపోతాయ్"— అన్నాడు ధర్మారాయుడు.

"అంటే యింతకీ మీరు..."—లలిత

(59-వ పేజీ చూడుడు)

ఎప్పుడూ ఇంతే—33 శంకర్.





నాలో కవిత చెలరేగింది. ఏవో మధురాతి మధురమైన పదాలు పెదవులు వదలి బయటకు వురకలెత్తుతున్నాయి—ఆ నాటి ఆదివారం మధ్యాహ్నం ఆ సమయంలో నేను పడక కుర్చీలో కూర్చుని వున్నాను. కవిత్వం చెప్పాలంటే వుద్రేకం అనేది అవుసరం అనీ, అనుకోగానే అల్లుకుపోవటం అసాధ్యమనీ కొత్త కవి హృదయం వున్న వాళ్ళెవరైనా సరే చెప్పెయ్యగలరు.

మరొక చిన్న సంగతి. కవిత్వానికి వుద్రేకం ఒక యెత్తూ కవితా వస్తువు ఒక యెత్తూను. కథావస్తువును కూర్చుకోవటంలో ప్రతిభ గల రచయిత ఏ విధంగా ఆలోచనా పాలోచనా చెయ్యవలసి వుంటుందో అలాగే కవి కవితా వస్తువును యెన్నుకొని మిన్నగా చిత్రించుకొని ఆపైన మిన్నందిన చూపుతో భావోద్రేకంలో మునిగి తేలుతూ కవితా సాగరంలో మంథర గిరిలాగా తిరిగి పోవాలి. కవితా వస్తువు ఆ సమయంలో నాకు ఎదురుగా కొలువయినా, ఓరగా—ఓరగా చూచుకుంటూ నిలువుటద్దంముందు నిలబడి తీర్చి దిద్దులు పెట్టుకుంటూ వుంది.

సదరు శుభ ముహూర్తమున ప్రక్కవాటాలో వుంటూ వున్న మా గృహ యజమానురాలు "అమ్మాయిగారూ" అని కేక వేసింది. కమల వెనుదిరిగి చూడకుండానే "ఆ వచ్చే" అన్నది.

అనగా ఆ రోజు మహిళా కార్యక్రమం వుండి తీరాలి. అయితే ప్రక్కనున్న గృహ యజమానురాలు యిందులో కలుగజేసుకోవటం వల్ల అది శుద్ధ పురాణపు ఏర్పాటు అయి వుండాలి. అంటే రాముల వారి కోవెల్లో పురాణ కాలక్షేపమో శివుడి గుడిలో గీతా రహస్యం బయలుపరచటమో అవవచ్చు.

కమల అద్దంలో నుంచే చూస్తూ అడిగింది "మీరు యింటి పట్టునే వుంటారా" అని.

"అంటే తమరు చాంద్రాయణ వ్రతం మీద దయచేస్తున్నారా?" అని ఎదురు ప్రశ్న వేసాను

"మరేం—కోవెల్లో సర్వానంద స్వామి వారు గీత చెప్తున్నారు—వెళ్తున్నాను."

"సరి—మీ చిత్తం."

"చిత్తం" అంటూనే కమల నవ్వుకుంటూ వెళిపోయింది. తదనంతరం నా ఉత్సాహం కరిగిపోయింది.

2



సాయంకాలం దీపాలు పెట్టిన తరవాత కమల తిరిగి......వచ్చింది. ఇక ఆ రాత్రి జరిగిన చెప్పదగిన ముఖ్య విషయం ఏమిటంటే భోజనం చేస్తూ వుండగా కమల చేసిన హితోపదేశం.

"మావారూ—" అన్నది కమల ఏదో ముఖ్యవిషయం చెప్పుతూ వున్నట్లు

"మరేమిటంటే రేపటినుంచీ మీరు మడిగట్టుకు భోజనం చేయాలి" అంటూ ఒక ఫర్మానా జారీ చేసింది కమల. ఏమిటీ అంటున్నావు అన్నట్లుగా తల పైకెత్తి చూశాను.

"మీరు ఆ బట్టలతో తినటం నాకేమీ నచ్చలేదు."

—కమల ఒక్కసారిగా తన స్కూలు ఫైనలు నాగరికతకు స్వస్తిచెప్పి భారతీయ భాందవ ఆచారాలకు నీరాజనం పట్టుతోందేమోఅని ఆశ్చర్యం కలిగింది. చాలా నాళ్ళుగా నా కొక ధర్మసూక్ష్మం తెలిసినట్లు గర్వపడుతూ వున్నాను. పూర్తిగా విద్యాపాఠం ఎరిగిన నారీమణులు మినహాయించి స్కూలు ఫైనలు ఫేలు అయి పెళ్ళిచేసుకున్న యువతులకు పట్టపగ్గా లుండవని. వారు తమకు తెలియనివి లేవనుకుంటారని—అందుకని తమకు తెలియనివాటిని ఘాటుగా విమర్శిస్తారనీను. అయితే యిప్పటున నన్ను గురించి చెప్పుకోవటం అనవసరం. తన్ను తాను తెలుసుకొంటే తత్వం తెలిసినట్టేగదా మరి.

మన ఆచార వ్యవహారాలమీద నాకు ఎట్టి అభిప్రాయాలు వున్నయో నిజానికి నాకు తెలియదు. బహుశః నాకు ఎటువంటి నిశ్చితాభిప్రాయాలూ లేకపోవటం ఒక కారణం కావచ్చు. ఎవరన్నా మన సంప్రదాయాలను విమర్శిస్తే వాటి అవసరాన్ని గురించి పోరాడతాను. మన ఆచారాలను ఎవరన్నా పొగుడుతూవుంటే విమర్శించాగలను—అవి బూజుపట్టిన వూరగాయలలాగా అపథ్యాలని.

"భగవద్గీతలో యెక్కడా మడిగట్టుకు భోజనం చెయ్యమనే వువాచ లేదే" అన్నాను. కమల నా వంక తీక్షణంగా చూసింది.

"అశుద్ధమైన గుడ్డలతోటే తినవచ్చాని అర్జునుడు అడగలేదుగా" అని ఎదురు జవాబు యిచ్చింది.

సంభాషణ అంతటితో ఆగిపోయింది. తెల్లారి ప్రతినిత్యమూ పట్టుపుట్టం కట్టుకొని

భజి స్తూవున్నా అందుకు కారణం మాత్రం నాకు చాలాకాలంవరకూ తెలియలేదు.

3

తరువాత రెండు రోజులపాటి సంగతి యిది.

ఆ రోజు ఎంగిళ్లనో పబ్లిక్ శెలవు అయింది. మధ్యాహ్నం కాగానే కమల వెళ్ళిపోయింది-కర్మ పన్నా గ్రసరోగంవీద స్వాములవారి వుపన్యాసం వుందని నేను అలవాటుపడ్డ మగటి నిద్రకు వుపక్రమించాను. హఠాత్తుగా మెలుకువ వచ్చింది. ప్రక్కింటివారి రేడియో గొడవతో.

హోటల్లో కాఫీ సేవించి బయటకు రాగానే నరహరి తటస్థపడ్డాడు.

"ఏవోయ్ కబ్బుకో యేవిటి" అడిగాను.

"కాదులే యివాళ్ల క్లబ్బుకు శెలవు పెట్టే శాను.

"ఏం" ఉత్సుకతతో అడిగాను.

"గుడిలో పర్వానంద స్వాములవారి వుపన్యాసం వినటానికిపోవాలి......ఏం నువ్వుకూడా రారాదా" అన్నాడు చెయ్యిపుచ్చుకొని. నరహరిఅంటే కలక్టరాఫీసులో హెడ్డుగుమాస్తా...సకలధనాన్ని హరించిఓడాబా అప్పటికే కట్టివున్నాడు.

"ఏమీ నువ్వు నా నేస్తుడవు కావా? అని అడిగాను కౌతుకం చంపుకోలేక

"ఛ్ఛే—ఎవరన్నారూ' అన్నారు తడబడుతూ.

గ్గనిదీనినమీదటఅతనివల్ల కొన్ని అవసరవిషయాలు తెలిసాయి. తను నా నేస్తుడు కాలేచ్చు కాకపోవచ్చు. అయితే నిజంగా ఆ పర్యాప్తి నిజంమీద అతనికి అమితమైన అభిమానం వుందిట. తన ప్రమోషనుకోసం తంటాలు పడుతున్నాడు. డిప్యూటీ కలక్టరుగారి తీయని చూపుల్లో వుండటం ఎందుకైనా మంచిదిట. ఆయనగారు యిప్పటికే వారం రోజులుగా స్వాములవారి వుపన్యాసాలకు వస్తున్నాడుట. పోగా యీ రోజువారి యింటిలో స్వాములవారి పాదపూజ జరిగిందట.

"ఔరా నరహరి! కలక్టరు నేకాక దేవుడినే మోసంచెయబోతున్నావే" అనుకున్నాను.

నరహరి బజారులో టెంకాయకొన్నాడు. ఓ చేమంతిదండ కట్టించాడు. పాలుగు అరటి పళ్లు తీసుకొన్నాడు...అపైన అతగాని వటనా వైచిత్ర్యం చూడటానికి నేనూ అతని వెనకాతలే కోవెలకు వెళ్ళాను.

నరహరి గుంపులో, వంగి చేతులు జోడిస్తూ కుంటూ ముందుకుసాగిపోయాడు. స్వామివారి సముఖాన కొబ్బరికాయా, అరటిపళ్ళూ వుంచాడు. వారి వుత్తమాంగాన్ని దండతో అలంకరించాడు. ఆ తర్వాత మెల్లిగా



స్వాములవారి పాదక భక్తియుక్తులతో చతికిలపడ్డాడు. నేనుమాత్రంచాలావెనకాలే నిలబడిపోవలసి వచ్చింది.

స్వాములవారివుపన్యాసరీతిలో ఒకటిరెండు ప్రత్యేకతలు వున్నాయి. శ్రోతల చిత్తానికి హత్తుకోవేలా అనర్గళంగ మాట్లాడగలరు. ఆయన వుపన్యాసంకొంత విన్న తరువాత ఆయన పుస్తకాలకన్నా ప్రపంచం ఎక్కువ చూసినట్లు కనపడ్డదినాకు. స్వాములవారు తమ వుపన్యాసధోరణిలో జీవాత్మ పరమాత్మలకుగల సంబంధ బాంధవ్యాలను చర్చిస్తూ పరంపడి భక్తియోగంలో పడిపోయిన సందర్భంలో గానల్ను అన్నారు:

"అధికారి ఎదుర అంగా సమక్షంలో భృత్యుడు యేవిధంగా భక్తిభావంతో బద్ధాంజలియై తనలోని లోపాలు బయటపడుతాయేమోననే భయంతో ఆత్మశోధన చేసుకుంటూ వినమ్రుడై యుంటాడో అట్లే భక్తుడు పరమాత్మ సమక్షంలో వుండవలె." నరహరి ఆమాటలువిని పూరా పది నిమిషాల కాలం తపించాడు. ఆపైన కళ్ళు సాక్షిగా తెరిచి మందహాసరుచిర దరహాసస్మిత చారువక్త్రుడై కలక్టరుదొరవారి దిక్కుదిక్కులు పరికిస్తూపడ్డాడు.

"బాగుంది! నరహరీ" అనుకొని బయటపడ్డాను.

4

"ఏమీ వుపన్యాసం మీకు అంత నచ్చినట్లు లేదు" అన్నది కమల ఆరాత్రి

"ఎందువల్ల?" ఎదురు ప్రశ్న వేశాను.

"మరేమిటీ మధ్యలోనే మీరు మొగం చాటాక" అంటే కమల నా వునికిమీద ఓ కన్ను వేసే వుంచిందన్నమాట.

"అందుకు కాదు-వుపన్యాసానికేమీ రమ్యంగా వుంది. అయితే ఆధ్యాత్మిక చింతలో మునిగి కూర్చుంటే—"

"ఏం కూర్చుంటే?"

"అహా—మరేమీ లేదూ—మువ్వూ నేనూ ఆధ్యాత్మిక చింతలోనే వుంటే అర్థవిషయం ఆలోచించే వారెవరూ!" అన్నాను కొంచెం హేళనగా.

"అంటే"

"అంటే-ఆ తరల పది రూపాయలు పోతాయి వచ్చేది" అన్నాను.

"మీ వుద్దేశంలో స్వాములవారి వుపన్యాసం పది రూపాయలకి తక్కువ చేసుకుంటారా?" ఎదురు సవాలు వేసింది కమల.

"స్వాములవారి వుపన్యాసానికేమీ వెయ్యివరహాల విలువ చెయ్యగచ్చుగాక... నాజేబులో కోరికెడ ముంది" అన్నాను నేను నిక్కుపటంగా...నిర్లక్ష్యంగా మాటంగా

"అయితే ఎవడి కొంపలోనో కన్నంవేసే దొంగ వెధవ యిచ్చే పదిరూపాయలే ఎక్కువన్నమాట మీ దృష్టిలో" అన్నది కమల కోపంగా...చిటకోపంగా.

"కాని నా వుద్దేశం అది కాదు. అక్కడ కూర్చున్న వారిలో ఎక్కువ మంది స్వార్థ చింతతోనే వున్నారు. అటువంటి స్వార్థ చింతతోనే నేనూ బయటికి వచ్చాను. ఇందులో కూర్చున్నవాళ్ళకన్నా బయటకు వెళ్ళి నేను చేసిన ఎక్కువ అపరాధం ఎమిటండీ" ప్రశ్నించాను నేను. భక్తుల పాలిట భరింపరాని అపచారం జరిగినట్లుగా కమల బాధపడింది.

అంతట నరహరివుదంతం ఆసాంతం కమలకు చెప్పాను. అతని స్వార్థపాపాత్ములను కూడా మోక్షప్రాప్తికి ప్రాకులాడటం క్షమించరాని స్వార్థం అని కాయకష్టంలా వాదించాను. అక్కడ హాజరుఅయిన వారిలో పాపాత్ములే ఎక్కువమంది అని సోపపత్తికంగా ప్రవచించాను. అప్పటికి రోజూ కమల అక్కడికు వెళ్లటంలో కూడా నాకు యిష్టం లేదనుకున్నా ఇకముందుకూడా అంతు చిక్కని చిక్కని స్వార్థం ఏదో వుందనే సందేహం వెలిబుచ్చాను. కట్టకడపటికి స్వాముల వారి కంఠంలో కూడా కడుపుకోసం కపటవేషం వుందని సూచించటానికి సాహసించాను.

కమలకు నామాటలు అమితమైన ఆగ్రహం కలిగించే వుంటాయి. అయితే ఆమె సహజమైన సహనంతో తన భావాలను తెలియనీకుండా దాచుకుంది.

"రంగు అద్దాలలోనుంచి చూస్తే ప్రపంచంఅంతా ఆరంగుతోనే కనిపిస్తాయి. నరహరిని చాటుచేసుకొని చూచిన మీ చూపులు వాస్తవవిషయాన్ని తెలుసుకోలేకపోయాయి. అందుకనే అందరినీ సందేహిస్తున్నారు మీరు."

"యధార్థం తప్పకతి అంటావు" అన్నాను.

శాంతియుత సహజీవనం

“కాకుంటే మరేమిటి. అయినా మీకన్నా. నరహరే అదృష్టవంతుడు.”

ప్రకృతిలో కొన్ని వస్తువుల వుష్ణగ్రహణం కొంత అలస్యంగా జరుగుతుంది.

“ఏమో” అన్నాను నేను — కమల వదనంలో కెంపు వంపులు చూస్తూ. కమల వదనంలో చిరునవ్వు తెచ్చుకోటానికి ప్రయత్నించేస్తూ అన్నది.

“మొన్న గావల్సు స్వాములవారు భాగవతంలో ఒక పద్యం చదివి చెప్పారు. ఏ దృష్టితో గయినా సరే ఈశ్వరుని మీద దృష్టిని నిలిపినవారిని భగవంతుడు రక్షిస్తాడని. చూడండి గోపికలు ప్రేమవల్లా, అక్రూరుడు భక్తితోనూ, అర్జునుడు స్నేహంవల్లా శిశుపాలుడు విరోధంవల్లా ఆ పరమాత్మని చేరుకున్నారు. అల్లాగే ఆ నరహరి దేవుణ్ణి స్వార్థానికి వినియోగించుకొని కూడా తారుడూ కావచ్చు.” ఇంత పెద్ద ప్రబోధ యూచేక తక్కినది నన్నే గ్రహించుకోమని వదిలివేసింది కమల. కమలవాదం వింటూ వుంటే అభేద్యంగానే వుంది. అందువల్ల ఆవిషయం అంతటితోనే ఆపి ప్రస్తుతం విచారించటమే మంచిది అని తోచింది.

“నీ భక్తిభావం అయితే ఆనందంగానే వుంది. కాని యింగువల్ల కుర్రవాడి వళ్ళు కాస్తా పాడవుతూ వుంది!” అన్నాను యుద్ధరంగం మారుస్తూ.

కుర్రవాడు అంటే మా కమల గర్భశుక్తి ముక్తాఫలం—వీడు వంటిని చొక్కా లేకుండా తడిబట్టల మడిలో వున్న తల్లినే అంటిపెట్టుకొని వుండటం వల్లను, ఎన్నడూ లేని జలుబు పట్టుకవచ్చింది.

“మరేం, పరవాలేదు. అదే తగ్గిపోతుంది.” అన్నది కమల. అంతటితో ఆగక—

“అన్నిటికీ ఆ భగవంతుడే వున్నాడు” అనికూడా అన్నదీ.

5

ఆపిల్లవాడి ఆరోగ్యం విషయంలో నేకాక కమల పరివర్తనకూడా నాకు మనశ్శాంతి తగ్గించాయి. ఎందుకనో చెప్పలేను గాని కమల మడితో వార్చే వంటలో కుచీ రుచీ లోపించుతున్నట్లు కూడా తోచింది. నిజంగా స్వాములవారి ఉపన్యాసంలో వున్న ఆకర్షణ కమలను యింత ఘోరంగా కదిపి వుంటుందని నమ్మలేక పోయాను. కమల యిల్లా యెందుకు మారిందీ తెలుసుకోవటానికి ఎన్ని ప్రయత్నాలు చేసి భంగపడిందీ యిప్పుడు క్రమంగా చెప్పి యీ విషయాన్ని అక్రమంగా పెంచటం అన్యాయం అవుతుంది. ఒక్కసారిగా నిక్కచ్చిగా ఓటమి ఒప్పుకోవటం అంతకన్నా తేలిక అయిన పని. అయితే యీ అపజయ పరంపరవల్ల యిందుకు కారణం తెలుసుకోవాలనే తెంపు ఎక్కువఅయింది. చివరికి నాభావం ఎంతగామారిందీ అంటే అక్రమమైన మార్గాలద్వారా అయినాసరే ఆరహస్యం తెలుసుకోవాలనే కోరిక చెలరేగింది మనస్సులో.

ఈ పరిస్థితులలో ఒక రోజున నరహరికి ప్రమోషను వచ్చినట్లూ ఏదో వూరు బదిలీ అయినట్లూ మూడు నాలుగు రోజులలో ఆయన గారు దయచేస్తున్నట్లూ క్లబ్బులో టీపార్టీ యిస్తున్నారని తెలిసింది.

నరహరి బ్రతుక నేర్చినవాడు — అపరాజితుడు — అతని మొనడు... మొనడూ యీ మాటలు నాలోపల అనుకుంటూవుండగానే ఒక అద్భుతమైన ఆలోచన తట్టింది. ఈ ఆలోచన నీచమైనదని ఈనాడయితే అంగీకరిస్తాను. కాని ఆ ఆలోచన కలిగేనాటి నా పరిస్థితిలో మీరెవరు వున్నా ఇంతకు మించిన ఆలోచన చేయటానికైనా పూనుకోనేవారేనని నా నమ్మకం.

టిపార్టీ అయింతర్వాత నరహరిని ఏకాంతంలో కలుసుకొని సలహా అడిగాను. నా హృదయాన్ని విప్పి నా వేదనను చెప్పాను నరహరి ఎంతో శ్రద్ధగా నా కరుణామయగాథ విన్నాడు. మధ్య మధ్య ఈ మధ్య వస్తున్న డిటెక్టివ్ కథల్లోలాగ నాలుగయిదు ప్రశ్నలు కూడా అడిగాడు. ఆ తరువాత పక్కా అరగంటసేపు అరకంటితో ఆలోచించి ఒక సలహా అతి రహస్యంగా చెప్పాడు.

నేను విస్తుపోయాను ... నరహరి అనే సాధారణ నామధేయం వెనకాల దాగివున్న అసాధారణ ధీసంపద మాత్రమే కాదు—

అతగాడు గాంధిమహాత్మునిభావనకూడా దొరకని ఒక ఉద్యమం సృష్టి చేసినందుకూ నేను వెంటనే ఆ మహోద్యమాన్ని ప్రారంభించేసిద్ధిగా నన్ను ప్రోత్సహించినందుకూ కూడాను. సహాయనిరాకరణా, సత్యాగ్రహాలూ తను నమ్మినదానికై డిపోబలాగా శరీరం అర్పించటంమాత్రం మనం ఎరుగుదుము. కాని ప్రస్తుతవిషయంలో స్త్రీ మన స్త్రీత్వం భర్తపైగల వల్లమాలిన అనురాగం, సంఘంలో తన భర్త ఎలా నడవాలో స్త్రీ వూహాచిత్రణా, భర్తపై తనకుగల అధికారాన్ని అంగనా వేసుకొనే భావన - వీటిని కనునిగి నరహరి వీటినే సమ్ములుచేసి నిర్మించిన వ్యూహం కలహాల బాలాగా యీ వలలో తప్పక చిక్కిపోగలదని నాకు నిశ్చయంగా తోచింది

'అయితే నరహరీ—ఇంతకంటే అందమైన ఆలోచన చెప్పలేవా?'

అంతటి అవస్థలోకూడా యీ వుపాయం అమలుపరుస్తే కలిగే "వికృత పరిణామాలను ఆలోచించుకుంటూ—ఎదురుగా వున్న అద్దంలోకి చూసుకుంటూ అడిగాను. నరహరి వెలయేగులా నవ్వాడు.

"ఆత్మార్పణ నో - సెల్ఫ్ ఎఫేజ్మెంటు అనో ఏదైనా సరే — ఇది గాంధీయుగంలో హైడ్రోజన్‌బాంబును మించినది. నీ చిక్కులు విప్పుకోవాలి అంటే యిదొక్కటే నాకు తోచిన నిరపాయమైన వుపాయం. మీద నిశ్చింతం."

నేను మరి మాట్లాడలేదు. నరహరికి హృదయపూర్వకంగా వందన సమర్పణ చేసుకొని యింటికి చేరాను.

* * *

ఆతరువాత వరుసగా పదిహేను రోజులు, రోజు తప్పక స్వాములవారి వుపన్యాసాలు విన్నాను చాలా శ్రద్ధగా. ఓరోజు స్వాములవారికి మా యింట్లో పాదపూజ కూడా ఏర్పాటు చేశాను. మడితో లాంగ కట్టి భోజనం చేస్తూ వున్నా. యిప్పుడు "సంధ్యావందనం" పుస్తకం ఒకటి కొనుక్కువచ్చి త్రికాలాలయందూ సంధ్యావందనం ఆరంభించాను.

శాంతియుత సహజీవనం

మడి కొడగొట్టాలని ఒకటి రెండు సార్లు ఎన్నడూ చెయ్యని పనులు కొని నేను కర్ర పాడిని కొట్టాను. కమలావాలో యీ మార్పుకు ఆశ్చర్యమే పడిందో ఆనందం పొందిందో చెప్పలేను. ఈవిధంగా కాపురం సాగుతూ వుండగా ఒకరోజున ఏమి జరిగిందంటే.

6

కమల తలుపు తెరిచి సిగ్గు నభినయిస్తూ అన్నది.

“వారు బజారు వెళ్ళారండీ యింట్లో లే...” కమల మాటలు నోట్లోనే ఆపుకుని నటన వినంగలేక తెల్లబోయింది



“అరే...కమలా నేనే నేను—” అన్నాను నేను తల తడుముకుంటూ. కమల పరిస్థితి యేమిటో తెలుసుకున్నాక ఆమె ముఖ కవళికలు ఎలా మారాయో కలంతో చిత్రించటం అసంభవమైన విషయం. నోబెల్ బహుమాన గ్రహీత కూడా అందుకు చాలడు. ఇటువంటి అపూర్వ ఘట్టాల్ని కలకాలం పదిలపర్చటానికి కలది ఒక్కటే ఆశ్చర్యాంగుల ఫోటోగ్రఫీ కెమేరా మాత్రమే—అయితే ఆ చిత్రంలో నేనూ, కమల ఈ చిత్రం కూడా పడితే ఎంగిలి మాత్రం అపచారం!

తిరువాతి నేను చేసిన యీ ‘గంగచెడిన పనికి’ కమల అరగంటపైగా పనేకగదిలో దూరి తలుపులు బిగించి ఏకబిగిని శోకించింది నేను యీవల నిలబడి విన్నాను.

కమల ఎందుకు దుఃఖిస్తూవుంది! ఇందులో ఏమంత ఘోర అపచారం ఆవిడగారికి

జరిగింది, నిజమే అప్పుగాక నా తోటలూకు మనోహర వుంగరాలు నీలి క్రొపుల (సుప్పంధికి తుంతివ్యక్తి — అంతేకన్నా మించిపూట దొంకలా మరి) కమల ఎంత మెచ్చుకునేది నేను కోరుకు వచ్చేటందుకా నే స్వయంగా ముఖం పట్టుకొని తల దువ్వేది తిలంటి బొట్టుకొని వారం దాటేందా ప్రశ్నాలతో తెలిపిందేది. నా జట్టును తన ప్రాణంగా పోషించింది. పెంచిన మమత అటువంటిది. అయితే మాత్రం అంతమాత్రాన నా జుట్టు పతిలగాలపై ఆవిడ అధికారం ఏమిటి - దాన్ని కలకాలం నేను నిలుపుకోవలసిన పని ఏముంది. అదో జే కాగు మరి రెండు రోజుల దాకా కమలపులక లేదు పలక లేదు. అయితే ఆమె అకస్మాత్తుగా ఎందుకు కోపించిందో నాకు అర్థం కాలేదు. అందుకు నా తల వెనుక పెటపున్న పిలకే కారణమా!

అప్పటినుంచీ కోర్టువారు వారంరోజులు కలపుతీసుకొని కోరు మూయించినట్టే సరిపోయిందిగాని లేకుంటే బచ్చేతిర్దిగం అయేది.

ఆలుమగల కలహం గడ్డిమంటలాంటిదని పెద్దలు అన్నారు పూర్వం. అదిన్నా కాక యూకలహం ఏకపక్షకలహం. రెండోకక్షు

శాంతియుత సహజీవనం

నాగు నిరాయుధీకరణం చేయటం వల్లనూ రాజీకి ఎన్నడూ తయారుగానే వున్నట్టు విక్కు మొహం పెట్టటం వల్లనూ యీ తగాయిగా మారిపోవటానికి అనుకూల వాతావరణం ఏర్పడింది.

అయితే నేనుమాత్రం పురాణ్రికణాసికి వెళ్తిపోకపోతూ నేవున్నానుగాని అతిని త్రిమెనటిన్నా మీకు తిప్పక తెలియజేసుకోవలసినట్టిన్నా ముఖ్యవిషయం. ఏమిటంటే కమల వుపన్యాసాలకు రావటం విరమించుకొంది.

కమల తిరిగి నాతో ఏవిధంగా సంధి జరుపుకొని మాట్లాడినదీ ఆ క్రమం నాకు సరిగా గుర్తులేదు బహుశః యీ క్రిందివిధంగానో యిందుకు చాలాదగ్గిర అర్థంయిచ్చే మాటలలోనో గద్గదకంఠంతో అన్నది

“ఏం ఘోర్నం వచ్చిందనీ—” ఆ పైనయిహ మాట్లాడలేకపోయినట్టు గుర్తు. అయితే సర హాగ చెప్పక తారకమంత్రం గుర్తులేకుంటే అప్పటి కమలపరిస్థితి చూచి నేను నీరయిపోయి తేలిపోవటమే గాక తేలికకూడా అయివుండేవాడిని.

“చూడు కమలా నువన్నా మరటానికి నా నిషి బాహ్యాంబరాల మరోయూ ముఖ్యమని మన పర్యాయందులవారు శెలవిచ్చారు. ఈ క్రొపూ యిదీ ఎందుకూ...నువ్వు నిజంగా పంతోషిస్తానంటే...” తరువాత నా టపూర్తి చేయకుండానే కమల మొహం చూసి ఆగిపోయాను.

“పం...తో...షి...” కమల మాట్లాడలేకపోయింది పువ్వులా నర్తి జలధారల ధారలలో మాసిన యినపపగానదిలోని వినీల పద్మాలలాగా కమల కళ్ళు చెమ్మగిలాయి. అయితే యిటువంటిసన్నివేశాలలో నాలాటి నాయకుడు ఏమిచెయ్యాలె? నాకు తెలియదు— నేను గడచిన ప్రబంధాలలోని ఘట్టాల్ని అనుకరించి అసలే చిరచిరలాడుతున్న ఖర్మకు అవసరంలేని అవమానం తెచ్చుకోవటం తగదు. ఇంతకన్నా నాటకఫక్కీ మరీ పురాతనం కాదు. మరిన్నా గరీ అపాయమైంది కాదు.

“ఏమిటి కమలా మరీ బేలవు అయిపోయావు.” అంటూ నా ప్రేమంతా కంఠస్వరంలో చూపటానికి వ్యర్థప్రయత్నం చేస్తూ అనునయించాను.

7

తరువాత రెండు రోజులకి.

కోర్టుకి వెళ్ళటానికి డ్రెస్సు వేసుకొని బయలుదేర బోతూ వుండగా “ఆగండి” అన్నది కమల వెనకనుండి.

ఆగి వెనక్కు తిరిగి చూశాను ఏమిటో చెప్పమన్నట్లు.

“మారు వేసుక వెడుతున్నారా” అన్నది కమల.

“అవును” పోటు సవరించుకుంటూ అన్నాను.

“నవ్వపోతారు...లోపలికి రండి.”

లోపలికి వచ్చిన తరువాత అంది “నన్ను ఎందుకు యిలా కోసి చంపుతారు ఒక్కసారిగా—” మళ్ళీ తుపాను చెలరేగింది.

“ఏమిటి కమలా చాపల్యం. అవతల ఆలస్యం అవుతుంటే...” కృత్రిమకోపంతో గట్టిగానే అన్నాను.

“నాకు బుద్ధి చెప్పటానికేగా...నన్ను నలుగురిలోనూ అవమానించటానికేగా... యింతపని చేశారు.” మాటలను తుంపుతూ పెదవి బిగబట్టి అన్నది కమల.

డవాళికి కర్లపిశాచి వున్నది. పంకి హింసించవలసిన పని లేదు.

“ఏం ముట్టి మునిగింది” యింకా శాంతంగానే అన్నాను.

ఖలేశ్వరుడు

ఘోరమైన అడవిలోన
క్రూర మృగా లున్నచోట
కూర్చుని ఉన్నాడొక్కడు-
కుటిలాత్ముడు-ఒంటిగా.
అక్కడికి కొక బోయవాడు
అంతులేని కఠినాత్ముడు
వేటాడుతువచ్చి, చూచి
విస్తుపోయి నిలచినాడు!

" ఎవ్వతవోయీ! మనుష్య?-
ఈ క్రూర మృగాల మధ్య,
కదయినా చేతలేక
కదలక కూర్చున్నావు!!"

"పేరు! 'ఖలేశ్వరుడు'; నన్ను
పెబ్బులి యేదైనా ఇటు
పొట్ట పెట్టుకో గలదను
గట్టి ఆశతో ఉన్నా!!"

"ఏ కష్టము గలిగి నీవు
ఇటు నిస్పృహ పడుచుంటివి.
చెప్పు, నీకు నేను తోడు;
కొమ్మవిగో విలమ్ములు-"

"అదిగా దోయన్నా! నా
ఆశయమ్ము విను! చెబుతా-
పులి యేదైనా నన్నిట
పొట్ట పెట్టుకోవాలి.

"మనుషుల మాంసంలోని
మజా తెలుసుకోవాలి!
తిరిగిపడి, ఆ పులి
తినివెయ్యాలందరినీ!!-

"అంతవరకు నిద్ర [illegible]
అత్యాకాంతి [illegible]
ఖలేశ్వరుని మాటలు నా
కఠినాత్ముడు బోయవాడు—
క్షణం సేపు మాట రాక,
కదలలేక మెదలలేక,
కొయ్యబారిపోయి అంత
కొంతసేపు [illegible]
ఒడలు దగిలి, [illegible]
ఉగ్రమైన మూర్తి దాల్చి-
'ఇంత క్రూర [illegible]
ఈ లోకా [illegible]
అని, ఒక అమ్ముని నారిని
[illegible]
పడునట్లుగ [illegible]
[illegible]
''కొందరు లోకోద్ధారకు
కోరి అనువు [illegible]
కొందరు క్రూరులు [illegible]
కూలద్రోయు [illegible]
"పరమేశుడు [illegible]
వదలించుచుంటాడు!
[illegible]
అరసి, వినుముంటాడు!"
["[illegible]
"క[illegible] ..." అనే (20వ)
శ్లోకం ఆధారంగా.]

—[illegible]

కమల కళ్లు తుడుచుకుంటూ చెప్పిన మాటల సారాంశం యిది. కోర్టులో మాటు వేసుకున్న వారు మునసబుగారు సింహాసనం అలంకరించగానే పాటు తొలగించి కూర్చోవాలిట. అప్పుడు నా మొహం ఎలా వుంటుందో. అసలే తెలవది బయిట కాని వుల్లో వున్న చెప్పడుమంది లాయరూ, కక్షిదార్లూ, పోలీసు జవాన్లూ, నీళ్ళల్లో పాలు పోసిన నేరానికి కోర్టు కెక్కిన గొల్ల భామలూ అంతా... అబ్బ... నవ్వుతూ వుంటే—ఆ పిలుపుడే నేనూ నన్ను నమ్ము కొని నా వెనక నేవున్న పార్టీవారూ... యీ వుహా చిత్రం కమల భరింపలేకపోయింది. తేలిన సారాంశం—నేను యీ పరాభవం తనని అవమానించటానికే చేస్తూవున్నానుట.

ఇందుకు తగిన యేర్పాటు చేయంగ అసలు కోర్టుకే వెళ్ళటానికి వీలులేదుట. నాకు యిష్టంలేని పని చేస్తే తనను నాలుగు కొట్టవచ్చుట... కాని యిదేం శిక్ష. ఈ రంపపు కోతేంటి. ఏ శిక్షాస్మృతీ యింత కఠిన వరకం వెయ్యదే.

పదినిముషాల అనంతరం రాజీకి వచ్చాము. ఆ రాజీ షరతుల ప్రకారం కమల తన మడీ తగ్గరాలూ వదిలిపెట్టి పూర్వాశ్రమ జీవితం సాగించటమూ. నేను నా తలను పోషించుకుంటూ అంత వరకూ యీ ఆకారం దాచుకునే పద్ధతిని కోర్టుకు వెళ్ళేయూ పైవాతులు ఒకదానికొకటి ప్రతిఫలంగా వుండేలాగున్నా ఏర్పరుచుకున్నాము.

ఈ అనుకూల వాతావరణం ఏర్పడిన తరువాతనే మెల్లిగా కమలను కారణం అడిగాను. కమల చెప్పిన కారణం తెలియగానే నేను నిజంగా తెల్లబోయాను.

ప్రక్కవాటాలో వుంటున్న గృహ యజమానురాలు చండశాసనురాలుట. ఇంతకుముందు మేమున్న వాటాలో వుండే వాళ్ళ పరిహాగ్రాలను దురాక్రమణ చేసి, నాన నీళ్ళని ముగ్గునూ యిటు మళ్ళించి తిట్టిపోసి యమునరకం తయారు చేసేదిట. ఆవిడ బాధ భరింపలేక యీ యింటిలో ఎవ్వరూ ఎక్కువరోజులు వుండేవారు కారుట. అయితే తను దినపత్రికలో "సహజీవన సూత్రాలూ" భారత నాయకుల ప్రసంగాలూ చదివి యిహ పక్కవాటా గృహయజమానురాలికి మడీ ఆచారమూ పురాణాలూ యిష్టమని తెలిసి తనూ ఆవిడతో చేరిపోయిందట. ఒకరి వుద్దేశాలని మన్నించటం సహజీవన సూత్రానికి ప్రాతిపదిక గదా అని. సహజీవన సూత్రాలవల్ల తగాయిదా రాకుండానే చూచుకోవాలి గాని వచ్చిన తరువాత ఏం చెయ్యగలం చెప్పండి... ఇది కమల చెప్పిన కారణం.

"అయితే కమలా వ్యక్తిత్వాన్ని చంపుకొని పరోకరి భావాలకు సలాము చేసి పసం పాడటం.. సహజీవనానికి విపరీతార్థం ఇవ్వటంకాదా?" అన్నాను నేను.

కమల నవ్వింది మెల్లగా!


ఆ రోజు మొదలు రెండు నెలలవరకూ నూటుకు స్వస్తిపలికి పంచకట్టూ తలపాగతోనే కోర్టుకు వెళ్ళాను.

తాజాకలం: తలపాగాతో కోర్టుకు వెడుతూ వుండగా కమల నవ్వి అన్నది-

జడ్జీలకు తలపాగాలో వున్న ప్లీడర్లు అంటే భయమూ భక్తీ వుంటాయిట లెండి- అయినా తలపాగాలో మీరు ఎంతోయిదిగా వున్నారని—"

★





జ్ఞాపకాలు

«రాశి»

పౌర్ణమి...బీచ్‌లో కూర్చుని, చంద్రునితో కాలని వింటూ పైకెగసిపడే అలలని చూస్తూ ఏదో ఆలోచిస్తూ వుండగా "మిత్రా" అని తియ్యటి గొంతు వినిపించేసరికి అటు ప్రక్కకి తిరిగాను. ముద్దులు మూటగట్టే ఏడేళ్ళపాప వాళ్ళమ్మకి తను కట్టిన పిచ్చుకగూడు చూపిస్తోంది. ఆ పాపని చూసిన వెంటనే ఎందుకో వాళ్ళమ్మని చూడాలనిపించి ఇంకా వెనక్కి తిరిగాను. వెంటనే ఆనందాశ్చర్యాలతో ఉక్కిరి బిక్కిరి అయ్యాను.

ఆవిడెక్కడో నా వేపు సంభ్రమంగా చూసి అంతలో తొందరగా నడుస్తూ నాదగ్గరకు వచ్చి "బాపూ బాగున్నావమ్మా!" అంది. చిన్ననాటి స్నేహితురాల్ని యిన్నేళ్ళ తర్వాత కలుసుకున్నందుకు నా పేరు కూడా తను అంత బాగా గుర్తుంచుకున్నందుకూ, నాలో ఆనందం సముద్రతరంగాల్లా పొంగిపోయింది. తన కళ్ళల్లోనూ అదే సంతోషం తొణికిసలాడింది. మా ఆలోచన ఏడు సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది.

* * * * * *

బాల్యం విడిచి యవ్వనంలో అడుగుపెడుతున్న రోజులు. కాని యింకా ఆ తెలియనితనం, చిలిపితనం, పూర్తిగా పోలేదు. ఆ సంవత్సరమే నేను అమ్మవాళ్ళని విడిచి హాస్టల్లో వుంటున్నాను. కాలేజ్‌లో పది రోజులు ఆలస్యంగా చేరాను సుమా. తప్ప క్లాసులో అంతా క్రొత్తగా భయంగా వుండేది. మా క్లాసులో ముగ్గురు ఆంగ్లోయిండియన్ అమ్మాయిలు వుండేవారు. కాని వారిలో ఒక అమ్మాయి మాత్రం నన్నెంతగానో ఆకర్షించింది. తెల్లని ఆ కళ్ళు, విశాలమైన నుదురూ, గుండ్రంగా సొట్ట చక్కటి ఒడ్డూపొడవు—చాలా ముద్దుగా వుండేది. పేరు మేరీ. చాలా తెలివైనది. క్లాసులో అన్నిట్లోనూ తనే ఫస్టు. నాకు వీలుచిక్కినప్పుడల్లా క్లాసులో తన మొహం చూస్తూ కూర్చునేదాన్ని. నాకు తనంటే ఎందుకంత యిష్టమో నాకే తెల్సేది కాదు.

హైదరాబాద్‌లో, నా ఫ్రెండు ఇందు వుండేది. ఎప్పుడూ మా యిద్దరి అభిరుచులూ ఒకటిగానే వుండేవి అన్ని విషయాల్లోనూ. ఒకసారి తనకు తమాషాగా ఉత్తరం వ్రాస్తూ, మేరీగురించి వ్రాశాను. దీంతో ప్రారంభం అయింది అసలు కథ. అక్కడనుండి ఇందు నాకొకటీ, మేరీకొకటీ ఉత్తరం వ్రాసింది హాస్టలుకు, మేరీ యింటి అడ్రసు తెలీక. నేను హాస్టల్లో వున్నందువల్ల ముందుగా నేను చూశాను ఉత్తరాలు. తను మేరీకి ఏమి వ్రాసిందోనని, చదవకూడదనుకుంటూనే చదివేశాను కూడా. తీరా చదివాక సీల్డ్‌గా వుండనిపించి, నా దగ్గిరే వుంచాను ఉత్తరం. కాని మేరీకొక ఉత్తరం వచ్చిందని తెల్సి ఒకమ్మాయి వెళ్ళి తనతో చెప్పడం, మేరీ వచ్చి నన్నడగడం జరిగాయి. నేనేం చెయ్యాలో తోచక, ఆ ఉత్తరం యిచ్చేసి, జరిగినదంతా చెప్పాను, తను మాట్లాడకుండా వెళ్ళిపోయింది. ఆ తర్వాత ఏం జరుగుతుందోనని భయపడుతూనే క్లాసుకి వెళ్ళాను. నేను వెళ్ళేసరికి, జానెట్—మేరీ ఫ్రెండు, ఆ ఉత్తరం చదువుతూ, నన్ను చూసేసరికి దాన్ని చింపి ముక్కలు చేసేసింది. అప్పుడు చూడాలి నా బాధ. తను ఉత్తరం చింపేసినందుకు కాదు గాని, నేనంతగా యిష్టపడే అమ్మాయికి నామీద కోపం వచ్చిందేమోనని. అప్పటినుండి తన మొహం చూడ్డానికే సిగ్గువేసి తప్పుకుని తిరిగేదాన్ని. ఆ రాత్రే మొదటిసారి నేను హాస్టలు చేరిన తర్వాత బాధపడడానికి. నేనంతగా ప్రేమించే అమ్మాయికి నామీద కోపంవచ్చిందని అర్ధరాత్రి వెక్కి వెక్కి ఏడ్చాను. తనకి కోపం వచ్చివుంటుదన్న అనుమానానికే ఎందుకంత బాధపడ్డానా అని యిప్పుడనుకుంటాను. కాని ఆ వయస్సులో, ప్రతీ చిన్న విషయానికీ అట్లాగే బాధపడేదాన్ని.

నేను తప్పుకుని తిరగడం చూసి నాకు తనమీద కోపంవచ్చిందనుకొని (నాకీ సంగతి తర్వాత తెలిసింది) చిలిపి పనులుచేస్తూ వుండేది. నన్ను మా

తెలుసు. క్రీంస్నంతా, సన్నగా, పొడుగ్గా బాపూ, వేసేబొమ్మలా వుంటానని 'బాపూ బొమ్మ'! అని పిలిచేవారు. మారి ఈ సంగతి ఎట్లాగో తెలుసుకుంది. నన్ను వెనక నుండి వచ్చి రాని తెలుగువుచ్చారణతో 'బాపూ బొమ్మా!' అని పిలుస్తూ వుండేది. స్లిప్పర్స్ బయట విడిచి టెన్నిస్ కోర్టులోకి వెళితే అవి తీసి దాచేసేది. హాస్టల్లో నాతో వుంటున్న వసుధతో మారి చాలా చనువుగా వుండేది. మారికి నామీద కోపంగా వుండదనే వుద్దేశంతో, వాళ్ళిద్దరూ కలిసి వున్నప్పుడు తప్పించుకు తిరిగేదాన్ని, కాని మారి నన్ను మరో విధంగా అర్థంచేసుకుంది. ఇంతలో సంక్రాంతి వచ్చింది. కాలేజీకి మూడు రోజులు సెలవిచ్చారు. ఆ ముందు రోజు సాయంత్రం నేను, మా వసుధ మెస్ నుండి వస్తూంటే మారి సైకిలు వేసుకొని ఎదురుపడింది. వసుధనుమాత్రం 'హేపీ పొంగల్' విష్ చేసి వెళ్ళిపోయింది. నేను వసుధ ప్రక్కనే వున్నందుకైనా నన్ను విష్ చేసుందనుకున్న నాకు, నిరాశే ఎదురైంది. ఆ సాయంత్రం అంతా మూగగా గడిపేశాను. "ఎప్పుడూ చిందులు వేస్తూ వుంటావు. ఈ రోజు అట్లావున్నావేం!" అని వసుధ రెండు మూడు సార్లడిగి, జవాబురాక వూరుకుంది. ఆ వయస్సులో నా మనస్సు ఎందుకంత సున్నితంగా వుండేదో అర్థంకాదు.

అంతకు క్రితం రాత్రి మారి తనకొక దానిమ్మపండు యిస్తానందనీ, తననీ జానెట్ ని తీసికోమందనీ, వసుధ నాతో చెబ్తూ, నాక్కూడా కొంచెం యిస్తానంది. నేను మాట్లాడకుండా వూరుకున్నాను. అంతలో నా రూముకు వస్తూన్న జానెట్ వసుధ మాటలువింది. మర్నాడు తను వెళ్ళి మారితో తమాషాకు. నువ్విచ్చేపండు, వసుధ, రాణి మాత్రం తీసుకుంటారట! అని చెప్పిందట. మారి వచ్చి 'వసుధను, నిన్ను, జానెట్ నీకదా తీసికో మన్నాను పండు' అని అడిగిందట. ఈ జరిగిందంతా, ఆరాత్రి గోల్ కాల్ కి వెళ్ళినప్పుడు వసుధ నాతో చెప్పింది. అసలే ఆ సాయంత్రం మారి నన్ను విష్ చెయ్యలేదని ఆగోలా వున్న నాకు, ఈ సంగతి వినగానే. తనకింకా నా మీద





జ్ఞాపకాలు

కోపం పోలేదన్న భావంతో వెంటనే కళ్లల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. నాలో అదేమి దౌర్బల్యమో? ఎంత ఆపుకుందామని ప్రయత్నించినా, ప్రతీ చిన్న విషయానికీ కళ్ళల్లో నీళ్ళు తిరిగేవి. వసుధతో నా అటెండెన్సు యిమ్మని చెప్పి, పైకి వెళ్ళిపోయాను. వసుధ ఏమీ అర్థంకాక తెల్లబోయి చూస్తూవుంటే పైకివెళ్ళి, మొహం కడుక్కొని, ఎప్పటిలాగే వసుధ రూములో కూర్చొని చదవడానికి ప్రయత్నిస్తున్నాను. అంతలో వసుధ, జానెట్ వచ్చారు. చేతిలో దానిమ్మపండును వాళ్ళు మూడు భాగాలు చేస్తూ వుంటే చూస్తూ వూరుకున్నాను. జానెట్ తన భాగం తీసికొని వెళ్ళిపోయాక, నేను ఆ పండు తీసుకోలేనని, నన్ను బలవంతం చెయ్యవద్దనీ వసుధని ప్రతిమాలుకున్నాను. కారణం ఏమిటంది. యేం చెప్పడం? నాకు ఆ పండంటే చాలా యిష్టమని ముందే తెలిసి వుండడంవల్ల, పండు యిష్టంలేదని చెప్పినా నమ్మదు. రోలీ కాలేజీకి వుండకుండా ఎందుకు పైకి వచ్చేశావని అడిగింది. ఆ సంగతి మర్చిపోవాలని ప్రయత్నిస్తున్న నేను, వసుధ ఆ సంగతి అడిగేసరికి ఎక్కడలేని దుఃఖం ముంచుకొచ్చి, తన ఎదురుగానే వెక్కి వెక్కి ఏడ్వసాగాను. వసుధ రూము తలుపులు వేసివచ్చి, నన్ను అనునయించడానికి ఎంతో ప్రయత్నించింది. కాని నేనెందుకేడుస్తున్నానో తనకి బోధపడితేగా. అసలు ఇప్పుడు నాకే ఆశ్చర్యం వేస్తుంది, నేనెందుకంతగా ఏడ్చానా అని. వసుధతో, కారణం నాకే తెలీదని చెప్పాను. తను నమ్మలేగా, కాని యిక వేరే ఏమీ చెయ్యలేక, మూర్తి నడిగే కారణం తెల్సుకుంటానని చెప్పి, అప్పుడే కూర్చుని మూర్తికి వుత్తరం వ్రాయడం మొదలుపెట్టింది, నేనెంత ప్రతిమాలినా వినకుండా. ఇక అప్పుడు నా స్థితి చూసి వుండాలి. అసలు యిప్పటికే మూర్తికి నామీద కోపంగా వుంది. ఈ వుత్తరం చూస్తే నా గురించి ఏమనుకుంటుందోనని ఎంతో భయపడ్డాను. వసుధను ఎంతో ప్రతిమాలగా, పాపం, "సరే! ఈ వుత్తరం పోస్టు చెయ్యను కాని, మూర్తి కాలేజ్‌కి వచ్చాక తనతో అంతా చెప్పి కారణం తెల్సుకుంటా"నంది. అప్పుడు చూడవచ్చులేఅని నేను అంతటితో వూరుకున్నాను. ఆ మర్నాడే సంక్రాంతి. ఉదయాన్నే గుడికి వెళ్లివచ్చి జరిగినదంతా మర్చిపోవడానికి ప్రయత్నిస్తూ ఆ రోజంతా సరదాగానే గడిపాను.

కాలేజ్ తెరిచారు మళ్లీ, మూడురోజుల సెలవుల తర్వాత. కాలేజీకి వెళ్లేముందు వసుధను మరొక్కసారి ప్రతిమాలుకున్నాను మూర్తితో జరిగినదేమీ చెప్పొద్దని. కాని తను వింటేగా! క్లాసు అయిపోయిన తర్వాత అంతా చెప్పడం మొదలుపెట్టింది. అది చూసి తర్వాత మూర్తి నన్నేం అనుకుంటుందోనని భయంవేసి, మధ్యాహ్నం రూముకు వెళ్లకుండా, భోజనం చెయ్యకుండా ఎవ్వరికీ కనుపించకుండా అక్కడక్కడా తిరిగి, మెల్లగా సాయంత్రానికి రూము చేరుకున్నాను. వసుధ 'కోపం వచ్చిందా?' అని అడిగింది. నేను జవాబు చెప్పలేదు. ఆ మర్నాడు క్లాసుకి వెళ్ళి తనకి నా మొహం ఎట్లా చూపించడం? అని క్లాసుకి వెళ్లలేదు, మా వసుధ ఎంత ప్రతిమాలినా. కాని ఎన్నిరోజులని అట్లా క్లాసు మానేయగలను? ఆ మర్నాడు మామూలుగా వెళ్ళాను కాని విశేషం ఏమీ జరగలేదు క్లాసులో. ఆ సాయంత్రం వసుధ ఏవో స్వీట్సు పెట్టింది. అమ్మ ప్రేమతో పెట్టినట్టుగా ఎంతో బావున్నాయా స్వీట్సు. మాట్లాడకుండా తినేశాను. ఆరాత్రి అసలు సంగతి బయటపెట్టింది వసుధ, ఆ స్వీట్సు మూర్తి నాకిమ్మని చెప్పియిచ్చి, తను యిచ్చినట్లుగా ముందుగా చెప్పవద్దందిట. ఈ సంగతి నన్ను ఆనందాశ్చర్యాలతో ముంచెత్తింది. ఏమిటో అప్పటి నా స్వభావం? ఆనందాన్నీ పట్టలేక పోయేదాన్ని, విచారాన్నీ ఆపలేకపోయేదాన్ని. ఎంతమంచిది మూర్తి అనుకున్నాను మనస్సులో. తనిచ్చినందువల్లే కాబోలు అంతతియ్యగా వున్నాయా స్వీట్సు అనిపించింది. ఇందు వ్రాసిన వుత్తరం తను చింపేసినందువల్ల నాకు కోపం వచ్చిందనీ, అందుకే నేను తనిచ్చిన దానిమ్మపండు తీసుకోలేదనీ అనుకుందట మూర్తి. ఈ సంగతి చెప్పిందిట మా వసుధతో ఆరోజు. ఇన్నాళ్లూ తనకి నామీద కోపం వచ్చిందని అనుకుంటున్న నాకు ఈ సంగతి వినగానే మనస్సు ఎంతో తేలికపడినట్లైంది. మూర్తికి నేనంటే ఎప్పుడూ మంచి అభిప్రాయం వుండి, నేనంటే యిష్టంవుండేలా చెయ్యమని ఒకసారి దేవుణ్ణి ప్రార్థించిన సంగతి జ్ఞాపకం వచ్చింది. అన్నిరోజుల తర్వాత, ఆరోజు హాయిగా నిద్రపోయాను 'ఎప్పుడు తెల్లవారుతుందా', 'ఎప్పుడు మూర్తిని చూస్తానా' అనుకుంటూ.

అనుకున్న మర్నాడు రానే వచ్చింది. తొందరగా స్నానం అవీ ముగించుకుని, సిద్ధమయ్యాను కాలేజీకి వెళ్ళడానికి. కాని ఆరోజు ప్రాక్టికల్సుండడంవల్ల, మూర్తి వేరే బాచ్‌లో వుండడంవల్ల, తనని కల్సుకోవడానికి వీలుకాలేదు. ఆ రోజు

సాయంత్రం, ఫౌంటెన్ ప్రక్కన కూర్చుని. తనూ ఊర్మిళా ఏదో కబుర్లు చెప్పుకుంటూవుంటే, నేను వెళ్ళి "చాలా థేంక్సు మీరి స్వీట్సు యిచ్చినందుకు. చాలా బావున్నాయి" అని చెప్పాను. "అది సరే, నువ్వెందుకంతగా ఏడ్చావు?" అని అడిగింది. నాకు సిగ్గువేసి వేరే ఏం చెప్పాలో తోచక 'నీతో చెప్పొద్దంటే మనసునీకెందుకు చెప్పాలి?" అనేసి పరిగెత్తుతూ వెళ్ళిపోయాను, తను వెనకనుండి నవ్వుతూ వుంటే.

ఆ తర్వాత సరదాగానే గడిచాయి రోజులు. అంతలో పరీక్షలొచ్చాయి. అందరూ ఎంతో కష్టపడి చదువుతున్నారు. అప్పటికి పరీక్షలింకా రెండు రోజులున్నాయి. పరీక్ష ముందురోజు నా పుట్టినరోజు కావడంచేత, ఆరోజు సరిగా చదవడానికి వీలవుతుందో లేదోనని ఆరోజే సాయంత్రం ఎప్పటిలాగే ఫౌంటెన్‌దగ్గర కూర్చుని శ్రద్ధగా చదువుతున్నాను. అంతలో అక్కడికి వసుధ వచ్చింది చేతిలో ఒక వుత్తరంతో. దస్తూరీ చూడగానే అది మీరి వ్రాసిందని తెల్సిపోయి, ఎంతో సంతోషంగా చదవడం మొదలు పెట్టాను. మీరి ఆ మర్నాడు నర్సీకి వెళ్తోంది. మా యిద్దరికోసం ప్రార్థిస్తానని. పరీక్షలు బాగా వ్రాయమని వ్రాసింది. ఎంత మంచి మనస్సు! కాని వుత్తరంలోని ఆఖరి పేరా చదివేసరికి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి. వచ్చే సంవత్సరం తనతో విడిపోవాలి అని ఎంతో విచారంగా వుండే, మీరి ఆటోగ్రాఫ్‌లో ఏదో వ్రాశానా మూడ్‌లో. అది 'సెంటిమెంటల్ గాను, పెర్సనల్ గాను వుంది. నీ ఆటోగ్రాఫ్ అంటే ఏమనుకుంది?' అని వ్రాసింది. ఇది చదివాక అసలు తన ఆటోగ్రాఫ్‌లో ఎందుకు వ్రాశానా అని బాధపడ్డాను. అక్కడినుండి యింటికి వెళ్ళిపోయి చదవడానికి ప్రయత్నించాను. కాని కన్నీళ్ళు ఆగలేదు. అమ్మా వాళ్ళు నా ఏడుపు చూసి, పరీక్ష ముందుకూడా చదువుకోకుండా యిదేమిటి! అని కష్టం వేసింది. ఇక ఆరాత్రి నిద్రపోలేదు. భోజనం లేదు. మర్నాడు పుట్టినరోజు ఎట్లా గడుస్తుందోనని భయపడుతూ నిద్రపోయాను.

మర్నాడు తెల్లవారుఝామునే లేచి, కొత్తబట్టలు కట్టుకొని కాలేజ్ వెనకనే వున్న గుడికి వెళ్ళాను మా వసుధను తీసికొని. అక్కడినుండి వచ్చాక మనస్సు ఎంతో ప్రశాంతంగా వుంది. వచ్చిన వెంటనే మా కమల, వసుధ, రెండు పాకెట్లు చేతిలో పెట్టారు 'హేపీ బర్త్ డే' అంటూ మీరి ప్రెజెంటని చెప్పి యింకొక పాకెట్టు నా చేతిలో పెట్టింది వసుధ. మూడు ప్రెజెంట్లు ఎంతో బావున్నాయి. కాని దానికంటె వారు ఏమనస్సుతో అవి నాకిచ్చారో అది నన్ను ముగ్ధురాలిగా చేసింది. క్రితం సాయంత్రం వున్న విచారం అంతా పోయి నా విస్తావే అంతకు పదింతలు సంతోషం కల్గించిందా వుదయం. ఏమిటో మీరి ఏంచేసినా అట్లాగే జరిగేది. మూ... బాగా ఏడిపించి, ఆ తర్వాత అంతులేని ఆనందాన్నిచ్చేది. కష్టసుఖాలు. టీక... రెంగుల్లా ప్రక్క ప్రక్కనే వుంటాయి

34-వ పేజీ చూడండి



హరివంశము

హారీత శివశర్మ

అభిషేకపర్వం - 4

గోపాలత్వము బొంది యవ్విధమునన్
గోవిందు డున్నట్టి
సద్వ్యాపారంబులు సెప్పగా
శ్రుతికినింపై యింత యొప్పారునే
యా పుణ్యాకృతి నాటి వారలకు
నెట్లై యెప్పునో చూడ్కికిన్
రూపింపన్ మదిలోనికిప్పుడు
కడున్ రోచిష్ణువై చెందెడున్

—హరివంశము.

ఇంద్రుడు వెళ్ళిపోయినాడు. శ్రీకృష్ణుడు గిర్యవరోహణం చేస్తున్నాడు. కొండక్రింద గోకులం ఇంకా కొండక్రిందనే వుంది. గోవులు ఇంకా అక్కడేవున్నాయి. కృష్ణుడు బసికిగాని తాము ఇళ్ళకు కదిలేదిలేదని గోపవృద్ధులన్నారు. కొండమీద చోద్యం ఏమిటో చూస్తూ వుంటున్నారు. వారికి అది సరిగా అర్థం కావటం లేదు. వారికి ఒక్కటిమాత్రం తెలిసింది. శ్రీకృష్ణుడు కొండమీదవుండగా, క్రిందుదివం యెవ్వరో అతని దగ్గరకు వచ్చాడు. ఏదో విన్నపం చేసుకున్నాడు. వెళ్ళిపోయాడు. అతడు తరలిపోగానే తాము చూచిన తెల్లని మేఘాలుకూడా కదిలిపోయినాయి. అందులో ఒక మేఘం తెల్లని ఏనుగును పోలివుంది. దానిని అధిరోహించి ఎవరో ఆకాశమార్గగమనుడు కాగా, తక్కిన తెల్లని మేఘాకృతులు కూడా, ఆ వెనో అనుసరించి కదిలిపోయినాయి. నందుడు, కుంభుడు, రోహిణి, యశోద, ధర్మద, అంతా ఒక్కచోట నిలబడి కొండమీద విచిత్రాన్ని చూచినవాళ్లు, ఈ విచిత్రాన్ని చూచారు. నీల వారికి కొంచెం దూరంగా, తన వయస్సు గోపికలతో కలిసి నిలబడివుండి తానుకూడా ఈ విచిత్రాన్ని తిలకించింది. శ్రీధాముడు బలరామునితో సహా గోపాల యువక ప్రకరంతో గోవుల కదుపులమధ్య నిలబడివున్నాడు. బలరాముడు ఈ ఉదంతాన్ని గురించి ఎవ్వరితోనూ, ఏమీ మాట్లాడలేదు. కొందరు ఆతణ్ణి ఈ విషయమై కదపాలనుగాని, అతడు మందస్మితంచేసి వూరుకున్నాడు

రోహిణి, యశోద, ధర్మద, నందుడు, కుంభుడు, కొండమీద జరిగిన ఉదంతానికి ఎవరెవరికి వారు మనస్సులలో కల్పించుకున్నారు. గోపికలు కొందరు నీలను "నీలే! ఇదినీకు ఏమిటో అర్థమయిందటే" అని ప్రశ్నించారు. ఆ ప్రశ్న దానిని ఎందుకు వేశారో, వారికే అర్థంకాలేదు. కాని ఆ ప్రశ్న వారు దానిని వేయగా అక్కడ అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఒక్క రోహిణికి మాత్రమే ఆశ్చర్యం కలగలేదు. రోహిణికూడా నీలను సంబోధించి "నీలే! కొండమీద ఏమి జరిగిందే" అని కన్నులలో నవ్వుగా ప్రశ్నించింది. "తల్లీ! తమకు తెలియనట్టు. అయినా చెబుతాను. ఇంద్రుడు వచ్చి స్వామికి శరణం చెప్పుకొని వెళ్ళిపోయినాడు." అన్నది నీల. "అబ్బాగున్నదే! తల్లీ! నీకు అన్ని విషయాలు తెలుస్తున్నాయి" అంది రోహిణి అని దానిని పట్టుకొని పుణికి ముద్దుపెట్టుకుంది. పిల్లదాని తెలివికి నందుడు, కుంభుడు మొదలైనవాళ్లు సంతోషించారు. గోపికలు ఆశ్చర్యపోయినారు. "మిథిలనుంచి వచ్చిన నీలయేనా యీమె? ఈమెకు ఇక్కడిసంగతులు మనకన్నా బాగా అర్థం అవుతున్నాయి" అనుకున్నారు. అనుకొని కొండ దిగివస్తున్న కృష్ణుణ్ణి చూచారు. ఆ కళ్లతోనే అటు కొండక్రింద తమ సమీపంలో వున్న నీలను చూచారు. ఆ నీల అతడు వస్తున్న కృష్ణునివంకనే చూస్తున్నది. ఆ కృష్ణుడు నడిచివస్తున్న దారివంకనే చూస్తున్నది. దాని చూపులు ప్రసరించినంతమేర ఆ గిరిమార్గం పూతమై, శ్రీకృష్ణునికి పాదములకు మెత్తనై, సుఖావహం అవుతున్నదా! అనుకున్నారు గోపికలు. శ్రీకృష్ణుడు తన చూపులను నీలమీద నేలపాలం చేసి దిగుతున్నాడు. ఆ చూపులు వేణువులై దానిలో విచిత్రమైన కదలికలను కల్గిస్తున్నాయి. అది చూచి తక్కిన యౌవనవతులైన గోపికలు అనుకున్నారు: ఈ నీల ఈ కృష్ణుణ్ణి మనకన్నా అధికంగా ప్రేమిస్తున్నది. మనమీదకన్నా కృష్ణునికి ఈ నీలమీద ఎక్కువ ప్రేమవుంది అనుకొని వారు ఈర్ష్యపడలేదు. నీలచూపే ప్రేమలో కొంతభాగమైనా తాము కృష్ణునిమీద చూపింపగల్గితే చాలుననుకున్నారు. వారి భావాలు ఇట్లా వున్నాయని అక్కడ ఎవ్వరికి తెలుసు! ఒక్క నీలమాత్రం వారిని చూసి మందస్మితం చేసింది. వారు తిరిగి దానివంక చూచి మందస్మితం చేశారు. రోహిణి నీలను చూచి "ఏమే! పిల్లా నీ పని అంతా చిరునవ్వులుగా వున్నదే" అన్నది. అన్నంతలో నీల పరిస్మితవదన అయిపోయింది. తనలో తాను ఏదో అనుకున్నది. రోహిణి నవ్వుతూ 'నీలే! లోపలనీవు ఏదో అంవగిని తిమ్ముతున్నట్లు వున్నావు" అన్నది. "తల్లీ! ఎంతమాట అన్నారు. మీరు నాకు ఆరాధ్యులు. నేను తిట్టటం ఏమి? స్వామి కొండదిగి వస్తూవుంటే, ఆయన పాదములు నొవ్వుతున్నాయేమో ననుకుంటున్నాను" అన్నది నీల. 'ఆ ఆ మాట ఏమిటో పైకి అనరాదా! పెద్దదానిని విని సంతోషిస్తాను" అన్నది రోహిణి. నీల సిగ్గుపడింది. తనలో అనుకుంటున్న మాటలు రోహిణికి మాత్రం వినిపించేటట్లుగా అన్నది.

ప్రణత దేహినాం
పాపకర్శనం
శ్రీ నికేతనం
ఫణి ఫణార్పితం
తే పదాంబుజం
కృణుకుచేషునః
కృంధి హృచ్ఛయం
ప్రణత కామదం
పద్మజార్చితం
ధరణి మండనం
ధ్యేయ మాపది
చరణ పంకజం
శంతమంచతే
రమణ! నః స్తనే
ష్వర్పయా ధిహన్ ॥

దాని సదాత్మ భావాన్ని చూచి రోహిణి ఆశ్చర్యపోయింది. 'నీలే! నీవు మా అందరిపుణ్యము మూర్తిదాల్చిన దానివి. మా తండ్రి హృదయానికి ఎక్కిన దానవు" అన్నది. వారి మాటలు ఏమో విందామని యశోద, ధర్మద వారిదగ్గరకు వచ్చారు. కాని అంతలో కృష్ణుడు క్రిందికి వచ్చివేశాడు. గోపకులు, గోపికలు అంతా

అతణ్ణి చుట్టు ముట్టారు. గోవులు చెల్లరేగి అంభారావాలు చేస్తూ అతనిదగ్గరకు వచ్చాయి. త్రొక్కిడి అయిపోతుందేమో నని గోపాలకులు భయపడుతూ ఉండగా బలరాముడు వారిని వారించాడు. శ్రీకృష్ణుడు సాదరంగా, సాకూతంగా గోవులవంక చూచాడు. మందస్మితం చేశాడు. అవి శాంతించాయి. గోపకులకు, అతని ప్రభావము అనుసంధితం కావడంలేదు. వారికి అంతా అబ్బురంగా ఉన్నది. వారిలో వృద్ధులు. మధ్యవయస్కులు. కౌర్యవిచార వేగులు. కొందరు ఉన్నారు. వారు ఇప్పుడు అతనిదగ్గరకు వచ్చారు. వారి భావాలు నవ్య వికాస వినీత సంభ్రమ స్పందనములై పొంగిపోతున్నాయి. ఆ వినీత వికాసము, ఆ విభ్రమము, ఆ సంభ్రమ స్పందనము మాటల్లో తణుకొత్తిగా కృష్ణునితో ఇట్లా అన్నారు: "కృష్ణా! గోవర్ధనోద్ధరణంచేసి నీ గోత్రం వారి నందరినీ సంరక్షించు కున్నావు. నీ యీ చేత చిత్రాతిచిత్రమై అబ్బురాన్ని కల్గిస్తున్నది. ఈ పని చెయ్యడం, ఈ భూమిలో ఇంకా ఎవ్వరికి సాధ్యం. ఇప్పుడు చూస్తేగా ఇంద్రుడు నీకు తలవంచిపోయిన జాడ కనిపిస్తున్నది. నీవు నిజంగా నందుని బిడ్డవేనా! మా యశోద గర్భమువేనా! నీవు మనుష్యులలోవాడవా; ఇంద్రులలోని వాడవా! లేక రాక్షస యక్ష భుజంగ గంధర్వ సిద్ధ విద్యాధర ప్రవరుల్లో ఒక్కడవా! మాకు తెలియచెప్పు."

కృష్ణుడు ఇట్లా అన్నాడు: 'ఇప్పుడు ఈ తొందర ఏమి వచ్చింది. నేను మీకు చుట్టమును. రండి ముందు ఇళ్ళకు పోదాము. అవి ఈ వానలకు ఏమైపోయినాయో చూసుకోవద్దా! ఇప్పుడు ఈ ప్రశ్నలేమిటి? ఈ వ్యవహారం ఏమిటి? ఈ కష్టాన్ని గడిచి తెంపడ్డాము. అదిచాలు. పదండి. ఇళ్లదగ్గర వల్లమాలిన పనులు ఉంటాయి."

ఎవరూ ఏమీ అనలేకపోయినారు. అంతా ఘోషస్థానం బయలుదేరారు. గోప్రకరాలు కృష్ణుణ్ణి అనుసరించి నడిచాయి. గోపకులు శ్రీకృష్ణుణ్ణి వెన్నంటి నడిచారు. గోపస్త్రీలు ఇం[illegible] విజేతను గూర్చి గానాలుపాడుతూ ఆవెంట నడిచారు. ఇట్లా గో[illegible] గోకులం గోకులం చేరుకుంది. ఆ తర్వాత కొన్నిరోజులు [illegible] తీరుబడిలేదు. శ్రీకృష్ణదేవుడు ఎవరిని తీరికగా ఉండనియ్యలేదు. పాడైన ఇండ్లను, పడిపోయిన ఇండ్లను, బాగు చేయించాడు. వీధులు విశాలాలు అయ్యేటట్లు చెయించాడు. తిరిగి వృత్తి స్థానాలు ఏర్పడినాయి. తిరిగి గోకులం గోసంకులమై, గోపాల బాలక సంకులమై, గోప వధూ మధుర శృంగారవిహార పునీతవర్త్మమై ఒప్పింది. నీలా సుందరీ పాదవిన్యాసకద్రుకావిన్యాసరేఖా మాధురింభావుంభిత పథమై పొదలింది. తిరిగి గోపకులు ఒక్కరోజున శ్రీకృష్ణుణ్ణి దరిచేరవచ్చారు. అప్పుడు నందుడు, కుటుంబమునకూడా ఇంటి ఇంటిదగ్గరే ఉన్నారు. ఈ పెద్దలు రాగా నందుడు వారికి ప్రత్యుద్గానముచేసి ఇంటిలోకి తెచ్చి పీటలు వేయించి



హరివంశము

మూర్ఛపెట్టాడు. వారు అందరూ వినగా కృష్ణునితో ఇట్లా అన్నారు. "కృష్ణా నువ్వు పుట్టినది మొదలు గోకులంలో అద్భుతాలు జరుగుతూ వచ్చాయి. మేము మూర్ఖులము. ఆ అద్భుతాలను చూచికూడా ప్రాకృతులమై పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ గోవర్ధనోద్ధరణం అద్భుతాలలో అద్భుతం. ఇది చూడగా నీవు ఎవరవు అన్న అనుమానం మాకు కల్గింది. నీవు ఎవరో, దేవుడవు, ఇంతవటూ చుటంమవై మాలో సంచరిస్తున్నావు—అనుకొన్నాము. అసలు నీవు ఎవ్వడవు? యశోద బిడ్డవనా! లేక కొరమాలిన గొల్లతనం మరుగున ఆత్మేచ్ఛతో విహరిస్తున్న దేవుడవా? నీ చేతలు చూస్తేనా, మూడు లోకాలను కాచుటకు సమర్థమైన శక్తిగల వాడవుపోలె కన్పిస్తున్నావు. వినా ఇక్కడ మాతో కలసి ఆవులను కాస్తూ కాలం గడుపుతున్నావు. మేమో, నీవు నందుని పట్టివని, యశోద ముద్దుమూపు పట్టివని, అనుకుంటూ ఉంటాము. యశోద చిన్న కొడుకు, చిన్ని కృష్ణుడు, ఇన్ని అద్భుతాలుగా క్రీడ సల్పుతున్నాడని అనుకుంటూ ఉంటాము. అనుకొని నిన్ను మనుష్యమాత్రునిగా చూస్తూ ఉంటాము. మేము తప్పుచేస్తున్నామా అనిపిస్తుంది. వినా నీవు మమ్మల్ని పైరణ చేస్తావనీ అనిపిస్తుంది. నీవు ఎవరైనా కానీ. ఇకమంచి భావనలో నీకు మ్రొక్కుతూ బ్రతుకుతూ ఉంటాము. మేము ఏమీ ఎరుగనివారము. గొల్లలం. మమ్ములను కాపాడవలసినవాడవు, బ్రోవవలసిన వాడవు నువ్వే."

నందునికి వారి మాటలలోని ఒద్దిక, ఒప్పు ఆశ్చర్యాన్ని కలిగించాయి. కాని ఇక్కడ ఆశ్చర్యపడవలసింది ఏమీ లేదనుకున్నాడు. లేకపోనూ లేదు అనుకొన్నాడు. ఈ కృష్ణుడు నిజంగా యశోద బిడ్డడా? గోపవృద్ధులకు కలిగిన అనుమానం నందునికీ కలుగుతున్నది. వారి మాటలు వినగా నందునికి వారి తెలివి ఎంతటిదో అర్థమైంది. కృష్ణుడు యశోదబిడ్డ కాడన్న శంక వారికి కల్గడం అతనికి తొరటను కలిగించింది; విచారాన్ని కలిగించింది. రోహిణి గంభీరయై కూర్చున్నది. యశోద ఒక్క రుక, ధర్మద ఒక్క రుక ఆశ్చర్యం చెందారు. యశోద తెల్లపోయింది. కాని అట్లా అంటారేమీ అని వారిని ప్రశ్నించలేదు. ఔను! ఇట్టి అద్భుతాలు చేసేవాడు తన కడుపున పుట్టినా, పుట్టనివాడు అవుతున్నాడు. ధర్మద యశోదవలె అమాయికి కాదు. ఆమె ఆ కృష్ణుని చూడగా. నందుని పోలికలు కాని, యశోద పోలికలు కాని అతనిలో ఎక్కడా కనిపించటం లేదు. వీరివి కాని ఎవ్వరివో పోలికలు అతనిలో కన్పిస్తున్నాయి. రోహిణీదేవిదగ్గర అతని చనువును చూడగా ఇతడు వసుదేవుని ఇంకొక సంతానమేమోనన్న అనుమానం కూడా ధర్మదకు కలిగింది. బలరామునిలో కృష్ణుని పోలికలు, కృష్ణునిలో బలరాముని పోలికలు ఉండటం ధర్మద ఈ ఊహకు బలం చిక్కినట్లయింది. ఇప్పుడు ఆవిడకు ఒక్కటే విచారం. ఈ కుఱ్ఱవాడు వసుదేవుడుగారి అబ్బాయి ఐతే నీల ఏమౌతుంది? ఇప్పుడు ఆ విచారాన్ని ధర్మద తనలోనుండి పైకి పొక్కనీయలేదు. నీలకు ఈ గోల ఏమీ పట్టలేదు. దాని కన్నులు కృష్ణునిమీద; దానిమనస్సు కృష్ణునిమీద; దాని సర్వభావము కృష్ణునిమీద. ఆ కృష్ణుడు గోపవృద్ధుల ప్రశ్నలు విని మందస్మితం చేశాడు. చేసి ఇట్లా అన్నాడు: "ఇదిగో ఇట్లా చూడండి ఇప్పుడు ఇవి అన్నీ త్రవ్వటం దేనికి? ఊరుకుంటేపోదూ? నేను మీకు బంధువునూ అనుకుంటున్నారు. ఆ బుద్ధి చాలు. ఆ తర్వాత సంగతిమీకు ఎందుకు? నేను ఉండగా మీకు ఏకీడూ రానీయను. మీకు ప్రియములు కీల్కొలుపుతూ ఉంటాను. అంతేకాని మీకు ఏమి కావాలి? కాదు! కావాలి అంటారా. అప్పుడు నేను క్రీడాలోలుడనై ఏది అపేక్షించిచేస్తూ ఉంటానో చూస్తూవుండండి. నా సంగతి క్రమంగా మీకే అర్థం అవుతుంది మీరు అనుకుంటున్నట్లు నేను దానవుణ్ణి కాను. గంధర్వుణ్ణి కాదు. యక్షుణ్ణి కాదు. దేవతనూ కాను. నేను మీకు బంధువును. ఈ విషయాన్ని గూర్చి అన్యథా చింతించకండి."

గోపవృద్ధులు చింతించలేదు. ఒక్క శ్రీకృష్ణచింతనమే వారికి యిప్పుడు చింతఅయినది. ఆకృష్ణుడు ఏమాటాపోక్కడు. పొంకంగా మాట్లాడతాడు. ఎదుటివారికి మాట్లాడేందుకు ఏమీ మిగల్చడు. వారు కదిలి వెళ్ళిపోయినారు. తర్వాత ఎవరి పనులమీద వారు వెళ్ళిపోయినారు. నందుడు ఊరిలోనికి వెళ్ళినాడు. రామకృష్ణులు ఆవులకు వెళ్ళినారు. ఆడవాళ్ళు ఇంట్లో పనులు చేసుకొంటున్నారు.

కుంభుడు ఒక్క ముహూర్తం కూర్చున్నచోటునుంచి కదలలేదు. అతనికి ఏమీ తోచటంలేదు. బృందావనం వచ్చినపని అయిపోయింది. కాని తనపని ఏమీ కాలేదు. నందునితో మాట్లాడదాము అనుకుంటాడు కాని మాట్లాడితే ఏమౌతుందీ అనుకుంటాడు. నందుడు మాట ఇవ్వనే ఇచ్చినాడు. రోహిణీ అమ్మవారుకూడా మాటఇచ్చింది. కృష్ణుడు కూడా మాటయిచ్చినట్లే. ఐతే ఉత్సవంతొందరలో ముందు, తిరిగి ఆతర్వాత ఇంతవరకు, ఎవ్వరూ ఆవిషయమై ఎత్తలేదు. తాను ఎత్తితే! మర్యాదకాదేమో అనుకొన్నాడు కుంభుడు. అంతలో ధర్మద అక్కడకు వచ్చింది.

"స్వామీ!"

"ధర్మదా!"

"మీరు ఏమనుకుంటున్నారు?"

"ఏమీ అనుకోవడంలేదు."

"ఆ సంగతి కాదు."

"కాదు! ఆ సంగతి కాదు."

"యశోదమ్మగారి అబ్బాయిసంగతి."

"ఔను! అదే"

"అతడు యశోదబిడ్డయేనా?"

"ఎవరు చెప్పగలరు?"

"నీలసంగతి ఏమౌతుందంటారు?"

"ఏమీ అవదు."

ధర్మదకండ్లలో నీళ్ళుతిరిగాయి. ఆమె కంఠం గద్గదంవౌతున్నది. "స్వామీ! నాకు ఈ అనుమానం ఉన్నది. కృష్ణయ్య నందుని సంతానముకాదు. వసుదేవునిగారి సంతానం. వారు మనపిల్లను చేసుకుంటారా?" అన్నది.

"మన నీల వీర్యశుల్క" అన్నాడు కుంభుడు. "ఔను, ఔను" అన్నది ధర్మద.

ఆ దంపతులకు ఈ సంభాషణలో రోహిణి వచ్చినజాడ పట్టలేదు ఆమె వారి సంభాషణను విన్నది. ఆమెకు దుఃఖంకాని దుఃఖం కల్గింది. కృష్ణయ్య మిథిల వృత్తాంతం మరచిపోయినాడా? అనడానికి వీలులేదు. ఆ కృష్ణయ్య ఏదీ మరచిపోడు. అయితే ఈ ఆలస్యం ఎందుకుచేస్తున్నాడు? ఆమెకు అర్థంకాలేదు. ఇప్పుడు ఈ దంపతులను ఓదార్చక తప్పదు. ఆమె వారిదగ్గరకు వచ్చింది. కుంభుని వంక చూచింది. ధర్మదవంక చూచింది. ఆ ధర్మద చీరకొంగుతో కళ్ళనీళ్ళు తుడుచుకుంటున్నది. ఆ కుంభుడు ధైర్యంచెడిన జీవిని పోలి కూర్చున్నాడు. రోహిణిని చూడగానే ధర్మద "తల్లీ! అంత భారమూ మీమీద పెట్టినాము. నాతల్లిని నీట ముంచినా, పాల ముంచినా ఆ భారమంతా మీది" అన్నది. "ధర్మదా! నీవు గోలవు కాకువే! ఇప్పుడు ఏమి వచ్చింది? నీలకేమి? బంగారుతల్లి. మా తండ్రి దాన్ని తలమీద పెట్టుకుంటాడు" అన్నది రోహిణి. "అదే మేము కోరుకుంటున్నదికూడా! తల్లీ! కాని మేము వచ్చినపని ఇంకా అట్లాగేవుంది" అన్నాడు కుంభుడు. "ఆ పనులన్నీ కృష్ణయ్య చూచుకుంటాడు. అయినా ఒకసారి నందయ్యతో మాట్లాడుదాము" అన్నది రోహిణి.

నందుడితో మాట్లాడినందువల్ల ఏమీ తేలలేదు. ఆసాయంత్రం కుంభుడు నందునితో మిథిలావృత్తాంతాన్ని గూర్చి కదిపినాడు. కాని నందుడు ఏమిచేస్తాడు? అసహాయస్థితినే ప్రదర్శించాడు. "కుంభా! నీకు ఒక్క రహస్యం చెబుతాను. నాకు నీకన్న కూర్చినవారు లేరు. కృష్ణయ్య నా కుమారుడుకాదు. నేను పెంచాను. యశోద పెంచింది. రోహిణీతల్లి శిక్షించింది. శ్రీకృష్ణుడు వాసుదేవుడు. ఈ సంగతి ముందు తెలుసుకో" అన్నాడు. అని అతిదీనంగా విలపించాడు. "కుంభా! శకటదర్శనంసంగతి నీకు చెప్పాను. అప్పటిదాకా నేను చిన్నికృష్ణయ్య నా పుత్రుడే అనుకుంటూవచ్చాను. కాదు అని నారదులవారు చెప్పేదాకా నాకు తెలియదు. ఇంతవరకు ఔరసుడు అనుకొన్నవాడు, అద్భుతశిశువు, ఔరసుడు కాడని తెలియగా, నేను ఎంత దుఃఖించాను! ఎంతగా లోపల కుమిలిపోయాను. నా ప్రేమ అంతా కృష్ణునిమీదనే చూపిస్తున్నాను. అతడు కాక నాకు గతి ఎవ్వరు? అతడే నా బిడ్డ అట్లాగే అతణ్ణి ఆరాధించుకుంటున్నాను."

కుంభునికి అతణ్ణి ఎట్లా ఓదార్చాలో తెలియలేదు. ఏమి చేయాలో తెలియలేదు ఏమి అనాలో తెలియలేదు. నందుడే మళ్ళీ అన్నాడు: "కుంభా! యశోద వట్టి అమాయకురాలు. దానికి ఈ సంగతి ఇంకా తెలియదు. తెలిస్తే ఏమౌతుందోనని నేను హడలిపోతూ ఉంటాను. అన్నింటికీ కృష్ణయ్యే ఉన్నాడు అనుకుంటూ ఉంటాను. సరే! నా సొదతో ఏమి? నిన్ను విసిగిస్తున్నాను. ఇప్పుడు ఏమంటావు?"

"ఏమీ అనడంలేదు" అన్నాడు కుంభుడు.

"కుంభా! కుంభా! నేను ఇక్కడ ఎవరిని? కృష్ణయ్య అన్నింటికీ కర్త. మిథిలలో పనినిగూర్చి ఎప్పుడు పూనిక వహిస్తాడో, నేను ఎట్లా చెప్పగలను? అతని సంగతి ఎరుకే అయిందికదా! ఒకరు చెబితే వింటాడా? ఎప్పుడు దేనికి సమయం అనుకున్నాడో, అప్పుడు దానిని చేస్తాడు. అట్లా కాదు, ఇట్లా, అని చెప్పడానికి మనం ఎవరం?"

"ఔను! మనం ఎవరము?" అన్నాడు కుంభుడు. నీలకు నీళ్ళ గోల పట్టలేదు. దానిసంగతి ఏమో దానిదిగా ఉన్నది. గోవర్ధనగిరి ఉద్ధరణమునాటినుండి తన వయస్సులోని గోపికలతో దానికి సహవాసము అధికమైంది. దానికన్న పెద్దలైన గోపికలుకూడా దానిని మన్నిస్తున్నారు. అది అందరికీ కృష్ణప్రియ. దానియందు వారు కృష్ణునియందువలె అక్లిష్టమైన ప్రేమను, మధురమైన ప్రేమను, ఆదరాన్ని చూపిస్తున్నారు. అది అందరితో కలిసి యమునకుపోతుంది. నీళ్లు తెస్తుంది. ఆడుకుంటుంది. కృష్ణుణ్ని గూర్చి పాడుకుంటుంది. దానిజీవితం అంతటా శ్రీకృష్ణ సంస్మరణంగా సాగిపోతున్నది. యమునకుపోతే ఆ యమున నల్లనితనాన్ని చూచి, స్వామి శరీర వర్ణాన్ని దొంగిలించినదానవు, నాకు అందులో కొంచెం అప్పు పెట్టరాదా అని అడుగుతుంది. కాళిందీప్రవాహం దగ్గరకుపోయి, ఓ ప్రవాహమా! నీవు నాకంటె ధన్యురాలవు. స్వామి ఉదకక్రీడలకు నీవు స్థానమవు అయినావు అంటుంది. మానకోమలములైన నెమళ్లు కన్పించగా, నాయందు స్వామివలె మీరుకూడా మౌనంవహించి, నెమలి ఈకలు రాంద్రముగా నన్ను చెందిస్తున్నారేమి? అని మందలిస్తుంది. క్రౌంచపక్షు వాలు కనుపించగా మీవలె స్వామితో కలసి నేను ఎప్పుడు ఈ యమునకు జఘనములైన ఇసుకతిన్నెలలో తిరుగుతాను అని ప్రశ్నిస్తుంది. దాని ఈ తదాత్మ్యప్రేమను చూచి గోపికలు ప్రేయోవ్యాపారంలో క్రొత్తపాఠములు నేర్చుకొంటున్నారు కృష్ణునియందు తగిలిన హృదయాలతో తాముకూడా వెతచెందుతున్నారు.

శ్రీకృష్ణుడు పూర్వంలాగా ఇప్పుడు నీలవంక చూడడంలేదు. గోపికలను పలకరించడంలేదు. అనంత సత్వోచితములైన వ్యాపారములతో బృందావనమంతటా విశృంఖలలీలగా విహరిస్తున్నాడు. ఒకసారి వృషభాలకు పోరాటము పెట్టి చూస్తూ కూర్చుంటాడు. ఇంకోసారి లావరులైన గొల్లలను బాహుయుద్ధములలో ఓడించి వారిని సంగడముతో కొందలపడుతూ ఉంటాడు. అడవులకు పోయినప్పుడు పులులను సింహములను ఇతరములైన ఉగ్రమృగాలను వెంట తంటె వాటిని గారియపెడతాడు. పరచుట, దాటుట, పట్టుట, తిరుచుట మొదలైన ఆటలలో అత్యాశ్చర్యకరములగు పనులుచేసి, ప్రాకృతులైన గోపకులను అద్భుతరసంలో ఓలలాడిస్తూ వుంటాడు. ప్రాయము, లావు, ఒప్పిదము, ఉక్కివము, విక్రమము, ఒకదానికొకడు అనుగుణంగా తన యందు రూపించి, ఇతరులకు అనుగమించరాని పద్ధతిని చూపించి, తాను పెక్కు మిగులతూ ఉంటాడు.

(42-వ పేజీ చూడండి)

రాస

అంగనా మంగనా
మాధవం మాధవ
ఇత్థమా కల్పితే
సంజగే వేణునా

శ్రీకృష్ణుని జగద్గురుత్వ పాదారవిందాలకు అంకితమైన వివిధ నాట్య విశేషాలలో "రాసలీల" అత్యంత మనోహరమైనది. వసంత ఋతువులో, బృందావనంలో, పురోపాంతంలో, యమునా తటాన, తమాల వృక్షచ్ఛాయలలో, పికాలాపాలు, గోపికాలాపాలు శ్రుతి పర్వంగా మేళవిస్తున్న మధుర సమయంలో, రాసలీలాలోలుడైన బాలగోపాలుని మూర్తి కంటె దర్శనీయమైనది మరొకటుండదు.

శ్రీకృష్ణుని బాల్యమంతా బృందావనంలో గడిచింది. చల్లని పిల్లనగ్రోవి పిలుపులు వినబడగానే, విరహోత్కంఠలైన వ్రజ భామినులు ఇళ్ళు వాకిళ్ళు వదిలి యమునా తీరానికి పరుగెత్తేవారు. మురళీరవం వినిపించిన చోటల్లా కృష్ణుని కోసం వెదికేవారు. పొదరింటినుంచి పొదరింటికి దాటుతూ కృష్ణుడు వారిని గికురించేవాడు.

చివరికి కృష్ణుడు హఠాత్తుగా వారి ఎదుట సాక్షాత్కరించేవాడు. "చిరుగాలికి యమునానదీజలాలు అలలు అలలుగా నాట్యం చేస్తున్నాయి. ఆ అలలపైన చంద్రకిరణాలు నాట్యం చేస్తున్నాయి. లలిత లవంగలతా నికుంజాలు ఏదో మహా పారవశ్యంతో తలలూపుతున్నాయి. జగమంతా నాట్యోన్మత్తమై ఉన్నది. ఈ దృశ్యం చూపించటానికే మిమ్మల్ని పిలిచాను" అని గోపవధూటులతో చాటూక్తులు పలికేవాడు కృష్ణుడు.

అప్పుడు ఆ జగన్నాట్య సంరంభానికి ప్రతిగా గోపుల స్త్రీల నృత్యం ఆరంభమయ్యేది. పరమాత్ముని పరివేష్టించి, మండలాకారంగా తిరిగేవారు. ఈ హల్లీసక నర్తనానికి శ్రీకృష్ణుని మురళీరవం జోడించేవారు. అంగనకు అంగనకు మధ్య మాధవుడు, మాధవునికి మాధవునికి మధ్య అంగన, నిలిచి నాట్యం చేసేవారు. ఈ నాట్యాన్నే రాసలీల అంటారు.

ప్రతి వసంతఋతువులోనూ భారత దేశపు నలుదిక్కులనుండి యాత్రికులు బృందావనం వెడతారు. అక్కడ కృష్ణ ధ్యాన పరవశులైన భక్తులకు, దుఃఖాపనోది, రాసక్రీడావినోదియైన మాధవుని మనోజ్ఞ రూపము అంతర్దృష్టి గోచరమవుతుందని చెబుతారు.

జన్మాష్టమి రోజున, హోళీ కేళీ పర్వసమయంలోను మధురలో శ్రీకృష్ణాలయ ప్రాంగణంలో "రాసలీల" ఏర్పాటు చేస్తారు. ఇది ప్రతిఏడూ జరిగే ఉత్సవం. ఈ ఉత్సవాలకు వేలాది మంది యాత్రికులు, పరిసర ప్రజలు హాజరవుతారు. అసలు కృష్ణభక్తి మతం మధురలోనే ఉద్భవించింది. రాధామాధవ భక్తులు భారతవర్షపు మూల మూలలా పర్యటించి కృష్ణమతం ప్రచారం చేశారు. క్రీ.శ. పదవ శతాబ్దంనుంచి కృష్ణనామం బాగా వ్యాప్తిలోకి వచ్చింది. పదకొండవ శతాబ్దానికల్లా కృష్ణభక్తి ప్రబలమతంగా స్థిరపడి మధురనుంచి విస్తరించ నారంభించింది.

కృష్ణభక్తి ప్రచారానికి ఎక్కువ దోహదం చేసిన కవి జయదేవుడు. ఈయన గీతగోవిందకావ్యం రాధామాధవ ప్రణయగాథకు ఆధ్యాత్మిక వ్యాఖ్యానంలాంటిది. ఇంకా



లీల

ి మంతరే మాధవో
ం చాంతరే కాంగనా
ండలే మధ్యగో
దేవకీ నందనః



విద్యాపతి, చండీదాసు, మీరాబాయి మొదలైన వారెందరో భక్తితన్మయులై శ్రీకృష్ణుని లీలలు గానం చేశారు.

మీరాబాయి రాచపుట్టుక పుట్టినా, కృష్ణభక్తికై సర్వస్వమూ త్యజించింది. కృష్ణుని ఆలయం, కృష్ణుని విగ్రహం కనిపించినచోటల్లా ఆగి మధురగీతాలల్లుతూ, నాట్యం చేసేది. ఇతర కవుల గీతాలలో కనిపించే లౌకిక శృంగారచ్ఛాయలు ఈమె కవిత్వంలో ఎక్కడా కనిపించవు. విశుద్ధమైన భక్తిభావమే మీరా గీతాలకు ప్రాతిపదిక. రాజపుత్రస్థానానికి చెందిన ఈమె అక్బరు చక్రవర్తి కాలంలో జీవించిన మహాభక్తురాలు. కృష్ణమతాన్ని ఉత్తర హిందూస్థానమంతటా ప్రచారం చేసింది. ఈ ప్రచారానికి ఆమె గీతాలే సాధనాలు.

1729 లో మణిపూర్ పాలకుడైన చినతౌఖంబా అనే రాజుకు (ఇతనినే భాగ్యచంద్రుడని, జైసింగ్ అనీ, కార్తమహారాజ్ అని పిలుస్తారు.) కృష్ణభగవానుడు స్వప్నదర్శనమిచ్చి, రాజోద్యానవనంలో ఉన్న ఒకానొక వృక్షమూలం త్రవ్వించి అక్కడ నిక్షిప్తమై ఉన్న తన విగ్రహం వెలుపలికి తీయించవలసిందని ఆదేశించినట్లు అనూచానంగా ఒక కథ వినవస్తున్నది. ఏటేటా రాసక్రీడోత్సవం కూడా జరిపించవలసిందని భగవంతుడు ఆజ్ఞాపించాడట. అప్పుడు కార్తమహారాజా కృష్ణవిగ్రహాన్ని త్రవ్వి తీయించాడని, మణిపూర్‌లో నేటికీ ప్రసిద్ధమైన గోవింద ఆలయాన్ని ఆయనే నిర్మించాడని చెబుతారు. ఈ దేవాలయం బహిఃప్రాంగణంలో ఈనాటికీ ప్రతి సంవత్సరమూ రాసలీలనృత్యాలు జరుగుతున్నాయి.

రాసలీలలో కొన్ని నృత్యభేదాలున్నాయి. ఒకే నర్తకుడు చేసే నృత్యం ఒకరకం. రాధ, కృష్ణుడు, సఖీజనం చేసే బృందనృత్యాలు. ముఖ్యంగా రాసనృత్యాలు నాలుగు విధాలైనవి ఉన్నాయి. వీటిని మహారాస, కుంజరాస, నృత్తరాస, వసంతరాస నాట్యాలంటారు.

ఈశాన్య భారతంలోని మణిపుర ప్రజలు వైష్ణవ మతస్థులు. ప్రతి పల్లెటూరిలోను వేణుగోపాలస్వామి ఆలయం ఒకటి ఉంటుంది. ఆలయానికి అనుకుని విధిగా నర్తనశాల ఒకటి ఉంటుంది. ప్రతి ఏడూ రాసపూర్ణిమ, లక్ష్మీపూర్ణిమ రోజుల్లో మణిపురి శైలిలో రాసలీల జరుగుతుంది.

ఆలయం ఎదురుగా ఈ ఉత్సవంకోసం ప్రత్యేకంగా ఒక పెద్ద మండపం నిర్మిస్తారు. పుష్పమాలికలతో, పత్రతోరణాలతో ఆ మండపాన్ని శోభాయమానంగా అలంకరిస్తారు. కదళీతరువులు చుట్టూరా పాతి బృందావన మనోహర దృశ్యాన్ని ప్రతికల్పన చేస్తారు.

సాధారణంగా అవివాహితలైన కన్యలు రాసలీలలో పాల్గొంటారు. అందరిలోకీ అందమైన అమ్మాయి కృష్ణుడి వేషం వేస్తుంది. గోపికా వేషాలు వేసే రమణీమణులు రంగురంగుల దుస్తులతో హుందాగా తయారవుతారు. సాయంత్రం భోజనాలు అవీ అయ్యాక, తీరుబడిగా రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో "రాసలీ" నృత్య నాటకం ప్రారంభం చేస్తారు, ఇక తెల్లవారూ నాటకం సాగుతుంది. చుట్టు

జ్ఞాపకాలు

(27-వ పేజీ తరువాయి)

జీవితసత్యం అప్పుడు అనివార్యంగా నిరూపితం అయ్యిందనిపిస్తుంది నాకు.

ఆ సంవత్సరం ఆఖరు సారిగా చూసిన మారీ మొహం ఇప్పటికీ అలాగే నా కళ్లలో వుంది. నా పరీక్షలై పోయాయి కాని తన కింకా అవుతున్నాయి. ఆ సాయంత్రమే నా ప్రయాణం పూరికి. అందువల్ల ఆవుదయం షాపింగ్‌కు బయలేరాను. మారీ పరీక్ష వ్రాసి యింటికి వెళ్లి పోయేలోగా తచ్చేయాలనే వుద్దేశంతో. కాని బజారుకి వెళ్తే అనుకున్న టైముకి తిరిగి రావడం కష్టం. అందులోనూ ఆవాళ్లం. షాపులో నే ఒంటి గంట అయింది. అవసరానికి టాక్సీ కూడా దొరకలేదు. మారీ అప్పుడే యింటికి వెళ్లి వుండకూడదని మనస్సులో ప్రార్థించుకుంటూ, ఎట్లాగో అవస్థపడి కాలేజీ చేరుకున్నాను. నా అదృష్టం! అదే ఆఖరు పరీక్ష కావడం వల్ల ఊర్మిళా, వసంతా తనూ కలిసి కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. నేను కూడా వాళ్లతో కబుర్లు చెపుతూ ఎంతో సేపు అక్కడే కూర్చుండిపోయాను. చివరికి బరువైన మనస్సుతో తన దగ్గర సెలవు తీసుకున్నాను. ఆతర్వాత ఎప్పుడూ ఆ మొహం నా కళ్లల్లో మెదిలేది. ఇన్నాళ్లకి మళ్ళీ తనని కలుసుకున్నాను. కాని మొహం ఏమీ మారలేదు. నాకు తను అప్పటి మారీయే.

* * *

ఇంతలో పాపమాటలని యిద్దరం మా స్వాప్నజగత్తునుంచి వూడిపడ్డాం. ఆపాపవి అన్నీ మారీ పోలికలే. ఆకళ్ళల్లో అదే తియ్యదనం, అదే చిలిపితనం. ఎవ్వరినైనా యిట్టే ఆకర్షించగల శక్తి. ఇంతలో చీకటి పడిందని యిద్దరం లేచాం. మాయింటికొకసారి రమ్మని, ఎడ్రస్సు యిచ్చి ఎంతో ప్రేమతో పిలిచింది మారీ. తప్పకుండా వస్తానని మాటిచ్చాను. ఏ బరువూ బాధలూ లేని ఆలేత వయస్సులో చిగురించిన మా స్నేహలత. యిన్నేళ్ళ తర్వాతనైనా ఎంతటి మధురానుభూతి కల్పించింది! మేం యిద్దరం ఆ సంగతులన్నీ జ్ఞాపకం చేసికొని, చిన్న పిల్లలమైయ్యాం ఆ కాస్సేపూ. అన్నిటికి సాటియైనది యింకేదీ లేదనుకుంటూ నేను యింటికి బయల్దేరాను. ★

రాసలీల

పక్కల ఊళ్ళనుంచి తండోపతండాలుగా తిరణాల జనం వచ్చి ఈ నాటకం చూసి ఆనందిస్తారు.

ఈ పవిత్ర నాటకంలో పాల్గొనే నర్తక గణులకు ఒక విచిత్ర విశ్వాసం ఉంది: రాసలీల ప్రదర్శనం జరిగేటప్పుడు శ్రీకృష్ణ భగవానుడే స్వయంగా వచ్చి కొన్ని సహస్రాబ్దాల క్రితం ఎన్నడో తాను జరిపిన నృత్యకేళిలో భక్తులతో కలిసి పాల్గొంటాడని వీరు నమ్ముతారు. ★

—శ్యామసుందర చౌధురీ.



జీవనగంగ

పురాణం సూర్యప్రకాశరావు

(గతసంచిక తరువాయి)

"నచ్చి చెడి పాసయ్యాను. ఒక సారి తప్పి"

'ఆ! దాని దేముంది మొత్తానికి ప్యాసయ్యావా లేదా! అని కావల్సింది" అన్నాడు లక్ష్మణరావు.

"ఇక కాలేజీ చదువులు చదవాలని లేదు కాని హిందీ చదవాలని ఉంది" అంది రాధ.

"మురళీబాబు హిందీలో చాలా పరీక్షలు పాసయ్యాడు. కావలిస్తే అతని దగ్గర చదువుకో." రాధ సిగ్గుపడింది.

లక్ష్మణరావు గ్రహించి "ఇదిగో అమ్మాయీ ఈ పద్ధతులు నాకు నచ్చవు చదువుకి సిగ్గు అంటే ఏమీ అనుకో. అన్ని వేళలా అయితే అనర్థానికి దారితీస్తుంది. స్కూలుకి వెళ్ళి చదువుకోలా. అలాగే"

'అలాగే చదువుకుంటాను' అన్నది రాధ.

'ఇంకేం చదువులు నాయనా. ఈ చదువు చాలదూ. చదివి ఊళ్ళేలాలా, ఉద్యోగాలు చెయ్యాలా' అన్నారు లక్ష్మమ్మగారు జోక్యం చేసుకుంటూను.

"అవసరమైతే ఊళ్ళు ఏలాలి. ఉద్యోగాలూ చెయ్యాలి. ఏం తప్పా!" అందిరాధ కోపంగా.

'మా మరదలు ఈ తరం పిల్ల నుగుండీ. మీరా విషయం మర్చిపోతున్నారు.' అన్నాడు లక్ష్మణరావు మరదలుకి మద్దతు ఇస్తూ.

"ఎంతరాలు నాయనా. మా కాలంలో ఆడపిల్లలు ఇలా బైటికి వచ్చేవారా! పరాయివాళ్ళ ముందు నిలబడటం అంటే దడ్చిపోయే వాళ్ళం. ఇప్పుడవన్నీ పోయాయి, అంతా సంకరం అయిపోయింది. ఏం చదువులో కాని ఒక్క పద్యంరాదు. ఒక శ్లోకం రాదు. ఒక్క భాష సరిగా వచ్చుంటావా!" అన్నారు లక్ష్మమ్మగారు వాదించే ధోరణిలో.

లక్ష్మణరావు ముక్కు నలుపుకుంటూ "మీరన్నది పూర్తిగా కొట్టెయ్యటానికి వీల్లేదు అందులో కొంతనిజం ఉంది" అన్నాడు మధ్యమధ్యని రాధవైపు చూస్తూను.

రాధదృష్టి పేపరుమీద వుంది.

ఈ సమర్థనతో ఆమె ముఖం ఎత్తి "ఏమిటో ఆ నిజం?" అంది.

రామచంద్రం ఆఫీసు వేళ కావస్తున్నా అన్నం మీంచి ధ్యాస తప్పించి ఈ కబుర్లు ఉత్సాహంగా వింటున్నాడు.

మురళీబాబు పిల్లల్ని పంపించేసి లక్ష్మణరావు గొంతువిని వంటింట్లోకి వచ్చి 'పేపరు విశేషాలేమిటండీ' అని అడగబోయి లక్ష్మణరావు ఏదో చెప్పటానికి ఉద్యుక్తుడౌతున్నాడని గ్రహించి మెదలకుండా నిష్క్రమించబోతుంటే రామచంద్రం చూసి 'మురళీ బాబుగారూ. ఫర్వాలేదు కూర్చోండి' అన్నాడు.

లక్ష్మణరావు చెప్పబోతున్న విషయం ఆపి వెనక్కి తిరిగి "రావోయ్ ఇక్కడ మా అత్తగారు ఒక ఆరోపణచేశారు దానిపరించి నావైపునించి కొంతసమర్థన వచ్చింది రాధమ్మకి నేను సమాధానం చెప్పాల్సి ఉంది. రా. రా." అంటూ ఆహ్వానించాడు.

'స్నానం చెయ్యాలి' అంటూ మురళీబాబు జారుకోవటంతో విషయం తప్పిపోతుందేమో అన్నట్టుగా రాధ మళ్ళీ రెట్టించింది.

రామచంద్రం నోరు తెరచి చూస్తుంటే 'ఏమిటోయ్ బావా నన్ను ఊపిరాడనివ్వవు. తీరా కంచందగ్గరకొస్తే పూటలు కూచుంటావు' అంటూ హెచ్చరించారు, లక్ష్మమ్మగారు.

"మీ అమ్మగారు ఇప్పటివాళ్ళ భాషా పరిజ్ఞానంగురించి చేసిన విమర్శ ఒప్పుకోటానికి బాధాకరమైందయినా అది నిజం. ఒప్పుకుని తీరాల్సిందే. ఈ భాషాసమస్య రాను రాను దేశంలో ఒక పెద్ద క్లిష్ట సమస్యగా పరిణమిస్తోంది. విభిన్న భాషలవారు ఎంత కలిసి మెలిసి ఉన్నా ఎవరి భాషలపట్ల వారికి అభిమానం ఉంటుంది. అయితే అవి సాధికారభాషలు కావు. ప్రభుత్వం ఒక భాషని గుర్తించి అంతవరకూ, ఆ భాషకి రాష్ట్రవ్యవహారాలలో తగిన ప్రాముఖ్యత లేని పక్షంలో అది కేవలం అనధికారంగానూ, నాలుగుగోడలమధ్యనూ మాత్రమే ఉండిపోయే ప్రమాదం ఉంది అలా ప్రభుత్వం ఎవరిభాషలలో వారు వారివారి వ్యవహారాలు నడుపుకోవటం అవసరం అన్నది ఒక అంశంగా. భాషారాష్ట్రాల ఉద్యమం వచ్చింది. అయితే అంతమాత్రాన ఈ భాషా సమస్య పరిష్కారం కాలేదు అన్ని రాష్ట్ర భాషలకీ మూలం గనుక సంస్కృతం విధిగా నేర్చుకోవాల' అది నిర్ణయం చెయ్యటం జరిగింది. జాతీయభాషగా జనాభాలో ఎక్కువమంది హిందీవచ్చినవారు గనుక, అది జాతీయభాష కావటం సులువు గనుక హిందీని ఇప్పట్నుంచీ విద్యార్థులు నేర్చుకోవటం అవసరమని అది పాఠశాలలో నేర్పుతున్నారు మొత్తం దేశాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ భాష నేర్చుకోవాలని వారంటారు. భౌతికశాస్త్ర పరిజ్ఞానానికి ఇంగ్లీషు భాషాయికి మనదేశంలో ఏ ఇతరభాషా అభివృద్ధి చెందలేదు. గనుక ఆ భాష మనదేశం నించి పోవటానికి లేదని ఒకవర్గం అభిప్రాయం. మన పిల్లలు ఆ భాషని కూడా నేర్చుకుంటున్నారు. అంటే ఇంచుమించు ప్రతివిద్యార్థి నాలుగు భాషలు నేర్చుకోవాలని మన విద్యాధికారులు అభిప్రాయపడుతున్నారన్నమాట. ఒక భాష నేర్చుకోవటము అంటే నా ఉద్దేశ్యము ఆ భాషలో నాధికారి అయివుండాలి అని. అతను ఆ భాషకు సంబంధించిన అన్ని రహస్యములు, విజ్ఞానము తెలుసుకుని ఉండాలని. ఈ దృష్ట్యా చూసినట్లయితే ఒక్క విద్యార్థి ఒక భాషకంటె మించి నేర్చుకోవటం దుర్లభం. అయితే కొంతమంది మేధావులు అనేక భాషలు నేర్చుకొని కేవలం వ్యావహారిక భాష కే కాకుండా వాటిల్లో పాండిత్యం కూడా సంపాదించినవారున్నారు. అయితే అలాంటివారు అరుదు. అరుదైన విషయం ఆధారం చేసుకుని సిద్ధాంతీకరించటానికి వీలు లేదు. ఇది సార్వజనీనమైన సమస్య. మన నాయకులు ఒక విద్యార్థి కనీసం నాలుగయిదు భాషలయినా నేర్చుకోవాలి అంటున్నారంటే వారి దృష్టిలో ఆ నేర్చుకోవటమన్నది కేవలం భాషా పరిచయమే కలిగించటం అనుకుంటాను. ఆ దృష్టితో ఇవ్వాళ విద్యాభ్యాసం జరుగుతూంది.

జీవనగంగ

అంగుకి నే ఎక్కువ మందిలో భాషాజ్ఞానం మందగించి పోయింది. కొందరికి మాతృభాషకి కూడా అదేగతి పట్టింది. నాకుటుకు నేను ఒక తెలుగు పద్యం తప్పులేకుండా చదవలేను. ఇది బాధాకరమైన విషయమే అనుకుంటాను. ఏ భాష కాభాష వృద్ధిచెందితే గాని మొత్తం దేశం సాంస్కృతికంగా వృద్ధిచెందటం కష్టం." — పి 'ఒక గోష్ఠి కొచ్చిన మంచినీళ్లు తెచ్చిపెట్టరా' అన్నారు లక్ష్మణరావు. నుదుటి చెమట వత్తుకుంటూను.

తన్ని ఇంతగా సన్మానించిన అలుడిమీద

లక్ష్మమ్మగారికి అభిమానం పుట్టుకొచ్చింది కొంగొలు. -వితే స్వయంగా గ్లాసుతో నీళ్ళు తెచ్చి ఇచ్చింది

రాధ మాట్లాడటానికి వ్యవధి తీసుకుంది. రామచంద్రం గబగబా అన్నం కుక్కుకుంటున్నాడు. మల్లిబాబు బయటినుంచి ఈ వాదనంతా వింటూనే ఉన్నాడు. గోపి మాస్టారు వరండాలోనుంచి తప్పుకుంటే సుద్దముక్క తీసుకుని నల్ల బల్ల మీద బొమ్మ గీయవచ్చని ఎదురుచూస్తున్నాడు.

"నీ వాదన ఆలోచించాల్సిందే. ఆలోచిస్తాను" అంది రాధ.

14

అప్పుడే చదువుకుంటున్న పుస్తకాలు సర్దుకుంటున్న మల్లిబాబుతో "రేపట్నించి మీకు మరో శిష్యురాలు" అన్నాడు లక్ష్మణరావు.

మల్లిబాబు ప్రశ్నార్థకంగా చూస్తుంటే "మా మరదలు స్కూల్ ఫైనల్ పాసయింది. హిందీ చదువుకోవాలనుకుంటోంది" అన్నాడు లక్ష్మణరావు.

"అలాగే చెబుతాను."

"ఫీజు ఏమాత్రం పుచ్చుకుంటారు."

"మీరు వేళాకోళంగా అంటున్నారనుకుంటా."

"లేదు. లేదు. నిజంగానే. రేపట్నించి మొదలు..." అని వెళ్ళబోతూ ఆగి "ఎవాళ సాయంత్రం పెందరాళే రండి. బీచికి పోదాం" అన్నాడు లక్ష్మణరావు

రాధ తలుపుచాటున నిలబడి వింటూనే ఉంది. 'ఉత్తరమండీ' అన్న పోస్టువాడి గొంతు విని రాధ బయటికి రాబోయింది. మల్లిబాబు ఉత్తరం అందుకుని 'రామచంద్రం గారూ' అని పిలవబోయి ఎదురుగా వెనక్కి తిరిగి పోబోతున్న రాధ నుద్దేశించి 'ఈ ఉత్తరం తీసుకోండి' అన్నాడు.


రాధ అందుకుని లోపలికి వచ్చి కవరు చింపింది. దస్తూరీ అన్నయ్యదని చూడగానే గ్రహించింది.

అమ్మా,

ఈపాటికి ఒక కొత్త రకం పద్ధతికి మీరు అలవాటుపడుంటారనుకుంటాను. బోసులో ఉన్నట్టుగా వుంచుకుంటాను నీకు. చిన్నపిల్లలు బడిలో కూర్చున్నప్పుడు ఇలాగే బాధపడతారు. అయినా ఓపికపట్టు. జీతమునే పాఠాలలో ప్రవేశించారు. అవి రాబు జాగ్రత్తగా దిద్దుకోండి. శ్రద్ధగా చదువుకోండి. నీ అలుడు నీ అధ్యాపకుడు. మిగతా వాళ్ళంతా నీ సహాధ్యాయులు. అక్కడ సౌశీల్య బాగుపు, జాగ్రత్త, ఒబ్బిడి, ప్రేమ, పరిశుభ్రత, సహనం, సమానత్వం ఇవి జాగ్రత్తగా నేర్చుకోండి. అనునిత్యం నువ్వు జ్ఞాపకానికి వస్తూ వుంటావు. సుభద్రమ్మ నీకు నమస్కారాలు అందజేయమన్నది. అందరినీ అడిగానని చెప్పు. మళ్ళీ మరో ఉత్తరం రాస్తాను.

నీ

మధుసూదనం.



ఇంతే ఉత్తరం. ఆ ఉత్తరం లక్ష్మణరావు చూపించింది అతను నవ్వుకున్నాడు. అమ్మకి చూపించింది. ఆవిడ కళ్ళు పెద్దవి చేసుకుని 'ఏదీకాడు వెధవరాతలు. అసలు పిల్లలు ఎలా ఉన్నారో ఒక్క ముక్క రాశాడు కాదు. ఈ తరాలు పెద్దవాళ్ళకి ఎలా రాయాలో కూడా తెలియదు" అంటూ ముఖం చిట్లించుకున్నారు. ఆవిడ చేతిలోంచి ఉత్తరం లాక్కుని రామచంద్రం చదవసాగాడు.

"అరె! మటుకున్నావా? అడిగితే ఇవ్వనా—? రాధ—రాధ..." అంటూ బావి దగ్గరకు వెళ్ళిపోయింది.

"ఇన్ని మార్లు స్నానం చేస్తే జలుబు చేస్తుందండీ" అంటూ అంగీకారం వ్యక్తం చేశాడు లక్ష్మణరావు.

"అరిచేది అలవాటే లే" అంది రాధ.

"అన్నయ్య మాకు ముక్కల్లో పెద్ద భాగం ఇమిస్తే రాశాడే" అన్నాడు రామచంద్రం ఉత్తరం పూర్తిచేసి.

"మీ అన్నయ్యంటే సామాన్యుడనుకున్నావా. చదువుకునే రోజుల్లో పత్రికల్లో జోరుగా వ్యాసాలూ, విమర్శలూ రాస్తుండేవాడు," అన్నాడు లక్ష్మణరావు

లక్ష్మమ్మగారు నీళ్ళు తోడుతున్న చప్పుడు వింటూను

ఆ ఉత్తరానికి రాధమ్మ సమాధానం రాసింది. "ఇక్కడ జాగ్రత్తగానే చదువుకుంటున్నాం కాని అమ్మ మటుకు నువ్వన్నట్టుగా బోసులో ఉన్నట్టుగానే బాధపడుతోంది అయినా విధిగా అవిసా కూడా

జీవనగంగ

గారి తీరాలి. గత్యంతరం లేదు. పగ్గాలు, బావ చేతుల్లో ఉన్నాయి. అది ఏ పరిస్థితిలోనూ పడదు" అని సమాధానం రాసింది. పోస్టు చేయబోయేముందు ఆ ఉత్తరం బావకి చూపించింది.

'బావుంది. పోస్టు చెయ్యి' అన్నాడు లక్ష్మణరావు.

సాయంత్రం అంతా బీచికి వెళ్లారు. లక్ష్మమ్మగారు, ఎంతగా బతిమిలాడినా, వినక పనేమీ రానంది "అమ్మతో నేను ఉండిపోతాను. మీరు వెళ్ళండి" అంది జానకమ్మ.

లక్ష్మమ్మగారు అందుకూ ఒప్పుకోలేదు. వినక తప్పించి అంతా వెళ్ళారు. మల్లిబాబు కూడా వెళ్ళటం మానలా. లక్ష్మమ్మగారు ఆసాంతం గా సిటూర్పు లోపలికి వెళ్లి తలుపు వేసుకున్నారు.

బీచిలో దూరంగా జనసమ్మర్దం ఎక్కువగా లేనిచోట కూర్చుని "ఇప్పుడు ముందటి కార్యక్రమం ఏమిటి?" అన్నాడు లక్ష్మణరావు.

మల్లిబాబు కొంచెం ఎడంగా సముద్రాభిముఖుడై కూర్చున్నాడు "ఏమిటో యింత దూరంపోయి కూర్చున్నావు"- లక్ష్మణరావు అభియోగంతో దగ్గరగా జరిగి 'ఇవాళెందుకో చకలి బాగా వేస్తోందండి' అన్నాడు.

రామచంద్రం నాలికతో పెదిమలు తడుపుకుంటూ "మీకూనా?" అన్నాడు.

పిల్లలు మున్నూరు మరో ప్రపంచంలో ఉన్నారు. వాళ్ళ ఆటపాటలగోల వాళ్ళది.

'నమస్కారం లక్ష్మణరావుగారూ' అంటూ ఒక బ్రహ్మీ చాలా దూరం నించి కేకేశాడు. లక్ష్మణరావు లేచి అతని దగ్గరకు వెళ్ళి పదినిమిషాలు పోయి తిరిగి వచ్చి "ఈయన రోజుకి నాలుగుసార్లు కాఫీ తాగేవాడు. ఒక్కొక్క కోటింగా నాలుగు కంతులు అందుకు పరిగాయేది. అలాంటిది ఒకనాడు నా దగ్గరకొచ్చి "మిమ్మల్ని చూసి నేను కాఫీ మానేశాను సార్!" అన్నాడు. అభినందించాను. అతనికి పెళ్ళి కెదిగిన కూతురుంది. పివియాగ్రాలో ఒక టెక్నీషియను ఉండేవాడు. చాలా బుద్ధిమంతుడు. కష్టపడి పనిచేస్తాడు. తెలివైనవాడు. పిల్ల తండ్రి సంబంధాలు చూడమని నన్ను బాధపడితే 'ఆ టెక్నీషియను కిమ్మన్నాను. ఆయన చిన్నబుచ్చుకుంటే నామాట మీద నమ్మకముంటే ఆపని చెయ్యండి. ఈరోజులు కష్టపడేవాళ్ళవి పోగొట్టులు వేసుకుని తిరిగేవాళ్ళవి కావు. అటువంటి వాళ్ళు అల్లుడు కావాలని కోరుకుంటే నీ కూతురు సుఖపడలేదు. ఈ కాఫీ... నికెయ్యి. అతను

వృద్ధిలోకి వస్తాడు. అతను స్కూలు ఫైనలు పాసయ్యాడు. సాంకేతిక పరీక్షలు కొన్ని పాసయ్యాడు. ఆ స్తిపాస్తులు మటుకు లేవు" అన్నాను. నామాటమీద నమ్మకముంచి వచ్చి మాట్లాడమన్నాడు. నేను ఆ సంబంధం కుదిర్చాను. వివాహం అయిపోయింది. ఇప్పుడాయన మనవళ్ళెత్తాడు. అల్లుడు ఉద్యోగంలో పైకివచ్చాడు. తెలివైన పనివాడు అని పేరు తెచ్చుకున్నాడు. నెలకి నూట ఏభయి సంపాదించుకుంటున్నాడు. ఆ సంసారం చూడముచ్చటగా వుంది" అన్నాడు.

"నీగురించి ఎందుకో ఓ తప్పుడు అభిప్రాయం నాలో చాలారోజులు ఉండేది" అంది రాధ.

రామచంద్రం చెల్లెలు ముఖంలోకి ఆతృతగా చూశాడు. జానకమ్మ పిల్లల్ని ఇవతలికి జల్లెడగ్గని మురిపించింది.

"ఏమిటది? కొంపతీసి ప్రమాదకరమైన అపవాదు కాదుగదా?" అంటూ భార్యపైపు వాలుగా ఓ చూపు విసిరాడు లక్ష్మణరావు.

జానకమ్మ కోపంనటించి ముఖం పక్కకు తిప్పుకుంది.

"అబ్బే. నువ్వంతగా భయపడనక్కర్లేదు. నాటక్కా వినోదా చెప్పిందాన్నిబట్టి నువ్వు పిసినారివి అనుకున్నాను. కాని చూస్తే నీకు సంఘంతో పెద్దఅనుబంధమే ఉంది" అంది రాధ.

"అంటే తలుపులు బిడాయించుకుని డబ్బులు లెక్కపెట్టుకుంటూ కూచుంటా ననుకున్నావా?"

"అచ్చంగా అలాగే అనుకున్నాను"

"డబ్బుమీద మమత లేదు గాని నిర్లక్ష్యంగా, విచ్చలవిడిగా ఖర్చు చెయ్యను. నేను అవసరం అనుకుంటే దమ్మిడీ ఖర్చు చెయ్యను. అవసరం అనుకుంటే వెనకాడను" అనవసరంగా మొహమాటంకోసం ఒకళ్ళ దగ్గర పుచ్చుకోను. ఒకరికి ఇవ్వను."

"నువ్వు అబద్ధం ఆడుతున్నావు" అంది రాధ.

"లేదు. నిజమే చెబుతున్నా"

"నాకు చదువు చెప్పించింది నువ్వు కదూ?"

"కాదు"

రాధ నిలువునా ఆశ్చర్యపోయింది. ఈ రహస్యం తెలియని అందరూ ఆమెలాగానే ఆతృతగా లక్ష్మణరావువైపు చూశారు.

"ఎవరు మరి?" అంది రాధ.

"రామచంద్రం"

'నేనా' అంటూ తెల్లబోయాడు రామచంద్రం.

"నేను చేసేదల్లా మానేజ్‌మెంటు. అయితే కష్టపడుతుంటే చూస్తూ ఊరుకోను. ఏదో విధంగా నివారణోపాయం ఆలోచిస్తాను."

"నువ్వు చెప్పుకోదగిన మనిషివి బావా. నిన్ను ఇప్పుడు ఇంకా సన్నిహితంగా అర్థం చేసుకున్నాను. ముందుకంటే మంచివిషయం తెలుసుకున్నాను" అంది రాధ.

"రామచంద్రం జీతం తెచ్చి నెలనెలా నాకే ఇస్తుంటాడు. నిన్ను చదివించాలని మొదట్నించీ ఒక అభిప్రాయం నాలో ఉంది. అతని డబ్బులోంచి నీకు పంపుతూండేవాడ్ని. అంతే నేను చేసింది."

"అదే పదివేలు బావా"

"మీ అన్నదమ్ములు అమాయకు లనుకుంటాను. ఇంతజీతం నెలనెలా నాకిస్తున్నాడు. నేనేం చేస్తున్నానో అని రామచంద్రం మనసులో కూడా అనుకున్నట్టు తోచదు. అది పరీక్షచేస్తూ వుండేవాడ్ని. జీతం తెచ్చి నాకిచ్చేవాడు. ఎప్పుడయినా అవసరంవస్తే అణా బేడా అడిగి తీసుకుంటూండేవాడు. అంతే ఇంకపైన అడిగేవాడు కాదు."

"నీమీద నమ్మకం లేకపోతేగా" అంది రాధ.

"ఇక్కడ నమ్మకం ఉండటం లేకపోవటం కాదు అసలు విషయం. అతనికసలు ఆ దృష్టిలేదు. అతనికి మంచిబట్టలు వేసుకోవాలని, ఏదైనా కొనుక్కోవాలనీ లేకపోతే దాచుకుందామనీ ఏవిధమైన డబ్బు దృష్టీ ఉన్నట్టు కనిపించదు."

రామచంద్రం తలఎత్తి "నువ్వు సరిగ్గా చెప్పావు. అలాంటి కోరికలు నాకులేవు" అన్నాడు.

"బాధ్యతలేదు కాబట్టి తాపత్రయంలేదు. ఇకమీదట ఈ పద్ధతి పనికిరాదు."

"దేనికైనా నువ్వున్నావుగా"

"ఇది మరీ బాగుందయ్యా. నేను ఒకటనుకుంటే మరొకటయ్యేట్టుందే. అదేం పనికిరాదు. నీ బాధ్యత పూర్తిగా నీదే. నేనేం కలగచేసుకోను." అన్నాడు లక్ష్మణరావు నవ్వుతూనే.

సుజాత తల్లితో అన్నమీద ఏదో ఫిర్యాదు చేస్తోంది. తల్లి వారిస్తోంది.

లక్ష్మణరావు ఉన్నట్టుండే "చాలా అన్యాయం. ఇక్కడ మనం ముగ్గురమే కాదు. ఇంకా ఇద్దరు వున్నారు. వాళ్ళని మినహాయించి మనం మాట్లాడుకుంటున్నాం" అన్నాడు.

"ఫర్వాలేదు. మీరు మాట్లాడుకుంటున్న విషయాలు చాలా బాగున్నాయి. పెద్ద కథలావుంది వినటానికి" అన్నాడు రవిబాబు.

"కాదు కాదు. పెద్ద కథలో ఇది ఒక చిన్న సన్నివేశం. ఇలాంటి సన్నివేశాలు, సందర్భాలు ఈ కథలో చాలావున్నాయి."

"అవన్నీ అర్థం అయిపోయాయి. మొత్తం కథలో చాలావరకూ ఈ సన్నివేశంతో అర్థం చేసుకున్నాను."

(సశేషం)



వనితాలోకం

పెళ్ళిళ్ళకొచ్చే 'పెద్దమనుష్యులు'

మాయింటికి మా డోయింట్లో పెళ్ళి లాగుంది. ఒకప్రక్క మేళాలు వాయిస్తున్నారు. వెనుక ద్వారం గుండా తిన్న విస్తరాకులు వీధిలోనికి పారేస్తున్నారు. హడావిడిగా మనుష్యులు తిరుగుతున్నారు. అసలు పెళ్ళి అంటేనే హడావుడి. ప్రతి ఒక్కరూ తీరని పనిలో వుంటారు. మొత్తానికి (ఈ కాలంలో రెండి) చేసుకొనే వాళ్ళకి, చేసే వాళ్ళకి ఎట్లుండినా, వచ్చి చూచి విచారించే పెద్దమనుష్యులకు బలే సరదా. మన— పెళ్ళిళ్ళు, పద్ధతులు చూస్తుంటే ఆశ్చర్యము, గౌరవము కల్గుతుంటాయి. ఒకొక్కొక్కసారి చిరాకు కూడా వేస్తుంది. ఒకటే హడావుడి. పెళ్ళి కార్తియ్యేలోపల గొంతులు గాచి పోగల్సిందే. ఒకప్రక్క ముహూర్తము దాటిపోతుందనే పురోహితుని గోల. మరోప్రక్క ఆధునికమైన టాయిలెట్‌తో, పెళ్ళికొట్టి కొంతైనా పురాతన కాలపు హంగులతో పెళ్ళికూతురిగి ముస్తాబు. అన్నిటికంటె మించి శోభలు హెంచాటిపోతుందని రిమైండ్ చేసే జ్ఞాపకస్తులు. పట్టపగలే నమాకులచే రుంధతీదర్శనము చేయించే పురోహితులు. పెళ్ళి పందిట్లో రష్యావాళ్ళు పంపిన రాకెట్ల ప్రసంభాషణలు, బర్త్ కంట్రోలు ప్రచర్చలు వినడానికి, తమాషాగా వుంటాయి. పద్ధతుల భాగోగులను గూర్చి ముచ్చటించడము నాకిష్టములేదు. అది వారి వారి బుద్ధిశక్తిమీద, సంప్రదాయాల్లో గల విలువలను గుర్తింపగల శక్తిని బట్టి వుంటుంది. మన పెళ్ళిళ్ళే తమాషా అంటే, పెళ్ళిళ్ళకొచ్చే పెద్దమనుష్యులు వారి తీరవాలు మరీ తమాషా[illegible]ంటాయి.

పెళ్ళిళ్ళకొచ్చే వారిలో చాలారకాలుంటారు. తాము సరదాగా వుంటూ, నవ్వుతూ, నవ్వించగల్గే రసికులూ వుంటారు. చిన్నలోపాలు జరిగినా చిరునవ్వుతో ఫర్వాలేదంటూ తిరిగే షావుకారులూ వుంటారు. మన పొరపాటే వున్నా కల్గితే సద్దించి, పొరపాటును సరిదిద్ది, కార్యము పూర్తిచేయించే సమర్థులూ వుంటారు. మరో జాతివారు లేకపోలేదు. ఎప్పుడెప్పుడు చిన్నలోపం (వారిదృష్టిలో) కన్పిస్తుందా? ఎప్పుడు అలిగి అటు వెళ్ళిపోదామా అనేవారు, పీటలమీద పెళ్ళిళ్ళు హితం అమాంతంగా ఆపుచేయించగల మహానుభావులూ వస్తారు.

ఈ జాతుల వారేగాక, మరోక ప్రత్యేకమైన రకం పెద్దమనుష్యులుంటారు. ఎక్కడెక్కడైనా, ఎవ్వరైనా కొంచెము అజాగ్రత్తగా వస్తువులుంచితే అవన్నీ వీళ్ళ పెట్టెల్లో. అతి జాగ్రత్తగా వచ్చి చేరుకుంటవి. వీళ్ళనే ముద్దుగా 'చేయి చూసేవారు' అనొచ్చు. పెళ్ళింట్లో చేసే సాలుకు పూర్వమునుండి, తెలిసిన వాళ్ళో, చుట్టాలు వచ్చి వుంటారు. వచ్చిన వారికి మర్యాద లోపం లేకుండా తాహతుకు మించి అన్నీ సమకూర్చి జరిపిస్తుంటాము. ఈ సమయాల్లో ఎంత వున్న వాళ్ళయినా కనీసము, పాతర సామానయినా యిచ్చిపుచ్చుకోక తప్పదు. అలాంటప్పుడు పాతబసామానుల దగ్గరనుండి, బుడ్డలు, నగలు దాకా చాల జాగ్రత్తగా వుంచడము చాల ముఖ్యము. ఏదైనా వస్తువు అజాగ్రత్తవల పోతేనేము వస్తువు పోకపోట, అనుమానపుపోటు. అసలు మనవస్తువు. మన జాగ్రత్తలో వుంటేనే గొడవ వుండదు కదా! అని అనవచ్చు. అది నిజమే. ఎవ్వరూ కాదనరు.

అయితే మన మొకటి ఆలోచించాలి. ఇలాంటి కార్యాల్లో కూడా, గిన్నెలు, పిన్నులు దగ్గరనుండి కట్టివిడచిన కోకలు, చీరలు, గాసులు, పింకి వంతులుదాకా బీగువాలల్లో పెట్టి తాళాలు వెయ్యను వీలుపడుతుందా! సామాన్యమయిన మానవులకు వీలుపడదు. ఆ సమయము అటువంటిది. మామూలు సమయాలలోనే మనుష్యులు ఎన్నో వస్తువులు పోగొట్టుకొంటుంటాము. మరి, యిలాంటి సమయాల్లో పనితొందర, పైగా యీ మతిమరపు మరికొన్ని కలసి, యీ పొరపాట్లెక్కువగా జరగడము సహజము. నేను ముందే చెప్పేను — వస్తువులు అతి జాగ్రత్తగా పెట్టెల్లో, సంచుల్లో ప్రవేశ చేసే పెద్దమనుష్యుల గురించి. వీరి దృష్టి ఎంతసేపటికి ఎక్కడెక్కడ ఏ వస్తువును ఎవ్వరు మరచిపోతారు. ఎక్కడెక్కడ ఖాళీగా వస్తువులు పడే వుంటాయా — అని వాటివైపే వుంటుంది. ఈ జాతి ఎక్కువగా ఆడవారిలో ఎక్కువగా వుంటారు. ఎందుకంటే, వాళ్ళకి యింట్లో చాలు మూలలా నిరాటంకంగా తిరిగి రాను అవకాశముంటుంది. ఆ అవకాశాన్ని యీ జాతివారు సద్వినియోగపరచు కొంటారు. ఈ దృష్టి వున్నవాళ్ళకి వస్తువుల విలువలతో కూడా అవసరమున్నట్టు తోచదు. ఆరణాలు పెట్టే డజను తలపిన్నులో వేసాయి. పిన్నులన్నీ యిటు తీసి పెట్టాము. ఏదన్నా అవసరముండి అటు పోయివచ్చామా, పిన్నులుండవు. వుండినా డజనుకు ఓ నాలుగో, అయిదో వుంటాయి. ఆ సమయాల్లో ఎవర్ని అడగగలుగుతాము! ఎవ్వరూ తీసేరా అని తనిఖీ చెయ్యగలము. అలాంటి పిన్నులు ఎంతమందిదగ్గరో వుంటాయి ఇలాగే మరీ ముఖ్యంగా జాకెట్లని, దువ్వెనలనీ, గ్లాసులని ఎలా పోతాయో చెప్పలేము పెళ్ళి తీరా పూర్తయి, అందరూ వెళ్ళిపోయిన తర్వాత లెక్కచూచే టప్పటికి, ఓ 4,5 గ్లాసులన్నా 2 3 జాకెట్లన్నా, 2 దువ్వెనలన్నా తగ్గివుంటాయి. గ్లాసులు మన నయితే

లక్ష్మి


ధర్యాలేదు. ఎక్కడున్నా కలిసిపోయేయని పూనుకుంటారు. ఎక్కడున్నా తెచ్చుకొన్న వయితే జాగ్రత్తగా యిద్దరనే పేరు చిరస్థాయిగా మిగిలిపోతుంది. అంతదాకా ఏందుకు? మా అక్క పెళ్ళికి మా దూరపు చుట్టాలావిడ ఒక్క పాడి, చెప్పితే నమ్మరు గదా ఒక సెంటు సరిపడా దాగు జేసుకొంది. ఇలా వుంటాయి వీరి చేష్టలు ఇంత అల్ప వస్తువులకు కూడా పాల్పడతారా! అని పిస్తుంది. వస్తువేదైనా కన్పించకుండా పోయిందని చెప్పుకొని వెతుక్కోవటానికి అవకాశాలూ చాల తక్కువగా వుంటాయి. ఫలానా వస్తువు పోయిందమ్మా! ఎవరైనా చూశారా అని అడిగితే మా! కొందరు వినయము గల తల్లి అయితే లేదనో వుందనో చెబుతుంది; సనాతన కాలి కొందరు మనస్తత్వమైన (అంటే ఆ అవమానాన్ని కూడా భరించలేని) అమ్మను అడిగేయి ఆ నిష్ఠురాలు, ఆ శాపాలు మరి ఆ శాపాలు వినలేము. అయ్యో దేముడా! మా పెద్దలు తాళింపుకోండమ్మా! వీళ్ళంత అను మానంగా వుంటే. ఈ పెళ్ళికివచ్చి దొంగలం కూడా కావాల్సి వచ్చింది అని అంటారు మనకే తప్పని పూనుకోడము వృత్తిని మని

పిస్తుంది. అదే పెద్ద పెద్ద విలువగల వస్తువులు పోగే ఆ తరహా వేరు. సహజంగా పోలీసు వారిదాకా పోతుంది. జరగాల్సిన తంతు జరుగుతుంది. కాని మనలో మనకు గుట్టు బట్టలు లేకుండా, మరీ ఆడాయిం నష్టము యిత ఇష్టాలవారికి కలకుండా జరుగు తుంటాయి యిప్పుడు మనము చెప్పుకొనే పెద్దమనిషి పనులు.

ఇంతకీ అసలు, వస్తువులు గల వాళ్ళు జాగ్రత్తగా వుంటే యీ గొడవంతా రాదు గదా! అని అనవచ్చు. అసలు మేం కాదు. పత్యము కూడా వస్తువుపోయిందంటే అపహరించిన వారిలో ఎంత తప్పుందో వస్తువు అజాగ్రత్తగా పెట్టుకొన్న వారికి అంతులో సగమైనా వుంటుంది. అయితే యింకే మనము చెప్పేం మరపు మానవునికి సహజం అని. మనవస్తువు కొనప్పుడు, అది అటువంటిదైనా సరే మనము తియ్యడం ఎందుకు చెప్పండి! ఎప్పుడో జ్ఞానము లేని వారితో అజ్ఞానమనో ఏదో అనవచ్చుకాని, నలుగురిలో మర్యాదగా వుంటు సరదాగా కుషీమా అంటూ వచ్చిన కార్యంలో యిలాంటి తక్కువ పనులు చెయ్యడము చాల సిగ్గుచేటు. యము అవస్తువులవల్ల మన జీవితము తెగే

లేదు తెల్లారదిలేదు అలాంటి ఎన్ని వస్తువులో అయితేగాని ఓ జీవితం పూర్తి కాదు. ఇక పోతే లేనివాని మన స్వర్గం, వస్తువు పోగొట్టువారికి కష్టము మిగులుతాయి.

కాబట్టి మన వస్తువులు కాదు అని తెలిసినప్పుడు వాటిని తాకకూడదు. వస్తువులు కన్పించక ఎవరన్నా అడిగితే అలాంటి సమయాలలో వస్తువులు కలియుడము సహజము కాబట్టి మన వస్తువులో కలిసిందేమో అని చూస్తే మనకేవచ్చే గౌరవలోపము కాని హానీగాని వుండదు పోయినవస్తువు చూశారా అని మళ్ళీ అడిగినంత మాత్రాన దొంగలవుతామా! దొంగిలిస్తే దొంగలవుతాముకాని. సరదాగా నలుగురూ కలుసు కొన్నప్పుడు సరదాగా గడిపెయ్యాలి, ఇప్పుడు చెప్పిందంతా పెళ్ళికివచ్చే అప్రత్యేక జాతికి చెందిన పెద్దమనుషుల గురించే కాబట్టి తదితరమైనవారు అగ్రహించరనుకుంటా ఆ ప్రత్యేకమైన పెళ్ళిపెద్దలు అగ్రహించినా, ధర్యత్రాను ఇది మనస్సులో వుంచుకొంటే అయితే యీ పవిత్రతాలు ఒక్క పెళ్ళిలో నేనా జరిగేది, మిగతా కార్యాలల్లో జరగవా అనొచ్చు ఎక్కడా జరుగుతాయి. కాని పెళ్ళిలో ఒక ప్రత్యేకత. ★



శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌ల గౌరవార్థం ఇటీవల జపాన్‌లోని భారత ప్రతినిధి డా॥ సి. కె. బెనర్జీ విందు చేశారు. ఎడమనుంచి శ్రీమతి నకమూరా (టోకియో విశ్వవిద్యాలయం ఆచార్యుడు శ్రీ హాజిమే నకమూరా భార్య), శ్రీమతి దుర్గాబాయ్, శ్రీమతి మట్సుమోటో (జపాన్ అంతర్జాతీయ మందిరం డైరెక్టరు శ్రీ సి. గిమట్సుమోటో భార్య.

హరివంశము

(31-వ పేజీ తరువాయి)

గోపాలురు శ్రీకృష్ణునితో కలిసి యమునలో ఈతలాడటం అంటే ఇప్పుడు భయంగావుంది. గోపాలదేవుడు నీళ్ళలో మునిగి ఈత లాడుతూ ఒకులకు కన్పించరాక, వారిని ఏడుగ్రాగా హామా పట్టేట్లు చేసి బాధలు పెడుతూ ఉంటాడు. గోవులతో వనాలకుపోతే, అవంఆకాశంకాగా, అవులు నక్షత్రాలు కాగా, తాను వాటి నడిమిని సుందరాకాశుందర మైన తన ముఖంతో చంద్రుడై, శరద్రాత్రిని పుర డింపజేస్తూ, తోటిసహచరులకు ఆనందాన్ని కల్పన చేస్తూ ఉంటాడు. కృష్ణుడు ఎక్కడికివెళ్ళి ఆలస్యంగా వచ్చినా, ఇంటిలో నీల తహతహలాడిపోతుంది. యశోదకు లేని తహతహా, నందయ్యకు లేనితహతహా, నీకు ఎందుకే అంటుంది రోహిణి. అని నవ్వుతుంది "అమ్మగారూ! స్వామి ఇవాళ అరణ్యాలకు వెళ్ళారు. ఆవులను తోలుకు వెళ్ళారు. స్వామి అడుగులు నలిన సుందరములైనవి. మెత్తనివి. ఆ అడవులలో రాళ్ళూ, రప్పలు, ముళ్ళు మెండుగా ఉంటాయి. ఆవులు కొరికి వదలగా మిగిలిన తృణమూలములు సూదులనుపోలి ఉంటాయి. స్వామి పాదములను అవి గాసిపెడుతున్నాయేమో? స్వామిపాదములు కందుతున్నాయేమో? తల్లీ! నామనస్సు వ్యాకులపడుతోంది.

చలసి యద్వ్రజా
చ్చారయన్ పశూన్
నలిన సుందరం
నాథః తేపదం
శిల తృణాంకురైః
సీదతీతి నః
కలిలతాం మనః
కాంతః గచ్ఛతి

అంటూ విలపిస్తుంది. రోహిణి దాన్ని ఓదారుస్తుంది. "పిచ్చీ! కృష్ణయ్యకు ఈడఅవులు క్రొత్తలా! ఈ అడవులకు కృష్ణయ్యపాదములు క్రొత్తలా! నీవు పిచ్చిదానివి ఇల్లా విచారిస్తున్నావు కాని, ఆపాదములకు ఆ అడవులు, ఆ అడవులకు ఆ పాదములు ప్రాతకాపులయి ఉన్నాయి" అంటుంది. అక్కల దానిమాటలు వింటూంటే యశోద సంతోషము పట్టరానిదవుతున్నది. ధర్మద తన కూతునకు ఉన్మాదము జనించటంలేదు గదా అనుకుంటుంది. ఒకసారి ధర్మద రోహిణీదేవితో రహస్యంగా "తల్లీ! నీల ఏమౌతున్నది? నాకు భయంగాఉన్నది" అన్నది. కంటనీరు గూడ పెట్టుకుంది. "ధర్మీ! పిల్లనుగూర్చి నీకు భయం యేమిటే? అది కృష్ణునకు పన్నిహితురాలవుతున్నది. నీవు చేసుకున్న పుణ్యంగాని, లేకపోతే ఇటువంటి కూతురు కల్గటమే దుర్లభము" అని రోహిణి ధర్మదను ఆశ్వాసించింది.

కృష్ణుడు పగల్లు అడవులకుపోతాడు. ఆపగల్లు నీలకు యుగాలుగా ఉంటున్నాయి. కుటిలకుంతలము, మనోహరము అయిన కృష్ణుని ముఖము కన్పించని క్షణాలుకూడా దానికి యుగాలుగాఉంటున్నవి. శ్రీకృష్ణుని చిరునవ్వు, శ్రీకృష్ణుని ప్రేమవీక్షణము. విశాల వక్షంతో ఒప్పే శ్రీకృష్ణుని మూర్తి కళ్ళకు కన్పించకపోతే, ఎవరు కన్పిస్తే వారితో "మావాం! నాకళ్ళు మహాపాపము చేసుకొన్నాయి. అందుకేస్వామి నాకు కన్పించటంలేదు" అని నీల గోలపెడుతుంది. ఒకరోజున కొంతమంది గోపికలు దాన్ని చూచిపోదామని రాగా, నీల వారితో అన్నది: మీరంతా నాకుస్నేహితులు. నాకష్టం మీతో గాక ఎవరితో చెప్పుకుంటాను. స్వామి నాకు కన్పించని క్షణం యుగంగా గడుపుతున్నాను. రాత్రి ఆయన యింటికి ఆలస్యంగా గాని రాడు. ఆవేళకు నాకు నిద్ర ముంచుకువస్తుంది. ఆ విధాత నాకు ఈ నిద్రను పెట్టాడు. ఈ కన్నులకు రెప్పలను అడ్డంపెట్టాడు." అని వాపోతుంది.

"పిచ్చీ! ఆ బ్రహ్మ వట్టి పిచ్చివాడే. మూర్ఖుడే. ధాందసుడే. వీటిఅన్నింటికితోడు క్రూరుడు కూడాను. లేకపోతే నీయందు ఇంత నిర్దయుడు ఎందుకవుతాడు?" అంటారు.

అట్లా అనగా దానికి స్వస్థత చిక్కుతుందని వారి ఆశ. కాని అది పూరికే విలపిస్తుంది. విలపిస్తూ,

అటతి య ద్భవాన్
అహ్ని కాననం
త్రుటి యుగాయతే
త్వాం అపశ్యతాం
కుటిల కుంతలం
శ్రీ ముఖంచ తే
జడ ఉదీక్షతాం
పక్ష్మకృద్దృశామ్

అంటూ విలపిస్తుంది.

నీలకు శ్రీకృష్ణుని ముఖముకన్న, అందలి చిరునవ్వుకన్న, అతని సుందరమైనమూర్తియందుకన్న, అతని పాదములయందు రక్తి అధికమవుతున్నది. భక్తి మెండవుతున్నది. కలలో దానికి శ్రీకృష్ణ పాదములు సాక్షాత్కరిస్తూ ఉంటాయి. మేల్కొని ఉన్నప్పుడు మెత్తని ఆ పాదములయందే దాని మనస్సు నిలుస్తున్నది. "ప్రియా! నీ పాదములు మెత్తనిపద్మముల వంటివి. ముట్టుకుంటే కందిపోయే లక్షణంగలవి. వాటివంక చూడటమంటే దృష్టి తగులు తుందేమోనని చూడ్డానికి గూడా భయపడుతూ ఉంటాను. నిద్రలో నీవు కఠినములైన నా వక్షోజములపై నాట్యం చేస్తున్నట్టు కల రాగా, ఆ కలలో కూడ నీ పాదాలు నొచ్చుతున్నాయేమోనని భయపడుతూ ఉంటాను. నిద్ర మేల్కొని ఆ కలను స్మరించి, నీ పాదాలను స్మరించి నా వక్షోజ కర్కశతను నిందించుకుంటాను. అట్టి మెత్తని పాదములతో నీవు అడవులలో సంచరిస్తున్నావు. ఆ అడవి సూక్ష్మపాషాణాగ్రాలు పెదజల్లినట్లు ఉంటుంది. ముళ్ళు రాలి ఉంటాయి. అవి నీ కాళ్ళకు గ్రుచ్చుకోగా యెంత బాధపడుతున్నావో కదా! నా మనస్సు, ఆ బాధను తలచుకొని, వేగిపోతున్నది:

యత్తే సుజాత చరణాంబురుహం స్తనేషు
భీతాః శనైః ప్రియః దధీమహి కర్కశేషు
తేనాటవీ మటసి తద్వ్యథతే నకింస్విత్
కూర్పాదిభి ర్భ్రమతి ధీర్భవదాయుషాం నః."

అని నీల కళ్ళ నీళ్ళు పెట్టుకుంటుంది. వలవల యేడుస్తుంది. ఆ గోపికలు దానిని ఓదార్చలేక ఇండ్లకుపోతారు. రోహిణినో, యశోదనో, ధర్మదనో పిలుస్తారు. యశోద, ధర్మద. దాన్ని చూచి ఊరుకోవడమే తప్ప దాన్ని ఓదార్చగల శక్తి, సమర్థత, వారిదగ్గర కన్పించవు. రోహిణీదేవి రాగానే, నీల లేచి, ఆవిడ దిక్కుకు పరుగు పెడుతుంది. ఆవిడను తన రెండుచేతులతోను చుట్టుతుంది. "తల్లీ! మీరు స్వామికి చెప్పండి. నేను తనదానను అని. ఆయన నావం

చూపటంలేదు. నన్ను జూచి నవ్వటంలేదు. నన్ను పల్కరించటం లేదు. స్వామి పాదాలే దిక్కనుకుంటున్నాను. అంతకంటె నాకు చుట్టములెవ్వరు? తల్లి ఎవ్వరు? తండ్రి ఎవ్వరు? స్వామికోసం నేను అందర్నీ వదులుకుంటాను. నా శరీరాన్ని, మనస్సును, బుద్ధిని, అంతఃకరణాన్ని, ఆత్మను, అన్నింటిని స్వామికే అర్పిస్తాను. ఇంత కన్న ఎవరు యేమి యివ్వగలరు? తల్లీ! మీరు నన్ను రక్షించాలి. స్వామితో చెప్పాలి" అంటుంది.

అట్లా అది అన్నప్పుడు దానికి యేమి ప్రత్యుత్తరం చెప్పాలో రోహిణికికూడా తెలియదు. ఇంతలేని ఆ పిల్ల మనస్సు రోజు రోజుకూ తనకు అందనిదయిపోతున్నది. మిథిలనుంచి వచ్చినప్పుడు యౌవనము నివురుగప్పినట్లువున్న ఆపిల్ల ఇప్పుడు కొద్దికాలంలో పొంగి పొటపెన్నెలవలె యౌవనాన్ని, తనశరీరం అంతటా ఆవరించుకున్నట్లువుంది. దాని అందాన్ని దాని శరీరం పట్టలేకపోతున్నది. దాని మనస్సు శ్రీకృష్ణాక్రాంతమై, దాని వశంలో లేనిదయి పోతున్నది. "అమ్మా! మీకుగూడా స్వామిఅంటే భయంగ ఉంది. స్వామి నాటివుక్కివుడు. కపటనటుడు. నా మనస్సును చాలా క్షోభపెడుతున్నాడు.

ప్రహసితం ప్రియ ! ప్రేమవీక్షితం
విహరణంచ తే ధ్యానమంగళం
కుహక ! నో మనః క్షోభయంతిహి ॥

రోహిణి తల్లడిల్లిపోయింది. దీన్ని ఓదార్చటం యెట్లా? ఏమి ఉపాయంతో దీన్ని అనునయించాలి? రోహిణి ఆలోచించింది. ఆలోచించి అట్లా వాకిట్లోకి పోయినట్టు పోయి, అంతలో తిరిగి వచ్చి. "నీలీ! అదుగో కృష్ణుడు వస్తున్నాడు. నేను ఇవాళ వాడి పని పడతాను ఉండు. నీతో మాట్లాడకపోవటం యేమిటో, నీవంక చూడకపోవటం యేమిటో, చిరునవ్వు నవ్వకపోవటం యేమిటో అన్నీ కనుక్కుంటాను. అయినా పెళ్ళి అటూ కాకముందే ఇంత యిది జేస్తున్నదానివి, పెళ్ళి అయిందంటే వాణ్ణి బ్రతుకనిస్తావు టే? అందుకే వాడు నీవంటే భయపడుతున్నాడు. ఏదీ! ఇట్లా చూడు! నా తల్లి గాదు! అబ్బో! సిగ్గు! ఛీ! దీనికి తలగువ్వ వే. నేను పూలు తెప్పిస్తాను. తండ్రి అడవులనుంచి వచ్చేవేళకు ది యెట్లా వుండాలి! చూస్తే నోట్లో వేసుకో బుద్ధి పుట్టేటట్టుండాలి. ఏమిపిల్లను కన్నావే?" అంది. అక్కడ వున్నవాళ్ళంతా నవ్వులపడ్డారు. నీల కూడా నవ్వింది "అదీ! మా చిట్టితల్లి చెప్పినమాట వింటుందమ్మా!" అంటూ అక్కడి గోపికలకు సంజ్ఞ చేసింది. ఆ హెచ్చరికను అందుకొని, ఒకగోపిక అవక్ష్రద్ధానము చేస్తూ.

దిన పరిక్షయే
నీలకుంతలైః
వనరుహాననం
బిభ్ర దావృతమ్
ఘన రజస్వలం
దర్శయన్ ముహుః
మనసి నః స్మరం
వీర ! యచ్ఛసి

అంటూ ఒకపాట పాడింది.

"అబ్బో! మా నీల యింకా స్వతుకుదాకా కాలేదమ్మా! ఈ గోపికకు స్వరుడుకూడా కన్పిస్తున్నాడు. సరి! ఇదా సంగతి. మీరంతా చేరి దీన్ని పాడుచేస్తున్నారు. ఇకనుంచి మీతో సహవాసము చేయనిస్తానేమో చూస్తాను. నీలీ! నీ కెందుకూ నువ్వింట్లోకిరా తల్లీ. వీళ్లు ఇప్పుడు స్వరుడే నన్నారు కొంచెంసేపుఉంటే అధరసుధ, అమృతముగూడా అంటారు. వాళ్ళకేం! వాళ్ళు పెళ్ళిళ్ళు అయినవాళ్ళు. నీవు కావలసినదానవు. వాళ్ళకుమల్లే స్వరుడూ, గూడా అంటే మా వాడికి కోపంవస్తుంది" అంది రోహిణి. అది గలగల నవ్వింది. ఆ మెమాటలు విని అర్థంజేసుకొని గోపికలు వారి యిండ్లకు బయలుదేరగా, నీలను ధర్మద లోపలకు తీసుకుపోయింది. తీసుకుపోతూ "రోహిణీ తల్లీ! మా తల్లికి మీరు జడవేసె భాగ్యముంటుంది" అంది. "అటాగా నన్ను నీకూతురు అప్పుడే యేలుతోంది. ఇంకా కోడలు కాలేదు" అంది రోహిణి. ఆ మాటకు ధర్మద ముఖం విప్పారింది. గోపికలు కొంటెగా.

సురతవర్ధనం
శోకనాశనం
స్వరితవేణునా
సుష్ఠుచుంబితమ్
ఇతరరాగ విస్మారణం నృణాం
వితరవీర ! నస్తేధరామృతం

అంటూ పాడుకుంటూ వెళ్ళిపోయినారు. వారు మొదలు పెట్టినప్పుడు సమీపంతుల్లోనందుకల్ల సంగీని యింటిలో ఆ పాట బిగ్గరగా విన్పించి, వారు కదలిపోతున్నకొద్దీ క్షీణించి, క్షీణించి, చివరకు విన్పించకుండాపోయి గాలిలో మాత్రం వారి మధురకంఠ స్వరం కవిలికగా కదలాడి, అనంతమైన ఆకాశంలో నిహితమై వున్న చిరంతన శబ్దంలో అంతర్లీనమయిపోయింది. సాయంకాలము కృష్ణుడు, బలరాముడులతో పశువులను తోలుకువచ్చే వేళకు నీల అప్సరసలాగా ఉంది. అంతదూరాన పశువులు వస్తూ ఉన్న జాడ కన్పించగానే ముందు వాకిట్లోకిపోయి నుంచుంది. దాని ఆ చేతనుజూచి యశోదా, ధర్మదా, రోహిణులు ఒకరిని జూచి ఒకరు కన్నులతో సంజ్ఞలుజేసుకున్నారు. ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు. పశువులు ఇంకా దూరంగా ఉండి, వాటి గిట్టల తాకిడికి లేచిన ధూమిరజం చిత్రిత సంచరత్కాను మానాకృతియై వ్యాపించింది. తరువాత పశువులు కన్పించాయి. వాటి వెంట కృష్ణుడు కన్పించాడు. ఆ కృష్ణుడు గోధూళిధూసరిత కోమల గాత్ర వేషుడు. గోపాల బాలకులు వెంటరాగా మందగమనంగా నడచివస్తున్నవాడు. సాయంకాలం అస్తంగమితుడవుతున్న సూర్యుని యెఱ్ఱని కిరణములు శరీరానికిసోకి విచిత్రమైన కాంతులు చిమ్ముతున్నవాడు. నల్లని ముంగురులు ముఖంమీద పడుతూఉంటే వెనక్కు త్రోసుకుంటున్నవాడు. అతణ్ణి నీలకన్నులతో త్రావుతున్నట్లు చూసి చూసి, మందతో పశువాసికి వచ్చేలోగా యింట్లోకి పరుగువెట్టింది. అట్లా వచ్చిన దానిని చూచి రోహిణి అన్నది "వాడు ఇంట్లో లేనివేళ నువ్వు కల్లి వేపుకుతింటావు. వాడురాగా యింట్లో దూరుతావు బలేపిల్లవే!". ఈ మాటలు ఆవిడ అనగా తక్కినవాళ్లు నవ్వుతూ ఉండగా, కృష్ణుడు కృష్ణ ప్రాంగణంలో అడుగుపెట్టాడు. "ఏమి రోహిణీతల్లీ! ఇవ్వాళ్ళ యిల్లంతా ఏదో క్రొత్తగా ఉంది. ఇవ్వాళ్ళనుంచి కంటికి కనుపించని యెవ్వతెయో సుందరి. ఇవ్వాళ్ళ నా కళ్ళముందే ఆడింది. ఎవరా అని ఆలోచించాను. ఎట్లాగూ యింటికి వస్తున్నాముగదా, అమ్మగారిని అడిగి తెలుసుకోవచ్చునని అనుకున్నాను" అన్నాడు. బలరామ శ్రీదాములు పశువులను దొడ్లోకి తోలుకుపోయినారు. యశోద నీళ్లుతెచ్చి కృష్ణుని కాళ్ళూ చేతులూ కడిగింది. "యశోదమ్మా! నువ్వు పెద్దదానవై పోతున్నావు. ఎంతకాలం ఈ పనులు చేస్తావు? ఓ కోడలిని తెచ్చుకోరాదూ!" అన్నాడు కృష్ణుడు. "అదే ఆలోచిస్తున్నాను తండ్రీ! నీ మామయ్యతో మాట్లాడుతున్నాను గూడాను" అన్నది యశోద.

"మామయ్యతో ఎందుకు? మామయ్యకూతురు ఉందిగదా! చక్కని శిలా! దాన్నే అడుగు" అన్నది రోహిణి.

ఇటువంటి సంభాషణలు జరిగి నందుని యింటిలో చాలా

వాస్తవికతా! వకుళాదేవి!

రంగమహల్ స్టూడియోలో ఫ్లోర్ నం. 4 మీద రాజదర్బారు సెట్టుపై నాట్యం చేసి, విశ్రాంతి మందిరం చేరింది నర్తకతార వకుళాదేవి. అక్కడ ఆమెకోసం ఇంటినుండి ప్రత్యేకంగా 'టిఫిను కేరియరు' వచ్చి ఉంది దానిని విప్పి ఆమె భోజనము చేయసాగింది. వేళ సమయాల్లో ఆమెకు తీరుబాటు లభించదు. కనుక ఆమె భోజనము చేస్తూండగానే కొందరు 'ప్రెస్సు రిపోర్టర్లు' ప్రశ్నలు వేస్తున్నారు. వానిలో ఒక ప్రశ్న—

"ఈనాడు వెలువడుతూన్న తెలుగు చిత్రాలపై మీ అభిప్రాయమేమిటి?"

కరకరలాడే కమ్మని అప్పడాన్ని తినుతోంది వకుళ. ఒకముక్క చేతితో పట్టుకొని ఆమె ఆ ప్రశ్నకిలా సమాధానం చెప్పింది— "మీ ప్రశ్నకు జవాబుచెప్పడం అంత తేలిక కాదు. మద్రాసుచేత పోషింపబడే వానిలో నేనూ ఒక్కతెను. అయినా వ్యక్తిగతంగా ఒక్కటిమాత్రం చెప్పగలను. మన చిత్రాలు పౌరాణికాలు కాని, జానపదాలు కానీండి ఆఖరుకు సాంఘికాలు కానీండి—అన్నీ కూడా వాస్తవికతకు దూరంగా ఉంటున్నాయి."

ఇంకో ప్రశ్న-'వ్యక్తిగతంగా మీకు ఎటువంటి చిత్రాలలో నటించడం ఎక్కువ ఇష్టం?"

పెరుగు కలుపుకొంటూ వకుళ బదులు చెప్పింది—"ధనార్జన నిమిత్తం, అన్నిరకాల చిత్రాలలోను నటిస్తాను. కాని నిజం చెప్పాలంటే, వాస్తవికతను నిరూపించే వినూత్న సాంఘిక చిత్రంలోనైనా నటించడానికి నేను కుతూహలపడతాను."

మరొక ప్రశ్న—'వకుళాదేవిగారూ! ఇక్కడి ఫలహారాలు మీకు నచ్చవా—ఇంటినుండి భోజనము తెప్పించుకొంటున్నారు?"

ఈ ప్రశ్నలకు చిరునవ్వుతో వకుళ ఇలా సమాధానము చెప్పింది—"మరేమీ కాదండి, సెట్టుమీద సెట్టుమీద దినమంతా పని చేయాలి దానికి తగినంత శక్తి పొందాలంటే పుష్టికరమైన ఆహారం వుండాలికదా: అందుకే ప్రత్యేకంగా ఇంటినుంచే భోజనము తెప్పించుకొంటాను"

వకుళ భోజనము ముగిసింది. "ఆమె చేతులు కడుగుకొని వచ్చి "క్షమించండి. నాకు కొద్దిసేపటో షూటింగుంది. విశ్రాంతి తీసుకోవాలి" అంది. "థాంక్స్! మళ్ళీ సెట్టుమీద కలుస్తాం" అంటూ 'ప్రెస్సు రిపోర్టర్లు' లేచారు.

"రండి! రండి!" అంటూ దర్శకుడు వకుళాదేవిని సెట్టుమీదకు ఆహ్వానించాడు. గజ్జెలజట్టు సవరించుకొంటూ, 'స్క్రిప్టు' పట్టుకొని రచయితకూడా చేరేడు. దర్శకుని ఆదేశానుసారం ఆనాడు చిత్రీకరించబోయే దృశ్యం తాలూకు కథాసందర్భాన్ని వినిపించసాగేడు — "మధు—రాము— ఆదర్శ దంపతులు. ఇరువురూ విద్యావంతులు సంస్కారవంతులు. రాముకి మధుఅంటే ప్రాణం. ఆమె చేయితోకాక ఏవస్తువైనా అతనికి ఆనందదాయకం కాదు. ఆమె చేతివంటమాట వేరే చెప్పాలా! మధు తన భర్తకోసం అతనికిష్టమైన కూరలతో భోజనం స్వయంగా తయారుచేస్తుంది. అందుకని రోజులాగే ఈనాడు కూడ మధు ఆనందంగా పాడుకొంటూ వంటచేస్తోంది"—

"అంటే, ఇవాళ వంటయింటి సెట్టుమీద 'షూటింగు' అన్నమాట" అని వకుళ పలికింది.

"అవును. ఈ సెట్టు పరిశీలించండి వకుళాదేవి! ప్రాపర్టీమేన్ అంతా సరేను. అయినా స్త్రీ సహజదృష్టితో చూసి లోపాలేమైనా ఉంటే చెప్పండి" అన్నాడు దర్శకుడు.

వకుళ, ఆ సెట్టులో ఓమూల అమర్చబడిన పొయ్యిని గమనించింది దానిప్రక్కన అలమారులో దినుసులు తనిఖీ చేసింది. ఆశ్చర్యంగా దర్శకునివంక తిరిగి "అయ్యా! మీరంతా సవ్యంగా కొలువేశారు. వాస్తవికంగా ఉండాలని సెట్టు వేశారు కాని ముఖ్యమైన అంశమే మరచిపోయేరు" అంది.

"ఏమిటో అది" అన్నారు. అంతా ఒక్కసారి

'చెబుతా ఉండండి" అని 'ప్రాపర్టీ మేన్'ను పిలిచి చెవిలో ఏదో చెప్పింది. "ఒకే" అంటూ అతను బయటకు వెళ్ళి అయిదు నిముషాల్లో తిరిగివచ్చాడు. అతని చేతులలో ఒక సంచిగిన్నె ఉంది. అందులో ఏదో వనస్పతి ఉంది

"ఏమిటి భాయీ! అది?" అని అరిచేడు దర్శకుడు.

"ఏమిటోయీ అది!" అని అరిచేడు రచయిత.

"నిజంకాకే, ఏమిటి మిస్టర్ అది?" అని అరిచింది వకుళ నేత్రాలు మెరయిస్తూ "మీరు తెమ్మని చెప్పిన 'డాల్డా వనస్పతి' యే" అన్నాడు. కొద్దిగా బెదురుతూ ప్రాపర్టీ మేన్.

అతని అజ్ఞానానికి తన సంతాపం సూచించింది వకుళ. "మిస్టర్! నీకు తెలియకపోవచ్చు— కల్తీదారులను, ధూళిని ఆకర్షించే అవకాశం ఉంది కనుక. 'డాల్డా' వనస్పతి ఎప్పుడూ విడిగా అమ్మబడదు. అది సర్వదా సీలు వేయబడిన డబ్బాలలోనే లభిస్తుంది, తెలుసా. ఇప్పుడు తెచ్చిన వనస్పతిని వాపసుచేసి ఒక 'డాల్డా' డబ్బా పట్టుకొనిరా అది పసుపురంగులో ఖర్జూరపు చెట్టు బొమ్మతో ఉంటుంది" అని ఆమె ఉత్తేజంగా ఆదేశించే సరికి 'ప్రాపర్టీ మేన్' మారుమాటలేకుండా అదేపనిగా వెళ్ళేడు, "వకుళాదేవీ! వాస్తవికత సాధనలో మరీ అవధులు దాటుతున్నారేమో?" అన్నాడు దర్శకుడు మృదువుగా.

"మీ మగవాళ్ళు ఎప్పుడూ ఇంతే. ఇలాంటివి స్వల్పవిషయాలని తోసివేస్తారు. మీకేం తెలుసు 'డాల్డా' కోరి పొందదగిన వనస్పతి' ఇలా అని సంగతేమిటో దాని వకుళ సహజోపన్యాస ధోరణిలోకి దిగింది—"ఏ రంధిన వాళ్లకు, వంటలకూ 'డాల్డా'ను మించినది లేదు. ఇది నా అనుభవం. ఖాద్యపదార్థాలను అది రుచ్యంగా చేయడమే కాక ఆరోగ్యకరంగా కూడా చేస్తుంది. భోజన పదార్థాలలోని సహజమాధుర్యాన్ని సుస్వాదుత్వాన్ని వెలికితీసి జిహ్వకందించే అసమానశక్తి 'డాల్డా' కున్నది. అందుకే అదంటే నాకు మక్కువ ఎక్కువ."

"అవును నిజమే" అంటూ దర్శకుడు తాళం వేసేడు ఆమె మాటలకు అంగీకారం సూచించినట్లు, క్షేమ సత్కారం అభినందిస్తూ.

గజ్జెల జట్టు సవరించుకొంటూ రచయిత, హేళనగా ఇలా ప్రశ్నించేడు "వకుళాదేవిగారూ ఉపన్యాసంబాగుంది కాని 'డాల్డా' వనస్పతి డబ్బాలు సెట్టుమీద వాస్తవికత ఎలా పోషించబడుతుందో సెలవిస్తారా?

ఆ వంటయింటి సెట్టులో ఒకమూల అజాగ్రత్తగా వదలివేయబడిన సింహాసనం మీద ఆసీనురాలై వకుళ రచయితకిలా సమాధానం చెప్పింది "మాడండి! సంపన్నుల తప్పిటాలేని వంటయిలు ఉంటుందా? ఆ 'డాల్డా' వనస్పతికూడా వంటింట్లో వుండాలికదా అంతేకాదు, నాలాగే ప్రతిగృహిణీ పిండివంటలకే కాక రోజూ వండేవంటలకు కూడా 'డాల్డా' ఉపయోగిస్తుంది. అటువంటప్పుడు 'డాల్డా' డబ్బాలేని వంటయిలు ఎలా పరిపూర్ణత చెందుతుందో చెప్పండి"

సరిగ్గా అదే సమయానికి ప్రాపర్టీ మేన్ కాగితంలో చుట్టిన ఒక పెద్ద డబ్బా పట్టుకొని వచ్చేడు. అతడా కాగితాన్ని విప్పుతూంటే డబ్బామీద ఖర్జూరపు చెట్టు, సెట్టుమీది దీపాలకాంతిలో ప్రకాశించిం.

"మీ చేతి వంటరుచి చూసేభాగ్యం కల్పిస్తారా, ఒకసారి" అన్నాడు దర్శకుడు వకుళతో.

"తప్పకుండా! దానివల్ల మీకే లాభం. ఎందుకంటే 'డాల్డా' వనస్పతిలో ఎ. డి. విటమిన్లు ఉంటాయి".

'డాల్డా'పై అధిక శ్రద్ధ ఉన్న వకుళాదేవి ఆవేశాన్ని ఇక అరికట్టలేకపోతే లాభం లేదనుకొని దర్శకుడు తొందరగా ఇలా అంటున్నాడు—"శభాష్! వకుళాదేవి శభాష్! మీ వంట చాతుర్యం, మీ నటనా సామర్థ్యంలో సగపాలైనా ఉండి, అందులో కనీసం నాల్గోవంతైనా సహజత్వం కలిగి ఉంటే—"

వకుళ, చిరునవ్వుతో 'షూటింగు'కు సుముఖత చూపించింది.

హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్, బొంబాయి

DL. 24 TL

హరివంశము

కోలాలయింది. తాము మిథిలనుంచివచ్చిన క్రొత్తలో ఇట్టి సంభాషణలు జరిగాయి. తిరిగి ఇన్నాళ్ళ జరిగాయి. ధర్మదకు అది ఊరటగా వుంది. ఎప్పుడూ కృష్ణునితో అంతగా మాట్లాడి యెరుగని ఆవిడ, కేడు, ఆమాటలలో కల్పించుకొని "ఔను నాయనా! అపిల్ల యేమో మాకు తెలియదు. పుట్టిన వెంటనే నీచేతులలో పెట్టేశాము. దాన్ని పాలించ కోరిన వాడవు నువ్వే" నన్నది. అప్పటికి బలరాముడు కూడా దోడ్లోంచి వచ్చాడు. అప్పుడు ధర్మదా యీ మాటలు అంటున్నది. "అవును ధర్మదమ్మగారూ! మీరు చెప్పినమాట నిజమే. అయితే మీరు పిలను వీర్యశుల్కగా నిర్ణయించి స్థిరాయను." అన్నాడు. సంభాషణ ఇట్లా తిరుగుతుందని యెవ్వరూ అనుకోలేదు. రోహిణికి ఇది మరీ విచిత్రమనిపించింది. గోకులనోత్సవము జరిగిన ఇంతకాలానికి తిరిగి ఈ అన్నదమ్ములు మిథిల సంగతి ఎత్తుతున్నారు. కాబట్టి వారు మనస్సులలో యేదో తెల్పుకున్నారు అనుకుని రోహిణీకని ధర్మదనూ జాలి, గ్రహించావా అన్నట్లు నవ్వింది. ఎవ్వరూ అనుకోని విధంగా భగవంతుని నిర్ణయము అభివ్యక్తమయింది. అంతా యెవరి మనస్సులలో వారు ఊరడిల్లారు. నీలమాత్రం ఇంటో తలుపు చాటున ఉండి తనకు భావి అయినవాన్ని మిన్నగ చూస్తూ అంతకుముందు గోపికలు పాడిన పాటను అందుకొని

దిన పరిక్షయే
నీలకుంతలైః
వనరుహాననం
బిభ్రదావృతమ్
ఘనరజస్వలం
దర్శయన్ ముహుః
మనసినః స్మరం
వీరః యచ్ఛసి

అంటూ లోగొంతుకలో పాడుకుంటున్నది. పాడుకుంటూ సిగ్గుపడుతున్నది. సిగ్గుపడుతూ పులకలు కన్పుకొంటున్నది బాలకు ఇన్నినాళ్ళకు మళ్ళీ తనసంగతి గుర్తుకు వచ్చింది. దాని మనస్సు ఇతరభావ విస్మరణంచేత శ్రీకృష్ణుని మూర్తియందే లగ్నమైపోయింది. దాని సంతోషం పట్టరానిదిగా వుంది. శ్రీకృష్ణుడు మందస్మితం చేస్తూ అది వున్న దిక్కుకు చూపులు పరపాడు. కొంటెగా నవ్వుతూ "రోహిణీ తల్లీ! ఇక్కడ ఏమిటో మగువ పాలపు తెలుపు వాసనలు గుబాళిస్తున్నాయి యేమిటి?" అన్నాడు.

రోహిణి గలున నవ్వింది. అంతా గలున నవ్వారు. "మీకంతా నుకువలం కాదా నాయనా?" అన్నది రోహిణి. "ఛా! మీరంతా తల్లులు. మగువ అంటే, యశోదమ్మగారు ఎదో దూరదేశంనుంచి తెప్పించిన తాయిలం వున్నది చూచారూ, అది! ఏమమ్మా! యశోదమ్మా! అవునా? కాదా?" అన్నాడు కృష్ణుడు.

"అవును, అవును" అంటూ యశోద నవ్వింది. ధర్మదవంక చూచి నవ్వింది. ధర్మదముఖం ఆనందంచేత వికసించింది. అదివరకు ఆమె మనస్సులో వున్న అనుమానాలు ఇప్పుడు కొంతవరకు విచిపోయినాయి.

ఈ మాటలు మాట్లాడుకుంటూ అప్పటిదాకా అంతానుంచునే వున్నారు. అప్పుడు కృష్ణుడు యశోదవంక చూచి "ఏమమ్మా! యశోదమ్మా! ఇదేనా మర్యాద! ఇంటికి చుట్టాలు వచ్చారుగదా! కూర్చొమని అనడంగాని, పీటో, చాపో వేయడంగాని లేదు గదా. లేకపోతే మంచం అన్నా వాల్చి కూర్చోమనవు గదా! ఇట్లా అయితే అయినట్టే" అన్నాడు. యశోదకు నవ్వు పొంగుకువచ్చింది. అందరికీ నవ్వువచ్చింది.

"ఎవరు, నాయనా! ఆ చుట్టాలు? ఎక్కడా కన్పించరే!" అంది నవ్వుతూ. అని సంచంవాల్చింది. అంతా కూర్చున్నారు. కూర్చున్న తర్వాత కృష్ణుడు అన్నాడు: "కళ్ళముందర కన్పిస్తూ వుండగా గూడా చుట్టాలు ఎరి అంటున్నది ఈ విడ! చూశారా రోహిణీ తల్లీ! యశోద అంటే ఏమిటనుకున్నారు. మహా గడుసుపిండం."

మళ్ళీ అంతా నవ్వుకున్నారు. కృష్ణుడు మళ్ళీ అన్నాడు "మేము ఎక్కడినించో వచ్చాము. ఇక్కడ ఎవరో అమ్మాయి వుందట. యశోదమ్మగారి మేనకోడలట. బాగుంటుందన్నాయి. చాల ఈడుగా వుంటుందని గూడా విన్నాను. అందుచేత చూచిపోదామని వచ్చాను. వస్తే, ఇక్కడ మర్యాదలు ఇట్లావున్నాయి. రోహిణీతల్లీ! ఇక మనం ఇక్కడ వుండటంకం పదండి. పోదాం." అని చిలిపినవ్వు నవ్వాడు. తిరిగి అంతా నవ్వుకున్నారు.

"అవునుగాని కుంభయ్యగారు కన్పించరేం?" అన్నాడు మళ్ళీ.

"అన్నయ్యతో కలిసి అట్లా వెళ్ళారు" అంది ధర్మద.

"అవును! ఆయనకు ఇక్కడ ఏమి తోస్తుంది. మిథిలలో ఎన్నో పనులు వుంటాయి?" అన్నాడు కృష్ణుడు.

"ఉన్నపని అంతా నీతోనే వుంది" అంది రోహిణి.

"అవును, అవును" అన్నాడు కృష్ణుడు

ఇంతలో నీల మనస్సులో ఎగిరి గంతు వేసింది.

"తవ కథామృతం
తప్త జీవనం
కవిభి రీడితం
కల్మషాపహం
శ్రవణ మంగళం
శ్రీమ దాతతం
భువి గృణంతి యే
భూరిదా జనాః

అంటూ తనలో తను పాడుకుంది. నాట్యహేలగా కదలాడింది దాని కాలి అందెలు సన్నని ధ్వనులు చేశాయి.

"రోహిణీ తల్లీ! ఇంట్లో ఏమిటో చప్పుడౌతోంది!" అన్నాడు కృష్ణుడు.

"అవును! అవును! మగువ పాలుపు తెలిపే నాట్యహేలవేమో" అన్నాడు బలరాముడు.

అంతా గల్లున నవ్వారు.

శ్రీధాముడు దొడ్డిలో పశువులను కట్టి అప్పుడే అక్కడికి వచ్చాడు. వాడికి ఈ నవ్వులు ఎందుకో అర్థం కాలేదు. కాని వాడు గూడా అంతా తెలిసిన వానివలె వారితో కలిసి గలగలా నవ్వాడు.

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

25-5-60 బుధవారం మొదలు
31-5-60 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

వృత్తి, ఉద్యోగాలలో శ్రమ అధికంగా ఉంటుంది. పాటి వారి ఆదరాభిమానాలు లభిస్తవి. సంచారము, ధన వ్యయము అధికంగా ఉంటవి. తలపెట్టిన పనులు సమయంలో నెరవేర్చగలుగుతారు. ప్రయాణాలు సుఖంగా జరగవు. ధన విషయంలో ఇంతకు ముందు కనిపిస్తున్న చిక్కులు తొలగిపోతవి. సంఘంలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. స్వార్థపరులు మీ చుట్టూ చేరకుండా చూచుకోవటం అవసరం. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండదు. మీ బంధుమిత్రులలో ఒకరిద్దరు నిష్కారణంగా మిమ్ములను మోసం చేయటానికి యత్నిస్తారు. జాగ్రత్త. 29, 30 లలో శుభవార్త, ధనప్రాప్తి.

* * *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ప్రస్తుతం మీ మనస్సును మీరు నిగ్రహించుకోవటం అవసరం. ఖర్చులు విపరీతంగా పెరుగుతవి. ఏ పని ప్రారంభించినా మొదట ఉన్నంత ఉత్సాహం తరువాత కనుపించదు. ఇతరుల సలహాలు వినేటప్పుడు చాలా లాభంగా తోచవచ్చు. అంతమాత్రం చేత తొందరపడవలసిన సమయం కాదు. ఉత్తరదిక్కు నుంచి శుభవార్తలు తెలుస్తవి. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. వ్యవహార రంగంలో నిదానం కనుపిస్తుంది. ఇతరులు సహాయం చేస్తారని నమ్ముకుని మీ ప్రయత్నాలలో అశ్రద్ధగా ఉండవద్దు. సమయంలో ఆలోచన తోచక చిన్నమాట బాధపడవలసిన సమయం. 27, 28 లలో కార్యభంగం. సుఖ సౌఖ్యాలకై ఖర్చులు, సంఘ కార్యాలు.

* * *

మిథునం:

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర. పునర్వసు 1. 2. 3 పా.)

ఆడంబరమూ, బాధ్యతలు పెరిగే సమయం. శ్రమను భరించగలుగుతారు. ఇతరుల వద్దనుంచి రావలసినది సకాలంలో వస్తుంది. కోర్టు కచేరీలలో విజయం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో స్వల్పవిషయాలలో పేచీలు వస్తూ ఉంటవి. కాని ముఖ్య కార్యక్రమాలు సక్రమంగా జరిగిపోతూ ఉంటవి. మీకు ప్రత్యేకంగా అనారోగ్యం అంటూ కనుపించదు. కాని, ఉష్ణాధిక్యతవల్ల బాధలు అందువల్ల మీ కార్యక్రమాలలో నిదానము తప్పవు. ఒకపని చేస్తూ, మరొక విషయాన్ని గురించి యోచిస్తూ ఉండటంవల్ల పొరపాట్లు చేసి తిరిగి సవరించుకోవలసిన అవసరం కలుగుతుంది. 25, 26 లలో దండగ ఖర్చులు, త్రిప్పట, వస్తునష్టము.

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 వ పా., పుష్యమి, ఆశ్లేష)

ఈ సమయంలో మీ శ్రమకు తగిన ఫలితం పొందగలుగుతారు. వ్యవహార విషయాలలో మీ బుద్ధి చురుకుగా ప్రకాశిస్తుంది. పాటివారు సాధించలేక విరమించుకున్న పనులు మీ బుద్ధిబలంతో చక్కగా నెరవేర్చగలుగుతారు. విశేషమైన పెట్టుబడితో చేయతగిన కార్యక్రమాలు చక్కగా సంతృప్తికరంగా జరుగుతవి. ధనాదాయం పెరుగుతుంది. అధికారులతో సమావేశం లభిస్తుంది. ప్రయాణాలు సుఖంగా నెరవేరుతవి. వృత్తి ఉద్యోగాలలో మీ శక్తి సామర్థ్యాలతో లభించిన అవకాశాన్ని వినియోగించుకోగలుగుతారు. బంధుమిత్రుల కార్యభారం మీ పైన పడుతుంది. ధనసంబంధమైన లావాదేవీలలో పేచీ వచ్చి సమసిపోతవి. 30 31 తేదులలో సంఘంలో గౌరవం. వస్త్రాభరణ ప్రాప్తి, శుభ కార్యాలు.

గ్రహస్థితి

వృషభంలో సూర్య, బుధ, శుక్రులు; సింహంలో రాహువు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు; మీనంలో అంగారకుడు. వృషభ, మిథున, కర్కాటకాలలో చంద్రుడు.

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఇంతకుముందుకన్నా మీ దర్పము, హోదా పెరుగుతుంది. ఖర్చులు విపరీతంగా ఉన్నా సమర్థించుకోగల అవకాశాలు లభిస్తవి. మీరు ఇతరులకు చెప్పిన మాటను నెరవేర్చుకోగలుగుతారు. విశేషంగా లాభించేటట్లు కనుపించినా చివరకు సామాన్యమైన ఫలితాన్ని మాత్రమే పొందగలుగుతారు. కుటుంబంలో శుభ కార్య ప్రయత్నాలు నెరవేరుతవి. సాహసంతో కూడిన సమయం. మీ మిత్రులు మీకు అన్ని విషయాలలో సహాయము ధనసహాయముకూడా చేయగలుగుతారు. వారాంతంలో విచార వార్తలను వినవలసి వస్తుంది. ధర్మకార్యాలలో పాల్గొంటారు. 29, 30 లలో శుభ సంతోషాలకై ఖర్చులు, అధికారులతో స్నేహం.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1.2 పా)

ఈ వారం అంతా మీ పని [illegible]గా ఉంటుంది. కాని, నిద్ర యము అశ్రమ తక్కువ. ఆదాయం పెరుగుతుంది. ప్రయాణాలు అనుకూలిస్తవి. ఒకానొక స్నేహితుని ప్రోత్సాహంతో మీ సందేహాలు తీరిపోయి కార్యరంగంలో ప్రవేశించగలుగుతారు. సాధ్యమైనంతవరకు ఉద్రేక స్వభావాన్ని తగ్గించుకోవటం మంచిది. కోర్టు కచేరీలలో జయప్రదమైన కాలం. మీ ఆరోగ్యం సరిగా ఉండదు. అధికారులతో అభిప్రాయభేదాలు వచ్చి సర్దుబాటు అవుతవి. జరుగవలసిన పనులు జరుగుతూ ఉంటవి. కాని సందేహాలు మాత్రం మిమ్ములను వదలవు. పిల్లల వలన సంతోష సౌఖ్యాలు లభిస్తవి. అగ్ని, యంత్రాలు మొదలయిన వాటివిషయంలో జాగ్రత్త. 27, 28 లలో వృత్తిలో అభివృద్ధి. శుభవార్తలు, నూతన కార్యక్రమాలు.

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి. విశాఖ 1. 2. 3 పాదాలు)

ఏపని ఎందునిమిత్తం చేస్తారో, ఎంతవరకు చేయాలో ముందుగా నిర్ణయం ఉండదు. ఒకపని చేస్తూ మరొక విషయాన్ని గురించి యోచిస్తూ ఉంటారు. ఏపనీ ఏ వరకు చేదామనే నిశ్చయం ఉండదు. అంతా దైవానుగ్రహం వల్ల జరుగుతూ ఉంటుంది. మధ్యమధ్య సాహసకార్యాల మీదకు మనస్సుపోతూ ఉంటుంది. కాని వెంటనే ఉద్రేకం తగ్గిపోతుంది. ఇతరుల సలహాలు నమ్మి అధిక భారాన్ని పైన పెట్టుకోవద్దు.

నిబ్బరంతో అన్ని పనులు సాధించగలుగుతారు. సాటి వారికంటె పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. వృత్తిలో క్రమక్రమంగా స్థిమితము, ధనాదాయము ఏర్పడుతవి. ఓర్పులేని మీ మిత్రులు కొందరు అపవాదులు కల్పించి ప్రచారంచేస్తారు. 27, 28 లలో అదృష్టసూచనలు, క్రొత్త వారితో స్నేహం. వ్యవహారవిజయం.

* * *

వృశ్చికం:

(విశాఖ4 వపాదం, అనూరాధ, జ్యేష్ఠ).

మీ యోచనలు ఈ కాలంలో చక్కగా ఫలిస్తవి. అయితే మిమ్ముల్ని ప్రోత్సహించి ముందుకు నడిపేవారు ఉండక తప్పదు. కుటుంబంలో గాని, బాహ్యవిషయాలలో గాని సంతృప్తికరమైన కాలం. మీ మాటకు విలువ పెరుగుతుంది. వ్యవహారరంగంలో విజయం సాధిస్తారు. ఇంతకు ముందు ఇతరులకు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోగలుగుతారు. ప్రయాణాలు అనుకూలించగల సమయం. వృత్తిలో కొన్ని మార్పులు కనపించి అందువల్ల అభివృద్ధిపొందగల అవకాశాలున్నవి. మధ్య మధ్య వచ్చే చిన్న చిన్న పేచీలను లెక్క చేయవలసిన పనిలేదు. అన్ని విషయాలలోను ధైర్యం, పట్టుదల అవసరం. 26, 27 లలో కారణం తెలియని ఆందోళన పుణ్యకార్యాలు, దేహశ్రమ.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా.1)

ఒక సమయంలో ఉన్న మనశ్శాంతి మరొక సమయంలో ఉండదు. చిన్న చిన్న పేచీలు వస్తూ ఉంటవి. ఆహార విహారాలలో వచ్చే మార్పులవల్ల మీ ఆరోగ్యం తగ్గుతుంది. అయితే వృత్తి వ్యాపారాలలో పనులు యథాప్రకారంగా సాగిపోతూ ఉంటవి. ఆదాయం పెరగదు. కాని ఖర్చులు మాత్రం విపరీతంగా కనుపిస్తవి. శ్రమ, ఇతరులకు చెప్పిన మాటను కాపాడుకోలేక పోతామనే ఆదుర్దా ఎక్కువ కాగలసూచనలున్నవి. మొత్తంమీద వారం రెండవ భాగంలో కొంతవరకు అనుకూలత కనుపిస్తుంది. గొప్పవారి స్నేహం లభిస్తుంది. మనస్సును కుదుటపరచుకోగలుగుతారు ధనలాభం ఉంటుంది 30, 31 తేదీలలో విశ్రాంతి లేని కార్యక్రమాలు, ధనలాభం, సంచారం.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఇతరుల సలహా, సహాయంకోసం మీరు ఎదురుచూచే సమయంలో మీరే ఇతరులకు ప్రోత్సాహాన్ని కలిగించి సహాయం చేయవలసిన అవసరం కలుగుతుంది. సమయానుకూలంగా నడుచుకోగలుగుతారు. దైవబలం బాగున్నది. బుద్ధిబలంతో అన్ని పనులు సాధించుకుని పదిమందిలో ధైర్యంతో నిలబడగలుగుతారు. ధనసంబంధమైన చిక్కులను క్రమక్రమంగా దాటుకుని పోగలుగుతారు. వ్యవహార రంగంలోకూడా అనుకూలమైన కాలం. కుటుంబంలో శుభపుణ్యకార్యాలు జరుగుతవి. ఖర్చులుమాత్రం మీ అంచనాకు మించిపోతవి. వారాంతంలో బంధువులవద్దనుంచి కష్టవార్తలు తెలుస్తవి. పిల్లల ఆరోగ్యం బాగుండదు. 29, 30 తేదులలో విలాసకార్యక్రమాలు, ధనప్రాప్తి.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా)

మీకు ఇష్టంలేకపోయినా ఆడంబరాన్ని పెంచుకోవలసి వస్తుంది. ప్రతిపనీ జరిగేటట్లు కనిపిస్తుంది, జరుగదు. అంతమాత్రాన విరమించుకోవటానికి వీలుకాదు. కుటుంబంలో అభిప్రాయభేదాలు రాగలసూచనలున్నవి. మనోనిబ్బరం అవసరం. ఇతరులతో కలిసి చేయుపనులలో అనుకూలత, లాభము కనపిస్తవి. ప్రస్తుతం విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు అనుకూలించవు. మోసంజరిగే అవకాశాలున్నాయి. అనేక విషయాలలో ఇతరులు ప్రవేశించకుండా జాగ్రత్తపడటం అవసరం. మీ మనస్సులో ఒకసమయంలో ఉన్న యోచన మరొకసమయంలో ఉండదు. సుఖం తక్కువ. 27, 28 లలో క్రొత్త మనుష్యులతో పరిచయం, సంఘంలో గౌరవం, స్వల్ప ధనలాభం.

* * *


మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

మొదట్లో అంతా అయోమయంగా కనపిస్తుంది. ఏపనియందూ ఉత్సాహము, ఇష్టమూ కనుపించవు. కాని తీరా ఇతరుల పట్టుదలవల్ల ప్రవేశించిన తరువాత మీ సందేహాలు తొలగిపోతవి. అన్నివిధాలా అనుకూలమైన సమయం. అయితే తొందరపడి. ఎవ్వరినీ నొప్పించవద్దు. ధనాదాయం బాగుంటుంది కోర్టుకచేరీలలో మీ కోరికలు ఫలిస్తవి. ఈ సమయంలో పైకి ఆడంబరం లేకుండానే మీపనిని సాధించుకోగలుగుతారు. ఆదాయంకూడా బాగుంటుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం సరిగా ఉండదు. మొత్తంమీద మనస్సును నిమితపరుచుకుని ధైర్యంతో ప్రవర్తించటంవల్ల అనేక విషయాలలో ముందుకు పోగలుగుతారు. 29, 30 తేగులలో వినోద కార్యక్రమాలు, అధికారులతో పరిచయం. ధర్మకార్యాలు.

★

రాబిన్ హుడ్



16

గట్టివాళ్ళందర్నీ చేర్చి దిట్టమైన సైన్యం తయారుచేసిన రాబిన్ హుడ్ ఇప్పుడు మళ్ళీ షెర్వుడ్ లోకి వచ్చేశాడు. ఆ సైన్యం అలా తయారయేసరికి వరికి దొరలంతా దొంగతనం మానేసి బుద్ధి తెచ్చుకున్నారు దాంతో రాబిన్ పేరు చెబితే హడలిపోయింది దేశం! అదిరిపోయింది దొరల్లో దొంగల ముఠా! అలాంటి సైన్యాన్ని జాన్ రాజుకు అప్పజెప్పి సొంత రాజ్యానికి వచ్చేశాడు రాబిన్.

ఒకానొక రోజున ఎండ ఎండలా మండిపోతోంది. గుండె ఎండకు ఎండిపోతోంది. దాహంగా వుండి మంచి నీళ్ళు తాగినా చల్లారడం లేదు.

"అన్నం తిందాం రా దొరా" అంటూ లిటిల్ జాన్ వచ్చి రాబిన్ ని పిలిచాడు.

"చూడు జాన్, ఇవాళ తిథేమిటో నాకు తెలీదు కాని అతిథిలేనిదే అన్నానికి రాను. ఛో. పోయి దూరంచి పావు తారు ఎవరయినా దారినిపోతుంటే తీసుకురండి. బంతిలో వినందుగా విందు తినిపిద్దాం. బీదల్ని బాది సంపాదించిన డబ్బులు కురిపిద్దాం." అన్నాడు రాబిన్.


కళ్ళు చిరతలాడే ఎండలో జాన్ అడవిదారిని చాలా దూరంపోయాడు. దూరాన ఉషార్ వేషంలో ఉసూరుమంటున్న ఆసామీ ఒకడు కనిపించాడు. అతను గుర్రంమీద ఎక్కి నేలచూపు చూస్తూ అడ్డగోలుగా వస్తున్నాడు. ఆ గుర్రం తాబేలు నడక నడుస్తోంది. అతను కూచుని కునికిపాట్లు పడుతున్నట్లున్నాడు.

శుభశ్రీ

లిటిల్ జాన్ ఆసామీ దగ్గరకు వెళ్లాడు. "ఖులాసాగా ఉన్నారా! రండి రండి" అన్నాడు పిలవని పేరంటానికి పిలుస్తున్నట్లు.

ఒకసారి జాలిగా బద్ధకంగా జాన్ ముఖం చూశాడు ఆసామీ.

అతన్ని చూస్తే జాలి వేసింది



జాన్ కి. జాలి జమాగా వేషం బనాయించినట్లుంది అతని వేషం.

జాన్ వెళ్ళి గుర్రం కళ్ళెం పట్టుకున్నాడు. "ఏమండీ. అంతదిగులుగా ఉన్నారు? ఏమిటా బాధ? ఏమిటా కథ?" అన్నాడు.

బదులు చెప్పలేదు ఆసామీ.

"ఓ సామీ! ఏమిటిది? బదులు చెప్పవేమిటి—నీలో నువ్వు ఏదో ఇదైపోతా వెక్కడి ఖర్మ. పరాయివాణ్ణి కాదు మనం మనం ఇచ్చిపుచ్చుకునే వాళ్ళమే. ఇవాళ మా రాజ్యంలో ధుమ్ధుమాయమానంగా విందు చేస్తున్నాం. మా రాజు కీ రోజు నువ్వు తోడుగా రా" అని గుర్రాన్ని నడిపించడం మొదలెట్టాడు జాన్.

"అరెరెరెరే...ఏమిటోయ్ నీ గొడవ - నా దిగుల్తో నే ఛస్తుంటే విందేమిటి నా ఖాద విందూ లేదు ఏమీ లేదు వదిలిపెట్టు ముందు," అన్నాడు ఆసామీ.

"భలేవాడివి ముత్తానికి - అవతల మాదొర నీకోసం కనిపెట్టుకు కూచుంటేనూ..." అంటూ దీర్ఘం తీశాడు జాన్.

"ఎవరోయ్ మీ దొర? - ఏమిటి నాకీ చర?" అనిఅడిగాడు ఆసామీ.

"రాబిన్ హుడ్" అన్నాడు లిటిల్ జాన్.

"అర్ రెరె చెప్పవేమోయ్ గొడవ! సరె సరె. పద పద— షెర్‌వుడ్‌లోకి నే వచ్చిందే అందుకోసం" అని తొందరపెట్టాడు ఆసామీ.

"ఆగవయ్యా గోల-నీతో అంతా గొడవ! ఏదొచ్చినా కష్టమే నీతో" అని విసుక్కున్నట్టు నసుక్కున్నాడు లిటిల్ జాన్.

ఆసామీ విందులో మూగనోము పట్టినా సాగించారంతా. అంతా అయింతర్వాత తిన్నదానికి బదులు జేబులో వున్నదంతా కక్కమన్నారు. చిక్కుముహం వేశాడు ఆసామీ.

"ఒట్టుపెట్టి చెబుతున్నా నాదంటూ ఈ లోకంలో పదిమార్కుల సొమ్ము కూడా లేదు. అర్ధాంతరంగా వచ్చిన నా దరిద్రానికి నీటు దుస్తులు వేసి వేషం బనాయించా. ఉన్నదేదో తీసుకోండి." అంటూ జేబులోంచి పది మార్కులూ తీసి బయట పెట్టాడు.

రాబిన్‌కి జాలి కలిగింది.

"ఇంతకూ ఏం జరిగిందీ? మిత్రమా ఏమిటి నీ కథ?" అంటూ అడిగాడు రాబిన్.

"ఏం చెప్పను? చెప్పేందుకేం ఉంది" అన్నాడు ఆసామీ.

"అదే ఆ వున్నదేదో ఆ కాస్తా చెప్పు. వస్తాయించక. ఏదైనా బాధాకరమైంది చెప్పేటప్పుడు అదే లేవరస-కానీ" అన్నాడు ఫ్రయర్ టక్.

కొంతసేపయింతర్వాత "ఇదీ నా కథ" అంటూ ముగించి ముడుచుక్కూచున్నాడు ఆసామీ. అందరికీ ధలే జాలివేసింది.

ఆసామీ పేరు రిచర్డ్ ఆఫ్‌లీ. యార్క్‌షైర్ పరగణాలో సెంట్ పీలిస్ ఆబీ దగ్గర అతనికి ఒక కోట ఉంది. ఈ ఆసామీ కొడుకు మాంచి పడుచుదనం మత్తులో గమ్మత్తుగా ఓ పిల్లదానితో నేస్తం కట్టాడు. ఆ నేస్తంతో అతను చావదస్తంలో పడిపోయాడు. మత్తులో ఆ స్నేహానికి కిమ్మత్తు లేదనుకున్నాడు. ఖర్మం చాలక ఓ నార్మన్ జమీందారు కొడుకు డేగలా వచ్చి ఆ పిల్లను ఎత్తుకుపోయి పెళ్లి చేసేసుకున్నాడు. అతనికి వళ్లు మండిపోయింది. ఆ కోపంలో వళ్ళు తెలీక వెళ్ళి ఆ జమీందార్ని గొంతునొక్కి చంపేశాడు...

ఈ గొడవలోకి షెరీఫ్ పేరిట

మేషము - సింహము

శ్రీనివాస కాశ్యప

మందనుంచొక మేషము
నందు చేసుకుపోయెను
ఆకులలములు మేయుచు
అది,గమించెను దూరము.

కావరిది గమనించకే
కసము మేకల నన్నిటి
మళ్ళవేసెను ఇంటికి
మరచిపోయెను దానిని.

కొంతసేపా మేషము
చింతసేయుచు తిరిగెను.
మందపోయిన మార్గము
ఎందుకానకపోయెను.

సూర్యుడస్తరని రూపుతో
సూక్ష్మ కాంతిని చూపుతూ
పడమటను కన్పించెను
ప్రొద్దు క్రుంకగజొచ్చెను.

ఇంతలో ఒక సింహము
కొంతదవ్వున తోచెను
మేకపోతది చూచెను
మేని గడగడ లాడెను!

దాని నోటను పడకను
లేని ధైర్యముతోడను
తన్ను తా రక్షించుకోగా
పన్నె యుక్తిని మేషమూ.

సింహరాజును వచ్చెనూ
చిన్న నగవును నవ్వెనూ
మేకతో మాటాడెను
మీసములు మెలివేసెను!

గడ్డమును సవరించుచూ
దొడ్డనవ్వును నవ్వుచూ
మేకపోతని యిట్టులూ
మేఘు డురిమినయట్టులు,

"కోరి గజములు కొన్నిటీ -
నూరు తింటిని పులులనూ,
సింహ మొక్కటి దక్కితే
తీసివేయుదు గడ్డమూ!"

అనుచు పలుకగ మేషమూ
హడలిపోయెను సింహమూ
దక్కితన ప్రాణాలు అనుకొని
పిక్కబలమును చూపెను!!

సంతసించెను మేషమూ
గంతు లేసెను మేషమూ
తారసిల్లిన మరణభీతిని
చేరనీయక సాగెను!

తెలివితేటలు ఉన్నవానికి
తెలియకే చేకూరు శుభములు
కాన తొందరబాని ముందర
లేని భీతిని పొందకూడదు!

★ రాబిన్‌హుడ్ ★

ప్రవేశించిన చట్టం ఈ పడుచువాడూ చావాల్సిందే అని తీర్పు చెప్పింది. చంపినవాణ్ని చంపాలంది చట్టం. చట్టం ఎంత కట్టుదిట్టం ఐనా డబ్బున్నవాళ్ళ కది చుట్టం కనక ఓ పట్టాన ఊర్కోక ఇలా అంది షెరీఫ్: "చంపినవాడు బతుకాలంటే చచ్చినంత నష్ట పరిహారం చెల్లించాలి. జరిమానా చెల్లించాలి."

కొడుకు బతకటం కోసం ఉన్న కోటా, కోనేరూ, పొలం, పుట్రా, పాడీ, బీడూ, తోటా, పేటా, చెంబూ చెట్రా అన్నీ వేలం పాడేశాడు ఆసామీ. ఇంకా నాలుగొందల పౌన్లు బాకీ మిగిలింది. సెంట్ మేరీస్ చర్చిలో ఓ మతాధికారి ఉన్నాడు. అతనిదగ్గర ఆ డబ్బుతీసుకుని చట్టానికి కట్టపెట్టమంది షెరీఫ్! అప్పుగా తీసుకున్న ఆడబ్బు దబ్బున తిరిగిచ్చెయ్యమంది. చట్టాని కయితే చెల్లించాడు ఆసామీ. మతాధికారికి అనుకున్న గడువులో యివ్వలేకపోయాడు.

తీసుకున్న డబ్బు వెంటనే ఇవ్వలేక పడే సగమతం—శత్రుమతం అనుకునే మతాధికారి—తన చుట్టమైన చట్టంతో చెప్పి ఆసామీ కొడుకును చంపిస్తాడు.

ఈ కథకే అందరూ జాలిపడ్డారు. కడ్డవాళ్లు 'జాలిగుంట' లోంచి లేవలేకపోయారు. ఇప్పుడు ఉన్నట్టుండి ఆశ్చర్యపడ్డారు.

"నీ కొడుకొచ్చిన భయం మరేం లేదు. నేనున్నాను" అన్నాడు గంభీరంగా రాబిన్. "నీకు నాలుగొందల పౌన్లేగా కావల్సింది. సరే తీస్కో. చూడూ. మరో నాలుగొందలు కూడా ఉంచు. నువ్వూ మీ వాడూ మంచిబట్టలు కూడా కుట్టించుకుని ఈ డబ్బుతో లాభసాటి అయిన వ్యాపారం ఓటిపెట్టండి. లాభాలు కొట్టండి. సంవత్సరంలోగా నా బాకీ తీర్చండి. ఒక్కటే షరతు. వడ్డీ పుచ్చుకునే పొరబాటు అలవాటు మనకి లేదు. వెరిచేదు అన్నాడు రాబిన్.

ఆసామీ ఏమీ తెలియని ఆశ్చర్యంలో మునిగిపోయి ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. ఆనందంలో మాట పెగిలి రాలేదు.

"భగవంతుడు నిన్ను రక్షించుగాక! వెయ్యేళ్లు వర్ధిల్లు రాబిన్" అన్నాయి అతనికళ్లు. ఆ మాటే మాటగా అనలేకపోయాయి అతని పెదవులు.

ఎనిమిది వందల పౌన్ల మూట ఆసామీ చేతులో పెడుతూ, "ఈ మూట నీ నిజాయితీకి పరీక్ష" అన్నాడు రాబిన్.

"సంవత్సరంలోగా చేసిన మేలు మరువలేదని ఋజువుగా ఈ మూట తిరిగి నా చేతికివ్వాలి - సరే. ఇహ నువ్విప్పుడు వెళ్ళిపోవచ్చు" అన్నాడు.

"ఇది మే 25 వ తేదీ. బతికి బాగుంటే ఈ మూటే ఈ చోటే నీ చేతే నేనే ఉంచుతాను. సరిగ్గా సంవత్సరానికి వస్తా" అంటూ ఆ ఒక్కసంవత్సరంలోకీ వెళ్లిపోయాడు రాబిన్.

గిర్రున యిట్టే తిరిగి చక్కా వచ్చింది ఏడాదిని! 'దీని ముచ్చ మాయ - మాయదారి కాలం' అనిపించింది రాబిన్‌కి.

ఫ్రయర్ వచ్చి "రాబిన్ - ఇవాళే మే 25, తెల్లారింది. ఈ ఎండ చల్లారేలోగా అలనాటి ఆసామీ రావాలి". అన్నాడు.

చకచకచకా ఆలోచన లేవో పరిగెత్తాయి రాబిన్ బుర్రలో!

టకటకటకా చెవుల్లో మోగుతూ ఓ గుర్రాలదండు వచ్చింది. వంద మంది వీరులూ వాళ్ల మధ్య నించి అలనాటి ఆసామీ మిసమిసలాడుతూ వచ్చాడు. ముందు రాబిన్‌హుడ్ చెయ్యి ముద్దెట్టుకొని ముద్దొచ్చే రత్నాలు చెక్కిన బంగారు బాణం యిచ్చాడు. ఎనిమిదొందల పౌనుల మూటనీ అన్నమాటగా అప్పచెప్పాడు. లిటిల్ జాన్‌కి మాంచి గుర్రం, ఫ్రయర్ టక్‌కి తినుబండారాలూ యిచ్చాడు. దండు దండుకూ దండిగా తిండి తెచ్చి పెట్టారు.

వెయ్యేళ్లు బతకమన్నట్టు చేతులు బుజాలపై వేసి దీవించాడు రాబిన్.

'అయితే గిరుకా ఈ ఏడాదిలోనూ ఏమేం చేశావు' అన్నాడు రాబిన్.

'చట్టంగారి చుట్టంగారికి వ్వాల్సింది యిచ్చేసి రకరకాల వ్యాపారాలు నేనూ మావాడూ చేశాం, నీబాకీ నీకు తీర్చనే లేకపోయాం. అన్నమాట తీర్చుకున్నాం అంతే' అన్నారు ఆసామీ.

"ఇప్పుడు నీబాకీ తీరుస్తాను" ఆ వందమందివీరుల్నీ, తనకొడుకునీ రాబిన్‌కి అప్పచెప్పాడు. 'ఇదిగో నీ కొడుకు' అన్నాడు తృప్తిగా.

రాబిన్‌తోబాటు అందరికీ ఆ మే 25 - బతే చల్లగా, హాయిగా, ఉందనిపించింది.

(సశేషం)

జ్యోతిశ్శాస్త్రం సత్యమే

(9-వ పేజీ తరువాయి)

లున్నాయి. వీటిలో భవిష్యన్నిర్ణయంలో ప్రాచీన మహర్షులు వివిధ పద్ధతులు రూపొందించారు. ఈ నాడీపద్ధతి దక్షిణదేశంలో బాగా ప్రచారంలో ఉన్నది అయితే ప్రస్తుతం దీనికి సంబంధించిన అమూల్య గ్రంథాలు కొన్ని కేవలం ధనార్జన తప్ప వేరే లక్ష్యం లేని కొందరు పండితమ్మన్యుల చేతుల్లో పడ్డాయి. వారు తమకు తోచిన వ్యాఖ్యానాలతో శ్రీ చంద్రగారికి పామునీ, బాంబునీ ఫలితాలు చెప్పారు కాబోలు! అవి పట్టుకొని మొత్తం నాడీపద్ధతి అంతా అపహాస్యం చేశారు! ఈ నాడీ గ్రంథాలలో జాతక సమన్వయం చాలా క్లిష్టమయిన సమస్య! ఇది సరిగా జరిగితే ఫలితాలత్యద్భుతంగా తార్కాణాలిస్తాయి. లేకపోతే పేర్ల దగ్గరనించి అన్నీ సందేహాలే!

ఇక భాస్కరాచార్యుడు కుమార్తె వివాహానికి శేనో ముహూర్తం పెట్టుకున్నాడని, దానివల్ల ఆ చిన్నదానికి వైధవ్యం సంప్రాప్తించినదనీ, అద్దాన ఆయనగునవన్ను విడిగినవనీ శ్రీ చంద్రం గారంటున్నారు! ఇలాంటి కొన్ని లేని కట్టుకథలతో మొత్తం మీద జ్యోతిషం మీదగు మెత్తి పొయ్యడం న్యాయ్యమేనా? పరాశరుడు, ఉశనస్సు, ఆపస్తంబుడు మొదలైన వారి స్మృతి నిషిద్ధ కాలంలో జేశారని శ్రీ చంద్ర అంటున్నారు! మరి ఆ పరాశర పద్ధతి అనుసరించిన 'జాతక చంద్రిక'లోనే జ్యోతిష ప్రశంస వినబడుతున్నదే!

'కలౌ పారాశరీ హోరా
ప్రత్యక్ష ఫలదాయినీ।
తస్మాత్ కరోత్యనుమేయం
జన్మకాల శుభాశుభం!'

'కలిలో పరాశర పద్ధతి ప్రత్యక్ష ఫలితమని ఉద్ఘోషిస్తున్నది! శుభాశుభ ఫలితాలు ఈ ప్రమాణం అనుసరించి గ్రహించవలసినది' అని దీని భావం! అయితే శ్రీ చంద్రగారు గ్రంథాలేవిటి చూస్తారు! చివరికి ఆ ఋషి వేరు ఈ ఋషి వేరు అంటారేమో వారు!

వరాహమిహిరుడు దైవజ్ఞులను ప్రపంచజ్ఞానంతో వ్యవహరించమన్నారని శ్రీచంద్రగారు చెప్తున్నారు. అది నిజమే! అది ఆ మహామహుని దూరదృష్టికి నిదర్శనము అంతే కాదు! ప్రతి అల్ప విషయము ఈ శాస్త్రం నిరూపించలేక పోవచ్చునని కూడా జాతక చంద్రిక హెచ్చరిస్తున్నది ఈ హెచ్చరిక ప్రాచీనుల నూతన శాస్త్రీయ దృష్టికి, సత్యాన్వేషణ దీక్షకు ఒక తార్కాణం.

'ఫలాని గ్రహచారేణ సూచయంతి మనీషిణః కో వక్తా తారతమ్యస్య తమేకం వేధసంవినా!'

జ్యోతిర్విద్వాంసులు గ్రహగతిని బట్టి ఫలితాలు సూచించగలరు! అంతేగాని నాటి స్థల, తారతమ్యం ఆ బ్రహ్మ తప్ప వేరెవ్వరు వక్కాణించగలరు? అని దీని భావం.

ప్రాచీన జ్యోతిష విద్వాంసులు తమ గ్రంథాలలోను నూతనమైన తార్కిక దృక్పథంతో ఈ శాస్త్రలక్ష్యాలు, అవధులు, ప్రయోజనాలు స్పష్టంగా నిర్దేశించారు. జ్యోతిష విజ్ఞానం వల్ల అశుభఫలితాలు కలగబోతున్నవని ముందుగానే గ్రహించుకొని వాటికి తగిన గ్రహశాంతులు, జపాలు మొదలయినవని ప్రారంభించవలసినదని ఆదేశించారు వీటివల్ల అశుభఫలితాలు కొంతవరకు మాత్రమే తొలగగలవని విస్పష్టంగా చెప్తున్నారు! ఆయా గ్రహాల దుష్ప్రభావాల ఉపశాంతులకు వైదిక మంత్రాలు కూడా కొన్ని నిర్దేశించారు. ఆ మంత్రాలకే ఆర్యసమాజికులు దయానంద సరస్వతి తమ మతసృష్టిలో ప్రత్యేక వ్యాఖ్యానాలు రచించుకొన్నారు! అవే శ్రీ చంద్రగారు జ్యోతిష ఖండనానికి ఉపయోగించుకొన్నారు!

సుప్రసిద్ధ వైజ్ఞానికులు కొందరు తమ అపూర్వ పాండిత్యంతో విశిష్ట శాస్త్రజ్ఞానంతో దుస్సాధ్య రోగాలెన్నో కుదురుస్తున్నారు. కాయకష్టులా మానవాళికి సాయపడుతున్నారు. అదేవిధంగా దైవజ్ఞులు, నిరుపమాన సంపత్తితో భవిష్యత్కాల విజ్ఞానంతో మానవుల కష్టసుఖాలు నిర్దేశించి హెచ్చరిస్తున్నారు. దుఃఖఫలితాలు తొలగించుకునే మార్గాలు సూచిస్తున్నారు! మంగళ పరిణామాలు చెప్తూ మానవుని ముందడుగు అడుగడుగునా [illegible] ఇచ్చి నూతనోత్సాహం కలిగిస్తున్నారు. ఇందువల్లనే మన దేశంలోనే కాక ప్రపంచంలో అంతటా జ్యోతిష వేత్తల సంఖ్య జిజ్ఞాసువుల సంఖ్య నానాటికీ పెరుగుతున్నది! నాకున్న జ్యోతిశ్శాస్త్ర పరిచయంతో నేనెన్నో జాతక చక్రాలు పరిశీలించాను. ఇందువల్ల నాకీ శాస్త్రంమీద కౌతూహలము, గౌరవము క్రమక్రమంగా ద్విగుణవృద్ధి పొందుతున్నాయి. నా వ్యాసం చదివిన తర్వాతనయినా విజ్ఞులు శ్రీ చంద్ర తమ అభిప్రాయాలు మార్చుకోగలరని వినూతనావేశంతో ఆ శాస్త్రం లోతులు ఇంకా బాగా ఆకళింపు చేసుకోగలరని గట్టిగా నమ్ముతున్నాను. ★

గమనిక

అనివార్య కారణాలవల్ల ఈ వారం 'ప్రతిభ' ప్రకటించడం జరుగలేదు.

★ ఉత్తరాలు ★

(3-వ పేజీ తరువాయి)

ఒక్క ప్రాముఖ్యత, జనాభా, వైశాల్యము పొందలగు ముఖ్య విషయముల గురించి వేయవలెనని నా యుద్దేశ్యము. ఒక్కొక్క రాష్ట్రము గురించి ఒక్కొక్క పత్రికలో వేయుమని నా సలహా.

వాసంశెట్టి సూర్యం,
(కాకినాడ)

పత్రిక రావడం తడవు ముందుగా "ఉత్తరాలు" ఒకసారి పూర్తిగా చదివితే గాని మిగిలినవి చూసే బుద్ధి పుట్టదు.

టి. పార్వతి (కాకినాడ)

* * *

వి. ఫుల్లవాంబగారు వ్రాసిన "ఆడవాళ్లూ దీక్షలూ" అను వ్యాసము బాగుంది. ఈనాటి సంఘములో పెండ్లి కుమారుల తండ్రిగారు కట్నాల దగ్గర బేరాలు చూపి ఆమె చెప్పవలసినదంతా పూర్తిగా చెప్పలేకపోయారు.

ఆడువారికి చదువు అవసరమని నేను కూడా వారితో ఏకీభవిస్తాను. కాని చదువు కొనడము "విజ్ఞానము కొరకన్నారు" కాదు "ఈ రోజులలో అమ్మాయిల చదువు పూర్తిగా కట్నాల తగ్గింపు కొరకని" నా అభిప్రాయము. మొత్తము మీద వ్యాసం బాగుంది.

డి. నరసింహులు (చింతకొమ్మదిన్నె, కడప తాలూకా)

* * *

"ఆడవాళ్లూ-దీక్షలు" అన్న వ్యాసం బాగుంది. నేటి సంఘంలోని లోపాలను వారు ఎంతో చక్కగా విమర్శించినారు.

సావిత్రిదేవి (మండపా)

* * *

'నేపథ్య సంగీతం'కు కంటె న్యాయ అనిశ్చితి చదువుకోండి అయినా "నేపథ్య సంగీతాన్ని" కొనసాగించ గోర్తాను.

"శ్రీవాణి" (విజయనగరం)

* * *

"ఆడవాళ్లూ-దీక్షలు" అను శీర్షిక ఏమంత బాగాలేదు. ఈమెను గాభరా ఎక్కువ కాబోలు. అందుకనే పుల్‌స్టాపు లేకుండా వ్రాశారు. ఇది ఎప్పుడయిపోతుందా రా అన్నట్లే ఉంటుంది దీనిని చదివినప్పుడు.

కె. చంద్రశేఖర రావు-(హైదరాబాద్)

* * *

'తీయని కలలూ, తీరైన కాపురాలు' వ్యాసం ఎంతో ఆకర్షించింది. వైవాహిక జీవితంలోని స్త్రీ నడకను చక్కగా వర్ణించిన శ్రీ బోయిన కనకయ్య గారికి ఈ పత్రిక ద్వారా నా అభినందనలు తెలుప గోర్తాను.

శిలా నాగ కోటేశ్వరరావు,
(గుంటుగోలను.)

* * *

"తీయనికలలూ తీరైన కాపురాలు" అనే వ్యాసాన్ని చదివి చాల సంతోషించాను. ఇలాంటి వ్యాసాల్ని చదివేవారైనా ఎవరి తప్పు వారు తెలుసుకోగలరు.

పి. చిరంజీవులు, గుంటూరు.

* * *

గమనిక

గతవారం పత్రిక 41 పుటలో టేబుల్ క్లాత్ పై డిజైను వేసినవారు శ్రీమతి నాగరత్నం రామకృష్ణ అని గ్రహించ ప్రార్థన.

మాతృసప్తకం

(11-వ పేజీ తరువాయి)

కూడా ఆలోచిస్తోంది.

'ఈయనతో మరీ మనసులో గుద్దులాటయిపోతోంది. స్పష్టంగా వ్యవహరించడం చేతకాదల్లేవుంది మనిషికి! ఫలానాచోటికి వెళ్తున్నాము, అక్కడ ఫలానా వాళ్ళున్నారని చెబితే ఈయన గౌరవానికి హానివస్తుందేమో! ఏనా యింత బింకమెందుకో! నాన్నగారేమనుకున్నారో మరి!...'

సుమిత్ర రామకృష్ణవైపు చూచింది. ఒక్క ఆలోచనతో తనకేమీ సంబంధంలేనట్లు అతడు సూట్‌కేసుకు ఆనుకుని వారపత్రిక చదువుకుంటున్నాడు.

సుమిత్ర ఆలోచనలీసారి సూట్‌కేసు పైకి ప్రవహించాయి.

నిన్నటి పొద్దున్న తొమ్మిదిగంటల కనగా బజారుకు వెళ్ళి ఏదో కొనుక్కొని ఈయన పదకొండుగంటలకు యింటికి తిరిగొచ్చారు. ఎందుకండీ అంటే ప్రయాణానికన్నారు. ఆయనలా బయటికి వెళ్ళగానే తను పెట్టె తెరిచి చూచింది. పెట్టెలో ఏడు కొత్త చీరలున్నాయి! లేలేత అరిటాకులాంటి చేత. అన్నీ చేనేతచీరలే. మళ్ళీ వాటికి తగిన రవికలగుడ్డలుకూడా! చూచిన కొద్దీ యింకా చూడాలని బుద్ధయింది. ఆ చీరలు ఎవరికోసం కొనబడ్డాయో తెలుసుకోవాలన్న కుతూహలమెంతో తనకెంతో వుంది. కానీ అడిగితే సరైన జవాబు వస్తుందన్న నమ్మకమేమిటి? పోనీలే, ఆయన చెప్పకపోతారా అని తను వూరుకుంది. కానీ ఏదీ, ఆయన మాటల్లో ఆ చీరల ప్రస్తావనే రాదే!...

'ఆయన సైకాలజీ లెక్చరర్ అయిపోతారమ్మ మరీనూ! అందుకే గాబును కడుపులో'

* * *

సుమిత్రను వెంటబెట్టుకుని రామకృష్ణ పానగల్ రాజవీధి గుండా నడవసాగాడు. వెనకవెంట కుర్రాడొకడు ట్రంకూ, పక్కా తీసుకొస్తున్నాడు.

"ఐతే వెళ్ళేంతదూరం యిలా నడచి వెళ్ళకపోతే ఏం లేదండీ!" అంది సుమిత్ర.

"ఎందుకూ! ఇక్కడే కృష్ణా మెటల్ ఫ్యాక్టరీకి నాలుగో యింట్లోనే సుబ్బరామయ్యగారి నివాసం..." అన్నాడు రామకృష్ణ.

సుమిత్రను మూడంకణాల పెంకుటింటి ఎదుట వసారాలో నిలబెట్టి రామకృష్ణ లోపలికి వెళ్ళాడు. అడుగుల సవ్వడి విని "ఎవరు బాబూ!" అంటూ ఓ ముత్తయిదువ వంటగదిలోనుంచి ఇవతలికి వచ్చింది.

"బాగున్నావా పెద్దమ్మా" అన్నాడు రామకృష్ణ.

"నువ్వా నాయనా! ఇదేనా రావడం? కూర్చో కూర్చో. పెళ్ళి పత్రిక వచ్చింది. రావాలనుకున్నాం. కాని ప్రయాణం కుదిరింది కాదు..." కట్టలు తెంచుకున్న సంబరంలో ఎక్కడా తెప్పరిల్లకుండా మాట్లాడుకుపోతోంది ఆ ముత్తయిదువ.

"నేనొక్కణ్ణేగాదు పెద్దమ్మా! కోడల్ని కూడా తీసుకొచ్చాను..." అన్నాడు రామకృష్ణ.

"ఏదీ, ఎక్కడ! మంచిపని చేశావులే నాయనా! అమ్మాయిని వసారాలో నిలబెట్టి వచ్చావటనూ! రామ్మా లోపలికిరా" అంటూ ఆవిడ సుమిత్రను సాదరంగా ఆహ్వానించింది.

రామకృష్ణ కుర్చీలో కూర్చున్నాడు. సుమిత్ర చాపపై కూర్చుంది. డబ్బులు తీసుకుని కుర్రాడు వెళ్ళిపోయాడు.

చుట్టాలొచ్చిన వుత్సాహంలో గృహిణికి ఏం చేయడానికీ పాలుపోవడం లేదు. ఆమె ఒకటి రెండుసార్లు వంటగదిలోకి వెళ్ళింది. మళ్ళీ బయటికివచ్చి ఏదో కొనదలిచి వున్నట్టుండి పెరట్లోకి వెళ్ళింది. అంతలో తిరిగి వచ్చి వీధి కడపలో నిల్చుని ప్రక్కయింటి కుర్రాణ్ణి పిలిచింది.

"ఏం కావాలి పెద్దమ్మా?" అన్నాడు రామకృష్ణ.

"కుర్రాణ్ణి బజారుకు పంపిద్దామని..."

"ఏం కావాలో నాతో చెప్పకూడదూ?"

పెద్దమ్మ కాసేపు తటపటాయించి "కాఫీ పొడి అయిపోయింది బాబూ!" అంది.

"ఇమ్మాత్రానికి ప్రక్కయింటి కుర్రాడెందుకు! క్షణంలో వస్తాను" అంటూ రామకృష్ణ చరచరా బజారువైపు వెళ్ళిపోయాడు.

అతడు తిరిగి వచ్చేసరికి పెద్దమ్మ సుమిత్రను మాటల్లోకి దింపగలిగింది.

"అదేమిటో నాయనా! నువ్విలా తయారౌతావని నేనేనాడూ అనుకోలేదు! బొత్తిగా మనిషి మాట్లాడక పోతే అమ్మాయి దిగులుపడదూ! తీరా యిక్కడికి వచ్చాకా ఎక్కడికి వెళ్తున్నది తెలియదట్నా అమ్మాయికి!"

"ఇది మరీ బాగుంది పెద్దమ్మా! సుజాత కేలాగూ అత్తగారు లేకపోయారు. కోడలింటికి కాస్త చూపిద్దామని యిక్కడికి పిలుచుకొస్తే మీరత్తాకోడళ్ళు ఒకటై పోయారన్నమాట!" రామకృష్ణ బిగ్గరగా నవ్వేశాడు. అతనితోబాటు సుమిత్ర, పెద్దమ్మకూడా నవ్వేశారు.

మధ్యాహ్నం భోజనానికి సుబ్బరామయ్యగారు యింటికివచ్చారు. రామకృష్ణను చూడగానే ఆయనకు ప్రాణం లేచి వచ్చినట్లయింది. భోజనానంతరం ఆఫీసుకు సెలవు చీటీ వ్రాసిపంపి రామకృష్ణ దగ్గర పూర్వ స్మృతులు నెమరు వేసుకుంటూ కూర్చున్నారు. సుమిత్రకూడా సాయం చేయడంవల్ల పెద్దమ్మ సాయంత్రం అరగంటలోపల వంట ముగించింది. అందరూ కలిసి దేవాలయానికి వెళ్ళారు. ఆరోజు శుక్రవారం.. బంగారు చీరలో జ్ఞానప్రసూనాంబిక ముసిముసి నవ్వులు నవ్వుతోంది. గుడినుంచి వెలుపలికి వచ్చేసరికి చల్లగా వెన్నెలకూడా వచ్చింది. పిచ్చాపాటీ మాట్లాడుకుంటూ నలుగురూ స్వర్ణముఖి యిసుక తిన్నెలపైన కూర్చున్నారు. వెన్నెల కొండకోనలమీద, గోపుర కలశాలమీద, ఏటిలో నీటి పాయలమీద తళతళా మెరిసిపోతోంది.

"ఎలా వుందమ్మా మావూరు" అన్నారు సుబ్బరామయ్యగారు సుమిత్ర కేసి చూస్తూ.

"బాగుందండీ! చాలా బాగుంది!" అంది సుమిత్ర.

మాతృ సప్తకం

"బాగుందని మధ్యాహ్నమే క్యాంపు చేయాలని చూస్తున్నా కల్లేవుంది. అది జరగదు. రేపు తెల్లవారే ప్రయాణం" అన్నాడు రామకృష్ణ.

"అదేమిటయ్యా! ఏం తొందర? నాలుగు రోజులుండి పోకూడదూ? సెలవు లింకా వున్నాయిగా..." అన్నారు సుబ్బరామయ్యగారు.

"సెలవు లున్నా యనుకోండి! కాని యింకా చాలాచోట్లకు వెళ్ళాలి. వెంకటగిరిలో పరంధామయ్యగారున్నారు. గూడూరులో శేషాచలంగారిని చూడాలి. అలాగే నెల్లూరికి వెళ్ళాలి..." అన్నాడు రామకృష్ణ.

మరునాటి వుదయం ప్రయాణానికి ముందుగా రామకృష్ణ మార్కెట్ కెళ్ళి తెచ్చిన చీరా, రవికె ముక్కలూ వాటిని పెద్దమ్మ చేతి కిచ్చి సాష్టాంగపడి నమస్కరించాడు.

భర్తను అనుకరించడం తప్ప మరేం చేయాలో తోచలేదు సుమిత్రకు!

"ఇవన్నీ ఎందుకు నాయనా! నువ్వు మమ్మల్ని మరచిపోలేదు. మాకంతే చాలు!" అంది చెమరించిన కళ్ళను చీర చెంగుతో తుడుచుకుంటూ పెద్దమ్మ.

"ఇది మీరు నన్ను మరచిపోకుండా వుండటానికే పెద్దమ్మా! మరొకందుకు కాదు. దగ్గర్లోనే వున్నాం గనుక అప్పుడప్పుడూ వస్తుంటాను. ఇప్పటికి సెలవిప్పించండి..." అన్నాడు రామకృష్ణ.

సుబ్బరామయ్యగారు సెలవనుకొని దంపతుల్ని ఆశీర్వదించారు.

వెంకటగిరిలో పరంధామయ్యగారు బహు కుటుంబీకులు. ఆయనభార్య పార్వతమ్మ రామకృష్ణకు పిన్నిగారు. కుటుంబం పెద్దదైనా పొలాలపైన మంచిఆదాయం వస్తుంది. పెద్దమేడ, కంచెక్క, గేదెలూ మొదలైన హంగులన్నీ వున్నాయి. రామకృష్ణ ఎంత పట్టుబట్టినా పార్వతమ్మ పిన్ని దగ్గర సాగింది కాదు. "కొత్త పెళ్ళికొడుకువి! కోడల్ని తీసుకొచ్చావు. నాలుగురోజులుండి పోకపోతే అదేం మర్యాద! ఊహూ, ససేమిరా వీల్లేదు" అంటూ ఆమె గట్టిగా చెప్పింది. ఆయింట్లో ఆమెది సుగ్రీవాజ్ఞ! రామకృష్ణ నాలుగు రోజులు వెంకటగిరిలో వుండిపోయాడు.

మళ్ళీ అక్కడినుంచీ బయల్దేరేనప్పుడు కూడా ఆయింటి యిల్లాలిని సత్కరించ డానికి మానలేదు. పార్వతమ్మకు చీరలకు కొదవలేదు. అయినా ఆమె ఈచిన్ని కానుకను స్వీకరిస్తూ మురిసిపోయింది. జన్మతహా కాస్తా ఆవేశస్వభావమేమో, ఆమె సుమి

త్రను దగ్గరికి తీసుకుని "చిట్టితల్లి! రామకృష్ణ చాలామంచివాడు. అంత మంచివాడు గనుకనే నీలాటి యిల్లాలు దొరికింది. మీరు గనుక వచ్చే సంవత్సరం వేసవిసెలవుల్లో తప్పకుండా రావాలి. అప్పటికి మీరు ఇద్దరుగా వస్తే నే వొప్పుకోను. మనుమణ్ణి మరచిపోకండి..." అని దీవించింది.

పదిపదిహేను రోజుల తర్వాత దంపతులు తిరుగుప్రయాణం చేస్తున్నారు. రాత్రివేళ. మాట్లాడినంతసేపూ మాట్లాడి ప్రయాణీకులు నిద్రమత్తులో జోగుతున్నారు. వాళ్ళ మాటలు వాటితో కలిసి వినవచ్చిన రైలు చక్రాల చప్పుడు—ఈ శబ్ద సమ్మేళనాన్ని జోలపాట క్రింద స్వీకరించి సుమిత్ర కాసేపు కునుకు దీసింది. హఠాత్తుగా ఆమె మేలుకొనేసరికి రైలు పంటపొలాలమధ్య పరుగెడుతోంది. రామకృష్ణ కిటికీలోనుంచి నిశాసౌందర్యాన్ని అవలోకిస్తున్నాడు.

"ఇంకా రెండుచీరలు మిగిలిపోయాయి గదండీ!" అంది సుమిత్ర సంభాషణను ఉపక్రమిస్తూ.

"అవును సుమిత్రా! మానవుడికి మంచి వూహ కలిగితేమాత్రం చాలదు. ఆ వూహ సఫలం కావడానికి అవసరమైన అనుకూల పరిస్థితులుగూడా చేయిదాటిపోకుండా వుండాలి."

సుమిత్ర కర్థంకావడంలేదు.

"అవును సుమిత్రా! మనం అయిదు చోట్లకు వెళ్ళాము. మిగిలిన రెండుచోట్లకూ వెళ్ళలేకపోయాము. శేషమ్మక్క బొంబాయిలో వుందట. అక్కడ ఆమెకుమారుడు ఉద్యోగంలో వున్నాడు. అప్పటికి అది కొంత నయం. మా రాజేశ్వరివదిన రాష్ట్రాన్ని కాదు ఏకంగా లోకాన్నే విడిచిపెట్టిందని మొన్ననే తెలిసింది..."

ఒకక్షణం ఆగి మళ్ళీ ప్రారంభించాడు రామకృష్ణ. "సహనానికి పర్యాయపదమేమిటని నువ్వడుగుతావనుకో సుమిత్రా, నేను రాజేశ్వరివదిన అని చెబుతాను. ఇంటినిండా బిడ్డలు. తన సిగరెట్లపద్దుకు, టిఫినుఖర్చుకూ పోనూ మిగిలినజీతాన్ని తెచ్చి భర్త ఆమె దోసిట్లో పారేసేవాడు. ఆ డబ్బును చేతబట్టుకుని రాజేశ్వరివదిన ఎంత సుభిక్షంగా సాగించేది సంసారం! స్వయంగా తనే బజారుకు వెళ్ళి బియ్యం తెచ్చుకునేది. కట్టెలు తెచ్చుకునేది. బిడ్డలకు జబ్బుచేస్తే, తనే హాస్పిటలుకు వెళ్ళేదిగూడా. ఆమె కష్టాలన్నిటిని కళ్ళతో చూస్తూ కూడా నేను ప్రతి ఆదివారమూ ఆమెను అతిథిగా దాపురించేవాణ్ణి. తను తినకుండా మిగిలించిన అన్నాన్ని నాకు పెట్టి ఆమె పస్తుండిన రోజులెన్నో నేను చెప్పలేను... తెల్లబోయి చూస్తున్నావేం సుమిత్రా! తెలియడంలేదూ, యిదంతా ఒక వారాలబ్బాయి స్వీయచరిత్ర..."

"ఏమిటి?" విస్మయంతో ప్రశ్నించింది సుమిత్ర.



"ఆనాడో స్వల్పం సైతం లెక్క చేయక ఈ పథకు ఇచ్చేసిన..."

"నిజం! చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోయారు. పంతులుగారి యింట్లో వుండి ఆయన చెప్పిన పనిచేస్తూ అయిదో తరగతి వరకూ చదువుకున్నాను. జీవకారుణ్య సంఘంలో ఉచిత భోజన సౌకర్యాలున్నాయని చెప్పి పట్టణానికి పంపారు పంతులుగారు. అక్కడికి వెళ్ళి వాకబుచేసే సరికి అలాంటి సంఘం లేదని తెలిసింది. హెడ్మాస్టరుగారిని చూచాను. కావలిస్తే ఫీజు లేకుండా చూస్తాను వారాలు ఏర్పాటు చేసుకోమన్నారాయన. శ్రీకంఠంగారు అప్పుడు హైస్కూల్లో లెక్కలమేష్టారు. ఆర్జన తక్కువైనా ఆయన ఉదారులు. ఇంటికి తీసుకెళ్ళారు. ఆయన భార్య వారంలో ఒక్కరోజు భోజనం పెట్టడానికి సమ్మతించింది. శ్రీకంఠం మేష్టరుగారే నన్ను పరంధామయ్యగారింటికి తీసుకెళ్ళారు. పరంధామయ్యగారక్కడ తాశీల్దారుగా వుండేవారు. ఇటు మేష్టరుగారు అటు తాశీల్దారుగారు బాధ్యత వహించడం వల్ల ఏడురోజుల భోజనపు ఏర్పాట్లు కుదరాయి. ఓరోజు సుబ్బరామయ్యగారిల్లు. ఆయన మునిసిపాలిటీలో వుద్యోగి. మరోరోజు శేషాచలంగారిల్లు. ఆయన డిస్ట్రిక్టు కోర్టులో ట్రాన్సులేటరు. అలాగే హైస్కూలుచదువూ యిలా జరిగిపోయింది. డబ్బులేని వాడికి ఉన్నతవిద్య అందని మానిపండే! కాని దిక్కులేని వాడికి 'బాబూ! నువ్వు తిన్నావా. లేదా' అనగలిగేపాటి ఆత్మీయత అంతకన్నా గగనకుసుమం. పెద్దమ్మ, పార్వతమ్మ, రాజేశ్వరి వదిన్నీ వీళ్ళందరూ ఆలోటును కొంత వరకూ భర్తీ చేయగలిగారు. వాళ్ళు నాకు జీవిత పథంలో ఒకచోటు కల్పించారు. నేనొక మనిషిగా తయారు కావడానికి తోడ్పడ్డారు. వాళ్ళ ఉపకృతికి ప్రత్యుపకృతి చేయడం నాచేత సాధ్యం కానిపని అని నాకు తెలుసు. కాని మన చేతిలోని పనిగనుక కృతజ్ఞత కలిగి వుండవచ్చును గదా!"

* * *

కొత్తకాపురం. ఓరోజు మధ్యాహ్నం కాలేజినుంచి యింటికి వచ్చాడు రామకృష్ణ.

"ఏమండీ! మీకు చెప్పకుండా నేనొక పనిచేశాను" అంది సుమిత్ర.

"మంచి పనేగదా! ఐతే సంతోషమే" అన్నాడు రామకృష్ణ.

"అదేంపని అని అడిగితే ముత్యాలు రాలిపోతాయటండీ?"

"అభ్యంతరం లేకపోతే చెప్పమరి!"

"ఆరోజు మాయింటికొచ్చిన కుర్రాడు, జ్ఞాపకముంది కదూ—వాడీరోజు వీధిలో కన్పించాడు..."

"................"


"పిలిచి ఎక్కడ భోజనం చేస్తున్నావబ్బాయ్? అని అడిగాను. 'ఇంకా ఎక్కడా కుదరలేదండి! వాళ్ళూ వీళ్ళూ సహాయం చేస్తామని చెబుతున్నారు' అన్నాడు."

"అందుకు నువ్వేమన్నావు?"

"ఆ ఏర్పాటేదో కుదిరేదాకా మన యింటికి రమ్మన్నాను"

రామకృష్ణ భార్యను దగ్గరకు తీసుకుంటూ "నువ్వు జగన్నాథంగారి అమ్మాయివే సుమిత్రా! కాని రామకృష్ణ భార్యవని గూడా ఋజువు చేసుకోగలిగావు" అన్నాడు. ★





ముగ్గురు వీరులు' చిత్రంలో నాయికా నాయకులు

సినిమా

ముగ్గురు వీరులు



భక్త కబీరులో నాగయ్య.

రాజాగారికి జబ్బు చేసినా, వారు పరలోకానికి వెళ్ళిపోయినా, రాకుమారుడు చిన్నవాడైనా, సేనాపతో మంత్రో రాజ్యాధికారాలు చేతబట్టి పెద్ద ఎత్తున కుట్ర చేయడం సృష్ట్యాదినుంచీ సాగుతోంది. చివరకి రాకుమారుడు, వాడి చుట్టుపక్కల తిరిగే హీరో హీరోయినూ, ధర్మమూ, సత్యమూ సమష్టిగా విగ్రహం(?) పొందడం రివాజు. ఇవన్నీ ఏకరిగిన సినిమాలు తీయడం కూడా మామూలే. సిటాడెల్ అధిపతి జోసెఫ్ తలియత్ జానిమర్ శ్రీ ముక్కొటి సుర్ణ వనలనించి కథ తీసుకు అల్లానన్నా. అది మదించి సినిమాకు ఎంచేటందుకు పనికేది మామూలు జానపద కథా చట్రమే. అందులో ఎగించిన చిత్రం కొత్త రంగులలో హంగు లలో కంటికి పసరుగా ఉండడమే ఏ దర్శకుడయినా సాధించగలిగే ఘనకార్యం. ఈ దర్శకుడు ఆ పని చాలవరకు సాధించాడు. కంటికి పసరుగాను చేసి అదిరేలాగానూ కూడా ఉంది 'ముగ్గురు వీరులు' చిత్రం. వాతే పుష్కలంగా కత్తి యుద్ధాలూ, కర్ర యుద్ధాలూ ఉన్నాయి. ఉన్నవన్నీ ఉత్సాహకరంగా తీశారు. మన సినిమాలో అరాటాలే తప్ప పోరాటాలు అన్యాకంగా తీయడం అరుదు కొబట్టి ఈ చిత్రంలో దర్శకుడూ వీరులూ చూపిన ప్రతిభను విశేషించి మెచ్చుకోవాలి,

కథమటుకు సుపరి చిత్రమైనదే. అంతే శ్రీముక్కోటియార్ను ముక్కికి మొక్కి ఉంచని చలోపించటం లేదు.

ఇందులో డైలాగులో చనిపోయిన మహారాజు చాలా పాటిగా ఉండి ఉండాలి, అందువల్ల సేవిడా కిరేకుల పసివాడిని యువరాజును ఇంకుంగా జబాబు అంతా మహారాజని వ్యవహరిస్తారు. మొత్తనికి క్రమమహారాజు గారి హయాంలో రాజ్యం నడుపుతున్న సేనాని సర్వాధికారి ఆపిల్లవాడిని ఖయిదు చేయించి అతడి అక్కగారిని పెళ్ళాడి తాను రాజు కావాలనుకుంటాడు. అవినీతి పరురాలైన ఒక స్త్రీ హాసా అతనికి తోడుగా ఉంటూ తన ప్రయోజనాలకోసం కుట్రలు సాగిస్తుంది. ఈ స్థితిలో విజయపురి వీరుడు అదేశంలో రాచకార్యాలు చక్క బెట్టడానికి వస్తాడు. అక్కడ పాలిపుడి మార్గా పోవకాలలో కూర్చుని తోపతారా ఉండే మిగతా ఇద్దరు వీరులతో కలిసి సాడింపరి కీ చేస్తాడు. యుద్ధాలు చూసి ముచ్చపడేవారు చూసి ముచ్చపడే సన్ని వేశాలలో వీరు సర్వాధికారితో పోరాడి విజయాన్ని సాధించడాన్ని దర్శకుడు తలియత్ సమర్థంగా చిత్రించారు. పాటలూ, నేపథ్య సంగీతం వినడానికి బాగున్నా, 'చివరి తంగిలిలో వారికి వినబడవన్న అనుమానంగల్లు కొబోలు ధాటిగా రికార్డు చేశారు రెండుమూడు పాటలు మటుకు చాలా హాయిగా ఉన్నాయి. రాజా, జిక్కి, శ్రీనివాస్, సుశీల, కోమల పాడారు. ఈ చిత్రం వాల్యూమూసి ఇది డబ్బింగ్ అని అనుమానపడడం తగదు. తమిళంలోనూ సీ తెలుగులోను షూట్ చేశారు. నటులు తమిళులు అయినందువల్ల ఆంధ్రగాత్ర ధరులు మాటలు చెప్పారు. బహుశా అందువల్లనే చిత్రాలలో తమిళ భావ యాస వినిపిస్తున్నందువల్ల వారి తెలుగు భాషకూడా నిండా తమిళంగా ఉండడం, కొంత ఫరవాలేదు. ఒక్కటే మాట్లాడ్తే. ముద్దుకృష్ణ గారు ముచ్చటగా, అచ్చటచ్చటా కవిత్వం చిలికిస్తూ వ్రాసిన మాటలు వీరి గొంతుకలవల్ల, హాస్యమనుకుని వాడిన మాసల్లు దెబ్బతిన్నాయి. హీరో హీరోయిన్ల కొంత మాత్రం కూడా పట్టలేదు.

యుద్ధాలలోను, చమత్కారంలోను సమితంగా నిలబడేప్పుడు ధైర్యం కోల్పోయినట్టు తోస్తుంది హీరో హీరోయిను కలపేసుకుంటే దృశ్యాలలో హీరోను సుకుపుగా సు రించ

బెర్లిన్ ఉత్సవానికి శ్రీ నాగిరెడ్డి ప్రయాణం

వచ్చే నెల బెర్లిన్‌లో జరుగనున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ బి. నాగిరెడ్డి భారత ప్రతినిధివర్గం నాయకుడుగా వెళ్తున్నారు. భారత ప్రభుత్వం ఇందుకై ఆయనను ఆహ్వానించింది.

ఈ ఉత్సవానికి వెళ్ళినప్పుడు, శ్రీ నాగిరెడ్డి అక్కడ ఇతర దేశాల చిత్ర నిర్మాతలను కలుసుకొని, వారితో కలిసి చిత్రాలు తీసే అవకాశాలపై చర్చలు జరుపుతారని తెలుస్తుంది.

'పృథ్వీ థియేటర్స్'కు భరతవాక్యం

భారత దేశంలో నాటక రంగానికి జవ జీవకమని, ఉన్న నాటన్నిటికన్న మిన్న అని పేరొందిన నాటక సంస్థ పృథ్వీ థియేటర్స్‌కు ఈ మాసాంతాన భరత వాక్యం పాడుతారని తెలిసింది. ఆనారోగ్య కారణాలవల్ల ఆ సంస్థ అధిపతి, ప్రసిద్ధనటుడు శ్రీ పృథ్వీరాజ్ కపూర్ ఈ నిర్ణయం చేశారు. ఘద్దర్, పఠాన్, దీవార్, కిసాన్ తల, ఇటువంటి ప్రఖ్యాత నాటకాలను దేశవ్యాప్తంగా ప్రదర్శించిన పృథ్వీ థియేటర్స్ ఎంతో నటులకు, సంగీత దర్శకులకు శిక్షణనిచ్చి దేశంలో ఎన్నో నాటక సంఘాలకు మార్గదర్శి.

ప్రముఖ సినిమానటులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, త్రిలోక్ కపూర్, ప్రేమ్‌నాథ్, దర్శకుడు మోహన్ సైగల్, బి. ఎం. వ్యాస్, సంగీత దర్శకులు శంకర్, జైకిషన్ ప్రభృతులంతా తమ తమ విద్యలలో ఓనమాలు ఇక్కడే నేర్చుకున్నారు.

పృథ్వీ సంస్థ ఇంతవరకు మొత్తం 2700 ప్రదర్శనాలిచ్చింది. దీవార్ వంటి నాటకాలు కొన్ని ఒక్కొక్కటి 800 సార్లు ప్రదర్శించింది. అన్నిటా పృథ్వీరాజ్ నటించాడు.

ప్రస్తుతానికి మూసివేసినా, నెమ్మదిమీద మళ్ళీ చిన్న కంపెనీ నెలకొల్పి నాటక కళారాధనను [illegible] కొనసాగిస్తానని ఆయన అన్నారు.



'జల్సారాయుడు'లో జగ్గయ్య, జమున.

ఫోటో చూడండి.

నటీనటులను ప్రశంసించినా ఇంతకన్న ఎక్కువ వర్ణించకపోవడానికి కారణం గ్రంథ విస్తరభీతి యొంతమాత్రం కాదు. సీరియల్ పరిపాలన్న భయమున్నా లేదు.

ప్రవృత్తికైఅయినా ఉత్సాహకరమైన యుద్ధాలూ, అందమైన ఛాయాగ్రహణం కావాలనుకున్నవారు ఈ చిత్రం తప్పక చూడవచ్చు. ★



'రాణిరత్నప్రభ'లో సి. ఎస్. ఆర్., అంజలిదేవి.

అనువాద చిత్రాలు

మద్రాసులో అనువాద చిత్రాల జోరు ఎక్కువగా ఉంది. అగ్రతాంబూలం తెలుగువారిది. తమిళ హిందీ భాషల చిత్రాలను తెలుగులోకి డబ్ చేయించేవారే ఎక్కువ. ప్రస్తుతం తర్జుమా అవుతున్నవి 27 చిత్రాల దాకా ఉన్నాయి.

కిందటి నెల సెన్సారు అయిన 18 లోను తెలుగు చిత్రాలు 7, తమిళం 5, హిందీ 1 వున్నాయి.



'భక్త శబరి'లో శోభనబాబు.



'శివగంగ వీరులు'లో వీరప్ప, ఎమ్. ఎన్. రాజం.

సాహితీ ఆర్ట్స్ పిక్చర్స్ వారి తొలిచిత్రం నిర్మాణం గత వారం వాహినీ స్టుడియోలో ఆరంభమైంది. చిత్ర పరిశ్రమలో ఇరవై ఏళ్లుగా ఉన్న డి. బి. నారాయణ ఈ చిత్రం నిర్మాత. అమరసందేశం, పెంకి పెళ్ళాం, బండరాముడు చిత్రాలలో సహ నిర్మాతలుగా వ్యవహరించిన ఇద్దరిలోనూ ఈయన ఈ చిత్రం, డి. భావనారాయణ వేరుగా ఒక జానపదచిత్రం నిర్మిస్తున్నారు.

ఇప్పుడు సాహితీవారి చిత్రంలో నిర్మాత నారాయణ, అనుంచర్ల శేషగిరిరావు అనే కొత్త దర్శకుడిని పరిచయం చేస్తున్నారు. ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి మొదలగువారు నటిస్తున్నారు. రచయిత ఆరుద్ర, సంగీత దర్శకుడు పెండ్యాల.

కాన్స్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో తొలిసారిగా భారతదేశం అవహేళనకు గురిఅయింది. పరిమాణందృష్ట్యా ప్రపంచంలో మన ఫిలిం పరిశ్రమది రెండవస్థానం. ప్రమాణాలదృష్ట్యా ముఖ్యంగా డాక్యుమెంటరీ చిత్రాల విషయంలో భారతదేశానికి అంతర్జాతీయస్థాయిలో గొప్ప ప్రతిష్ఠలున్నాయి. గౌతమబుద్ధ వంటి చిత్రాలు బహుమతులు తెచ్చుకొన్నాయి.

గతవారం కాన్స్‌లో మటుకు కథ అడ్డం తిరిగింది. ఇట్జామిగ్ తీసిన చిన్న చిత్రం 'శృంగారి' అనేది అక్కడ ప్రదర్శించినపుడు దేశదేశాల ప్రతినిధులు ఆ చిత్రానికి ఈల కూతలతో, చప్పట్లతో లేవి డీ కొట్టి హేళన చేశారు.

కొప్పు ముడవడం ఆ చిత్రంలో వస్తువు. అనేక రకాల కేశాలంకరణ విధానాలను చూపిస్తూ అరగంటసేపు సాగుతుంది. ఇంత పెద్దపద్ధతిలో చూపించడానికి ఇంతకన్న మరేదీ దొరకలేదా అని చూచినవారంతా విమర్శించారు. పైగా దీనిపై అరగంటసేపు నడిచే చిత్రం తీయడం హాస్యాస్పదమన్నారు.

వివాహం

ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు, నిర్మాత శ్రీ పి. పుల్లయ్యగారు తమ ప్రథమ పుత్రిక చి॥ సౌ॥ పద్మావతి బి. ఎస్‌సి. ని, శ్రీ సి. సూర్యనారాయణగారి ద్వితీయ పుత్రుడు చి॥ జగన్నాథభూపతి బి. ఇ. ఆనర్స్ ఎం. ఎస్. కు ఇచ్చి ఈ నెల 12 న మద్రాసులో వైభవంగా వివాహం జరిపించారు. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, చలనచిత్ర ప్రముఖులు శ్రీయుతులు కె. వి. రెడ్డి, ఎ. నాగేశ్వరరావు, ఎన్. టి. రామారావు, ఎస్. త్రివిక్రమరావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, రేలంగి వెంకటరామయ్య, ఆదినారాయణరావు, శ్రీమతులు అంజలీదేవి, సావిత్రి ప్రభృతులూ, పలువురు ప్రముఖులూ వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. ★

బంధుప్రేమ

(15 వ పేజీ తరువాయి)

విసుగ్గా భర్తకేసి చూసింది.

"నేను... నేను... అనేది ఒక్క మాట! ఏదో కల్పించుకొని కాలక్షేపం చెయ్యమని"

"అదే నీ విలువ కాదంటున్నా... అసలా విషయమైన గుమ్మం యొక్క దానికి విలువలేదు"... లలిత కచ్చితంగా చెప్పేసింది.

"సత్యం మూర్ఖంగా మాట్లాడితే నేనేం చేయగలిగి వుంది? నేను భార్యాదాసుడనయ్యానని పెద్దమ్మ పిల్లలూ అనుకుంటారు. నన్ను మా వాళ్లంతా భార్యాదాసుడిగా జమ చేసారు. నా మాటవిని..." ధర్మారాయుడు వినయంగా యింకా యేమిటో చెప్పబోయాడు. కానీ లలిత వ్యంగ్యంతో: "ఎవరేమనుకొన్నా నాకు బాధలేదు. వాళ్లు గనక— మన గుమ్మం యొక్క దానికి మీ రంగీకరించితే నే వచ్చినంత వాళ్లేనని"— ఆడవాళ్ల అస్త్రం వుపయోగించి, ధర్మారాయుణ్ని లొంగ తీసేసుకుంది. ఇప్పుడు పెరుగు అన్నం ముద్ద నోట్లో పెట్టుకున్న ధర్మారాయుడు నిజంగా తిరిగి నిర్ఘాంతపోయాడు! తన అర్ధాంగి యింత మాటాడకుండా అంత పోట్లాడితే తానేం చేయగలడు?

"అది కాదు"— ధర్మారాయుడు దీనంగా భార్యకేసి చూసి. తిరిగి యేమిటో చెప్పబోయాడు కానీ యుద్ధ ధోరణిలో లలిత "నేను నా నటం మీ కిష్టమైతే— మీ యిష్ట ప్రకారం వాళ్లను గుమ్మం యొక్కించుకోండి"— అనటంతో ఓ తగ్గిపోయాడు.

"అంత కోపంగా? పోనీ నీ యిష్ట ప్రకారం కానీ..." భారంగా నిట్టూర్పుతూ అన్నాడు ధర్మారాయుడు.

"చిత్తం..." లలిత వినయంగా నవ్వింది. ఇప్పటికామె ముఖంలో సంతోషం కనిపించింది.

ధర్మారాయుడు గింజు ముద్దలో పెడుతూ అన్నంపూర్తి చేసి మంచినీళ్లు త్రాగి అన్నాడు "నువ్వివాళ అంతే అంత తీసి కట్టుగా మాట్లాడుతున్నావే కానీ ఆవిడ మనగుమ్మం ఎక్కితే—ఎక్కడానికి విలువ లేదని నోరారా చెప్పగలవా? మా పెద్దమ్మ... పార్వతీదేవితో సమానం కదా—" అని.

"అసలు నోరారా చెప్పటానికి... మనం యింట్లో వుంటేకదా..." లలిత ముసి ముసిగా నవ్వింది. ధర్మారాయుణ్ని మరోమారు నిర్ఘాంతపరచింది. అతడు అర్థంకాని అయోమయస్థితిలో భార్యకేసి చూశాడు.

"నేనీ పెద్దమ్మగారిబారినుంచి తప్పించుకోటానికింత క్రితమే పన్నాగం సిద్ధం చేసికొని వున్నానులెండి... మీకు మీనాటి గుమాస్తా రంగారావు వాళ్ల చెల్లెలు పెళ్లి సందర్భంలో శుభలేఖ యిస్తు, ప్రత్యేకించి చెప్పాడు జ్ఞాపకం వుందా?"

"అవును! పెళ్ళికముందు పూటే వచ్చి మన సంపతుల్ని అక్కడ కొంతమంచి చెద్దా మనుకున్నాడు కూడా కాని ఆ వారాలు వాళ్ళ యింట్లో నా డావిట్లు యేలాగూ వుంటాయ్" అన్నాడు చెల్లెలు పెళ్లి సందర్భంలో రంగారావు చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకుంటూ ధర్మారాయుడు.

"ఆ... అంతే కాదు... తెల్లవారితే శనివారం అనగా పెళ్లి. శుక్రవారం రాత్రికి అంటే రేపు రాత్రికే మనం అక్కడికి చెక్కేయ్యాలి. ఎంతైనా వూళ్లో నే కదా... శనివారం ప్రొద్దుట బండికి దిగిన ఆవిడ మన యింటికి గుమ్మమెక్కుతున్న తాళాన్ని చూసి కిక్కురు మనకుండా ఆ వేళే యే బండికో యెక్కేస్తుంది. మనం ఆదివారం మధ్యాహ్నానికి యేలాగా రాం కనుక మరి బాధలేదు" లలిత విజయోత్సాహంగా నవ్వింది.

"మ్చ్... ఈవూళ్లోనే ఇన్ని గంటలో నే పెళ్లి అన్న సంగతి వాళ్ళకు తెలిస్తే "ఛీ. మీరు చెంబూ నీళ్లతో లేచిపోయిన్నారు" ధర్మారాయుడు బాధగా అన్నాడు!

"అబ్బ! ఆ కోపమంతా మీ కెందుకండీ. కొ మనయింటావిడతో, మంచీ చెడ్డా చెప్పి పగులకొంటాగా! సకం వూళ్ళోనే పెళ్లి కెళ్లిన సంగతి తెలియకుండా చేసే పూచీ నాదిపరా"

"ఎలాగయినా నువ్వు అసాధ్యురాలవ్. నా మాటవిని" ధర్మారాయుడు చేయి కడుక్కోటానికి దొడ్లోకి నడుస్తు తిరిగి ప్రాధేయపూర్వకంగా యేమిటో చెప్పబోయాడు. కానీ లలిత నిర్లక్ష్యంగా "మీకేం తెలియదు. వూరుకోండి! ప్రేమ వున్నట్టుగా యీ బంధువులు బయలుదేరి. సందు దొరికిన చోటల్లా తిష్ఠ వేస్తుంటారు. ఈలా నన్ను తగిన విధంగా బుద్ధి చెప్పనివ్వండి" - అంటూ లేచి -

ధర్మారాయుడు నోరు తెరవలేకపోయాడు. ఆ మర్నాటి మధ్యాహ్నం.

* * *

లలిత యింటి యజమానురాలు సుందరమ్మగారితో పిచ్చాపాటి చెబుతూ, మాటల మధ్యలో: "సుందరమ్మ పిన్నిగారూ! నాకు మీరొక చిన్న సహాయం చేసి పెట్టాలి"—అంది. ఆవిడకు నలభై సంవత్సరాల

బంధు ప్రేమ

పేచీలు వుంటాయి. ప్రతీ సందర్భంలోనూ లలిత సహాయం కాంక్షించే సుందరమ్మగారు: "నీ కేం! మీకొకే యే విధంగా సహాయ పడగలను?"—అని అడిగింది

అప్పుడు లలిత నవ్వుతూ అంది: "రేపు శనివారం వుదయం మా యింటికి బంధుప్రేమ ఒలకబోస్తూ శివ కేశవటానికి బంధువులు రాబోతున్నారు. వాళ్ళు మా వారికి కావలసినవాళ్ళు కూడా లెండి"

"అయితే రేపటినుంచి మీ యింట్లో పిండివంటలకు లోటులేదన్నమాట..."—సుందరమ్మగారు నవ్వింది.

"ఆ సంగతి అలా వుంచి. ముందు నే చెప్పేది వినండి! వాళ్ళంటే మా వారికి అభిమానం, ప్రేమా వున్నాయ్! వాళ్ళకేమో ముట్టచెప్పాలని యీ మధ్య వుద్దేశం కూడా! అయితే—వాళ్ళు మా యింటికి రావటం—నాలుగురోజులు తిష్ఠ వేయడం నాకిష్టం లేదు."

"బాగు బాగు" సుందరమ్మగారు ఉత్సాహంగా తిరిగి నవ్వింది. అదికేటుకంటే నాకు యేలాంటి సహాయపడదా!

"అందుకోసమని నేను తమాషా ఎత్తు వేశాను. నా ఎత్తుతో బంధుప్రేమ కనపరిచే ఆబంధువులు తిరిగి మన ముఖ్యం యెరుగరు. ...దీనికే మీ సహాకారం నాకు కావాలి."

"నే యేం చేయాలో చెప్పండి."

"రేపు శనివారమేగా! రేపువుదయం బండి దిగి వాళ్ళు మనింటికి వస్తారు. ఇంటి చిరునామా వాళ్ళకు తెలుసులెండి మేంవూళ్ళో లేమని... ఎప్పుడు వస్తామో, తెలియదనీ మీరు చెప్పాలి"

"అయితే మీరు..."

"ఇంటికి తాళంవేసి—మా జాగ్రత్తలో మేం వుంటాం లెండి... వూళ్ళోనే వున్నా ...అదిగో రంగనాథ్వాహ్నం కాదూ మేం మీ కళ్ళపడం... మాకు అవకాశం కూడా అలా కలిసొచ్చింది..."

ఈలా లలిత యేమిటో చెప్పగా—

"అబ్బ! ఎంత దొడ్డదానవమ్మా! సరే అలాగే చేదాం"—అంది సుందరమ్మగారు! ఇంతలో "అవిసెఫ్రూ" (బడిపంతులు) కాఫీకి రావటంవల్ల ఆ సంభాషణ ఆగిపోయింది!

ఈ మధ్య జరిగిన సంఘటనల వివరాలు మనకనవసరం. కాని జరిగిందిది. శనివారంవుదయం బండికి—రాధమ్మగారు తన సంతానంతో దిగుతుందని వూహించిన లలిత భర్త గరాజాయుడ్ని కీలుబొమ్మ చేసుకొని వొట్టనే బ్రహ్మాస్త్రాన్ని వుపయోగించి—

శుక్రవారం రాత్రికే భర్త స్నేహితుడు రంగారావుగారింటికి పిల్లలతో వెళ్ళి ఆ శుభకార్యానంతరం-ఆదివారం సాయంకాలం నాలుగుగంటల వేళ.. వచ్చిన బంధువులు వెళ్ళిపోయివుంటారని మురిసిపోతూ భర్తతో యింటికి తిరిగివచ్చింది. ఒకమూల ధర్మారాయుడు తను వాటాలు తీస్తూంటే- పనికట్టుకు యింటి యజమానురాలు సుందరమ్మగార్ని పిలిచి "ఎవరయినా వచ్చారా" అని యోగక్షేమం చేసింది. "అవిని ఎవరూ రాలేదమ్మా"- అనగానే లలిత మనస్సు నిబ్బరమైంది.

"బతికించారు" అంటూ ధర్మారాయుడు శ్వాసం తీశాడు.

"వాళ్ళకు నే బుద్ధి చెప్పలేకపోయాను"- అంటూ లలిత ఇంట్లో ప్రవేశించింది. సరిగ్గా అదే సమయానికి వాళ్ళ వీధిగుమ్మం ముందు మూడు రిక్షాలాగాయి! వాటిల్లోంచి-ఎవరికోసమయితే ధర్మారాయుడు దంపతులు రెండు రోజులు యిల్లువిడిచి కాలక్షేపం చేశారో వాళ్ళే గనక! అప్పుడే వచ్చిన కొనడొలను వాళ్ళు వచ్చారు. లలిత ముఖం ఎందుకో వెలవెలబోయింది. ధర్మారాయుడు గాబరాతో "రా... పెద్దమ్మా...రండిరా"- అంటూ రాధమ్మగారినీ, వాళ్ళ పిల్లల్నీ లోపలకు ఆహ్వానించాడు. వీధిలో రిక్షాలు అలానే వుండగా రాధమ్మగారూ, పిల్లలూ ధర్మారాయుడిగారింట్లోకి ప్రవేశించారు! ఆవిడ చేతుల్లో ఏవో రెండు పొట్లాలున్నాయ్! పిల్లలు చాలామందవున్నా-లలిత చెప్పు చేతుల్లో పెరుగుతున్న వాళ్ళ వంటగల్ల ఆవిడ వెనకనే వాళ్ళు నెమ్మదిగా వచ్చారు, నిల్చున్నారు! "నిన్న ఉదయం రాలేదేం పెద్దమ్మా"— ఏదో అన్నాడు ధర్మారాయుడు. "వాళ్ళు నా గుమ్మం ఎక్కడానికి వీలులేదని ఒట్టు పెట్టిన" లలిత ఇప్పుడేం అనుకున్నదో కనీసం కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళు తెచ్చి ఇచ్చింది! కూర్చోటానికి చాపవేసి కూర్చోమంది.

"లక్ష్మీనారాయణగారు మమ్మల్ని వదలితే కదా! నిన్నా, ఈమధ్యాహ్నం కూడా వాళ్ళింట్లోనే మకాం. మీ పెదనాన్న ఉత్తరం వ్రాయబట్టి ఈ వేళ వదిలారు కాని.. లేకుంటే వదలనిస్తేనా రా?

...అమ్మ వాళ్ళను కళ్ళతో చూడకపోయినా...మిమ్మల్నయినా ..మీ ఇంట్లో ఈ కళ్ళతో మరోసారి చూసి, ఒక్కరోజు మంచినీళ్ళయినా మీ యింట్లో త్రాగి వెళ్ళకపోతే...నా మనస్సెలా తృప్తిపడుతుంది నాయనా? ఎంతైనా కావలసినవాళ్ళం కదా! ఈ దినం అయినా బయలుదేరమని ఆయన వుత్తరంలో వ్రాశారు. ఇప్పుడుమరో గంటలో హైదరాబాదువెళ్ళే బండివుందట గా! దానికే మేం వెళ్ళిపోతాం! మా రాయూ వాటికి టిక్కట్టు కూడా పుచ్చుకొన్నాడు. మనస్సున్నక ఇచ్చిన మాటప్రకారం వచ్చి మిమ్మల్నిద్దర్నీ-మీ యింట్లో చూసినందుకు చాలా సంతోషంగా వుంది. బంధుత్వం అంటే-దగ్గరగావున్నా.. దూరంగావున్నా ఒకళ్ళనొకళ్ళు చూసుకోటమేగా. ఏమమ్మా లలితా! కాసిని మంచినీళ్ళు ఇయ్యమ్మా! ఈ గోదావరి నీళ్ళు—తిరిగి ఎంతకాలానికి త్రాగుతామో..." రాధమ్మగారు నవ్వింది. ...లలిత నీళ్ళు తెచ్చియిస్తూంటే, "ఈపూటకయినా వుండవా పెద్దమ్మా" అన్నాడు దిగులుగా, మారాంచేసే కుర్రవాడి ధోరణిలో ధర్మారాయుడు. అది భోజనాలు చేయటానికి యేటూకాని వేళకూడా! "ఏలా వీలవుతుందిరా నాయనా! మరేం అనుకోకు... నే యెప్పుడూ నీ పెద్దమ్మనే..." అంది రాధమ్మగారు మందహాసం చేస్తూ! పిల్లలుకూడా ఆప్యాయతతో నీళ్ళు త్రాగారు.

అనంతరం, రాధమ్మగారు, తన చేతుల్లో వున్న పొట్లాల్లో ఓ పొట్లంచించి, కుంకుమ తననుదుట వుంచుకొని, లలిత ముఖానకూడా వుంచి, ఆ రెండు పొట్లాలూ ఆమెకిస్తూ: "కోడలుపిల్లా! ఈ బీద అత్తయ్య నీకు పెద్ద బహుమానాలు యేమీ తీసుకురాలేకపోయిందమ్మా! మరేం అనుకోకు! ఆ పొట్లం పువ్వులు: ఇది కుంకుమ. మన స్త్రీలోకానికి కావలసినవి యివేకదా"—అంది. ఆ మాత్రానికే లలితకళ్ళల్లో రెండుకన్నీళ్ళు నిలిచాయి. ఆమె జాలికొలిపేలా రాధమ్మగారి కేసిచూసింది. ఇప్పుడా అనూయకపు తలంపులు ఆమెలో ప్రవేశించాయి.

రిక్షాలవాళ్ళు బయటనుంచి బండికి టైమయినట్టుగా కేకవేశారు.

"వచ్చేస్తున్నాం! నాయనా ధర్మారాయుడూ! ఈ పెద్దమ్మను జ్ఞాపకం వుంచుకో అప్పుడప్పుడు వుత్తరాలు వ్రాస్తూండు. రండిరా పిల్లలూ! అంతా అన్నగార్కి, వదినలతో చెప్పి రిక్షాలెక్కండి"—రాధమ్మగారిలా అంటూ వుండగా—పిల్లలు వాళ్ళతో చెప్పి రిక్షాల దగ్గరకువచ్చి ఎక్కారు!

రాధమ్మగారుకూడా "వస్తాన్రా"— అని బయటకు వెళ్ళబోతూంటే. "ఓ మాట ఆగండి"—అంటూ లలిత వడిగా గదిలోకి వెళ్ళి తన పెట్టెతెరచి—జరీకొత్తచీర, రవికెలగుడ్డలతో, తిరిగి అక్కడికివచ్చి, రాధమ్మగారి ముఖాన కుంకుమవుంచి—అది యివ్వబోయింది!

ధర్మారాయుడు, భార్యలో యేర్పడిన మార్పుకు నిర్ఘాంతపోతూంటే—

రాధమ్మగారు ముసి, ముసినవ్వుతూ: "పిచ్చిపిల్లా! ఇప్పుడు నే చీటికోసం వచ్చాననుకుంటే! నాకు యిప్పటికిది చాలు. నీకడుపున కాయకాసినాక...నువ్వు యివ్వకున్నా...మంచిచీర పెట్టించుకు తీసుకుపోతాను"— అంటూ రిక్షాదగ్గరకు, రవికెలగుడ్డతో వచ్చి యెక్కేసింది! ఆవిడ వెనకనే దంపతులూ వీధిలోకి వచ్చారు.

"చీర తీసుకో పెద్దమ్మా"...అని ధర్మారాయుడేమిటో అనబోయాడు!

"అయ్యో! నీకూ మతిపోయిందేమిట్రా! ఇప్పుడీకేమీ వద్దు...లలితా! మరి వుంటాను....." — ఇలా రాధమ్మగారంటూండగానే—రిక్షాలు కదిలాయి...

సందు మలుపుదాకా, రిక్షాలను చూసిన ధర్మారాయుడు, అవి మాయమవటంతో నిట్టూరుస్తూ యింట్లో ప్రవేశించబోయాడు. లలిత వీధిగుమ్మంలో నిల్చొనివుంది. ఆమె చేతుల్లో కొత్తచీర యింకా! ఆమె కళ్ళు యింకా చెమరుస్తున్నాయ్! ఆమె కేసిచూసిన ధర్మారాయుడికది ఆనందం కలిగించింది! ★

రాజధాని కబుర్లు

(5-వ పేజీ తరువాయి)

'పాడి-పంటలు' అనే పత్రికను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నెలకొకసారి వెలువరిస్తానని ఎప్పుడో ప్రతిజ్ఞ చేసుకుంది. వ్యవసాయదారులకు కావలసిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు, ఏ ఋతువు కా ఋతువులో అందచెయ్యడం ఈ పత్రిక లక్ష్యమని, చెబుతూంటారు. కదా అని మనం నమ్మాల్సిన అవసరం లేదనుకోండి.

నవంబరు (1959) నెల పేరున వెలువడిన 'పాడి-పంటలు' సంచిక సుమారుగా నెలకిందట వెలువడింది. అట్ట అతిపల్చగా అందంగా వుంది, అచ్చుతప్పుండే. వెనుకభాగంలో "విశ్వకృషి ప్రదర్శని: ప్రదేశ వ్యవసాయ ప్రదర్శనశాలలు - ఆంధ్రప్రదేశ్ శాల మొట్టమొదట తెరవబడినది" అన్న శీర్షిక క్రింద "ఆయా దేశ ప్రతినిధులు మన వస్తువుల నాణ్యతను ఘనతను స్వయముగా చూచినపుడు విశ్వవ్యాపారములో ఆంధ్రులకృషికి ఒక ఉన్నతస్థాయి రాగలదని నమ్ముచున్నామని 11-12-1959 నాడు ఆంధ్రప్రదేశ్ ప్రదర్శనశాలకు ప్రారంభోత్సవము జరుపుతూ రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి అభిప్రాయాన్ని వెలిబుచ్చారు... 11-12-1959 నాడు విశ్వకృషి ప్రదర్శన తెరవబడగానే అమెరికా అధ్యక్షులు శ్రీ ఐసెన్‌హోవరు, మన కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ పంజాబురావు దేశ్‌ముఖ్‌తో ప్రదేశ వస్తుప్రదర్శనశాలకు వచ్చి రాత్రి సాయంత్రము గం. 6-30 నిముషములు అయినది..." అన్న వాక్యాలున్నాయి.


ఒక భయంకరమైన అడవిలా కనిపించే పై పేరాలో కళ్ళు మూసుకుని పడుకొని నిద్రపోతూన్న జంతువులా కనిపించే ఆ శీర్షికకి అర్థం ఏమిటో కనబడకపోతే, తర్వాత కంపరగొంగా పడగెత్తుతూ వచ్చిన తెలుగు వాక్యాల కర్థం తెలియకపోతే - ఆ పేరా చదవడం మానేయండి. కాని డిసెంబరు నెలలో జరిగిన విషయం, వాల్మీకిలా మోహం పెట్టి నవంబరు నెల సంచికలో వేసి ప్రచురించారు ఆ పత్రికాధిపతులని గుర్తించండి.

నెల్లూరు జిల్లా పుటూరు గ్రామంనుంచి లేఖద్వారా ఈ సమాచారం పంపించిన పాఠకుడు, మిత్రుడూ, అక్టోబరు, నవంబరు, డిసెంబరు, జనవరి నాల పత్రికలు ఏప్రిల్ మాసాంతంలో చందాదారులకు చేరాయని; ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల పత్రికలను చూసే భాగ్యం ఇంకా పాఠకులకు కలగలేదనికూడా రాశాడు.

దురదృష్టమనండి: ఆలస్యం గవర్నమెంట్ ప్రెస్‌లో ముద్రించడానికి కూడా వీల్లేదు- నవంబర్ సంచిక అట్టమీద అలా రాసిన తర్వాత. ★

ఆంధ్రసచిత్రవారపత్రిక

గళ్లనుడికట్టు-3



ఆధారాలు

అడ్డం

(2) ఈఊళ్లో ప్రపంచంలోకల్లా ఎక్కువ ప్రసిద్ధమయిన గోరీ ఉన్నది.

(8) తిరగేస్తే ఆయనం గదా!

(6) నందకుమారుల వనంలోని ముఖం.

(8) కొందరు వస్తారిపుడు కాని వాళ్లలోపగవాడు ఉన్నాడుజాగ్రత్త.

(9) 10 నిలువులోని వృత్తుని శేషం.

(11) అక్షరలక్షలు ఇస్తే సంతోషం చీటిలాగ వస్తుందా?

(12) సంస్కృతంలోమట్టిపాత్ర పేరు

(18) కరు తిరగబడినట్లు ఉంది.

(14) వాడిపలు ఊరిలోనివాడే!

(15)ఆశని వదిలించుకోవడంకష్టమే!

(16) మూడు యుగాల తర్వాతకలియుగమే అయినా ఫట్టికి సంబంధించినది మాత్రం లోపల దాక్కొని వుంది.

(17) ద్రవపదార్థం లోపల కాకుండా చుట్టూ వుండాలంటే తిరగేస్తే చాలు.

(20) మాటలకి అర్థం ఉండాలంటే కావలసినది వంశం.

(21) తలకిందులగా నడిచే సంతోషం అప్పుకోలేకుండా ఉంటే పరిసిలి.

(28) అరకప్పు కాఫీలోనే అందుకోవలసిన ఉపాయంకూడా వుంది.

(24) బొమ్మ

నిలువు

(1) దురదం సాగదీసి నీటిలో నేల్చండి.

(2) లోపం.

(4) తిరగేసేది.

(5) కష్టతర్వాత?

(7) ఎ(్రటింత

(10) 15 అడ్డ మధ్యను జాదమూకేవాడి ని తీసుకురండి.

(12) ఉదంకుడు పట్టుకొచ్చినవాటిలో ఒకటి.

(18) కలగా పులగమయిన ఈమాట చివరి అక్షరం ముందుంటే భయం లేదన్నమాట.

(19) గద్యం కాస్తకెక్కినా పద్యం కాలి దగ్గర పడుంటుంది.

(20) కాలిక్రింది శత్రువు.

(22) ఈ తరదిశకి ఎదురుపైపుకంటేమాట.

2-వ నుడికట్టుకు జవాబులు

1మే	ధా	2వి				3వా	కి	4వి
ష		5ధి	6ని		7రా	యి		పు
8ము	9సి		10జ	ల	గ		11కా	లు
	12గ్గు	13లు	ము		14ము	15డు	పు	
		ద్ధి						
	16అ	డు	17గు		18మె	ర	19క	
20ప	ర		21ర	పు	తు		22సి	23గ
ర		24తో	క		25కు	26శ		ణి
27క	ఋ	పు				28బి	అ	త

న్యూఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

ఆహారధాన్యాల దిగుమతి 47,25,000టన్నులు 1955 నాటికి 7,00,000 లకు తగ్గింది. ఉప్పొంగిపోయారు ప్రజలు. కాని ఆ దరిమిలాను దిగుమతులు పెరగడం మొదలు పెట్టాయి. వాటి కథ ఈవిధంగా ఉంది:

1956	...	14,20,000 టన్నులు
1957	...	35,88,000 ,,
1958	...	31 74.000 ,,
1959	...	38,07,000 ,,

అంటే 1955 నాటి 7 లక్షల టన్నులా దిగుమతి అల్లా 1959 లో 38 లక్షలకి పెరిగిందన్నమాట. నాలుగేళ్ళలో 31లక్షలటన్నుల "అభివృద్ధి"! ఇదంతా, ఆహార అభివృద్ధి పథకాలపైనా రివర్ వాలీప్రాజెక్టులపైనా 1942 నుండికోట్లాదిగాచేస్తున్న ఖర్చుకు పత్ఫలితం!

గతవారం అమెరికా భారత దేశాలు వ్రాసుకొన్న ఆహార సరఫరా ఒప్పందం ప్రకారం నేటినుండి నాలుగేళ్ళలో అమెరికా మనకి 160 లక్షల మెట్రిక టన్నుల గోధుమలను, పది లక్షల టన్నుల బియ్యం సరఫరా చేస్తుంది. దీనికై మన దేశం వారికి 607 కోట్ల రూ.లు చెల్లిస్తుంది. పోతే, ధాన్యం నిలవకి చేసుకొన్న ఏర్పాటుప్రకారం, మొత్తం సరుకులో ఈ నాలుగేళ్ళకి 40 లక్షల టన్నుల గోధుమ పది లక్షల టన్నుల బియ్యం ఇస్తారు. 1960 లోనే ఇవి మన దేశం రవాణా అవుతాయి. మిగతాది ఎలా ఎప్పుడు పంపాలన్నది 1961 జనవరి 1 వ ఉభయులూ కలసి నిర్ణయిస్తారు. ఆపైన పాలుసరిన వీలూ పాలూ చూసి మార్పులు చేసుకొంటారు.

పోతే, ఈ అమ్మకంద్వారా అమెరికా పుచ్చుకొనే 607 కోట్లలోనూ 512 కోట్ల రూపాయలను అభివృద్ధి పథకాలకోసం తిరిగి భారతప్రభుత్వానికి ఇస్తారు. అందులో సగం ఋణంగాను, సగం గ్రాంటుగాను ఇస్తారు.

అయితే, ప్రధానమంత్రి ఇతరులవద్దనుండి గ్రాంట్ల రూపంలో సహాయం తీసుకోవడం ఇష్టం లేదు. మరి ఇప్పుడు ఆయన తన పద్ధతి మార్చుకున్నారో, లేక ఈ పద్ధతి మార్పిస్తారో ఇంకా తెలియరాలేదు.

మొత్తంమీద ఒక్కటి గమనార్హం. రష్యా మనకి కొన్ని షరతులపై 180 కోట్ల రూ.లు ఇస్తే, అమెరికా షేషరతుగా 512 కోట్లు ఇస్తోంది. ఇందులో సగం డబ్బు తిరిగి బాకీ తీర్చ నక్కరలేనిది.

ఈ ఒప్పందం ముఖ్య లక్ష్యాలలో ఒకటి, ఆహారధాన్యాలధరలు పెరగకుండా చూడడం.

చెరకు పంట వేసే భూములు పెరగడానికి కారణం ప్రచారోద్యమం అనుకోవడంకన్న చక్కెర ధర పెరగడం అనుకోవడం సబబని ఇక్కడ చెప్పుకోవడం అప్రస్తుతం కాదు. అలాగే ధరలను నికరం చేయడంవల్లనే అమెరికాలో పంటలు మితిమీరి పండించడం జరిగింది. మన దేశంలోకూడా అలాటి కట్టుదిట్టం చేస్తే బాగుంటుందని ఈ సమస్య పరిశీలించిన ఫోర్డు ఫౌండేషన్ నిపుణులసంఘం సూచించింది.

ఆహారధాన్యాల దిగుమతికి గట్టి ఏర్పాట్లు చేసుకొని, ధాన్యం తగినంతగా నిలవ చేసుకొన్నట్లయితే ప్రభుత్వం కనీసం నాలుగేళ్లపాటు ఆహారసమస్యని అదుపులో ఉంచగలదు; అప్పుడు ఈవిధంగా పొదుపుచేసిన డబ్బును ఇతర కార్యాలకు వినియోగిస్తే మనకు అదనపు పన్నులు తప్పుతాయి. ★

బహుమతిపొందిన కార్టూన్



చిత్రకారుడు: ఎస్. శివవరప్రసాద్.

"ఏమండీ! నేను కుతుబ్ మీనార్ దగ్గరకు వెళ్లాలి. ఎక్కడ దిగాలో చెప్తారా?" అని అడిగాను ఒక బస్సు ప్రయాణీకుడు మరొకరిని.

"అలాగే- నేనూ అక్కడే పోవలసి యున్నది. నేను ఎక్కడ దిగుతానో చూడండి; దానికి ముందు స్టాప్‌లో దిగాలి. మీరు కుతుబ్ మీనార్ దగ్గరకు వెళ్లడానికి" అన్నాడు.

* * *

ఒకాయన తనతో పాటు రైలులో ప్రయాణం చేస్తున్న మరొకాయనను; "ఏమండీ! యీ రైలు కృష్ణానది (బ్రిడ్జి) మీదుగా వెళుతుంది కదండీ?" అని అడిగాను.

"అదేమిటండీ అలా అడుగుతారు! పోయితీరాలి. లేకపోతే అందులో పడిపోదూ?" అన్నాడు మరొకాయన.

* * *

(ఒక లోభితో)

"ఏమండీ! మీ రింత డబ్బు ఎలా సంపాదించారండీ?"

"అది పెద్దకథ ఉండండి! ఆ కిరసనాయిలు బుడ్డి ఆర్పేసివచ్చి చెప్తా."

* * *

"వాళ్లిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది"

"అయితే అగ్గిపెట్టెల ఖర్చు కలిసివస్తుందన్నమాట.

—వి. ఎస్. మూర్తి.

* * *

(ఇద్దరు సహోద్యోగులు)

మొ: ఓరే నేను రేపుదయం ఢిల్లీ వెళ్తున్నానురా!

చె

రెం: నేనమ్మనిదే ఎలా వెళ్తావురా?

(పోలీస్ ఇంట్లో దొంగలు జొరబడ్డారు.

పో. భార్య: ఏమండీ! మన ఇంట్లో దొంగలు పడ్డారు లేవరేమండీ!

పో: ఇప్పుడు నేను డ్యూటిలో లేను.

—నారం కృష్ణరావు, గొల్లకిడికి.

* * *

టీచర్: బంగారం ఎక్కడుంటుందో చెప్పు.

గోపాలం: పరీక్ష రేపుందనగా విద్యార్థుల ఇండ్లలో నండీ!

* * *

టీచరు: ఔరంగజేబు ఎటువంటివాడురా!

గోపాలం: రంగు జేబులు గలవాడండీ!

—కొండూరి శ్యామసుందరరావు. అవనిగడ్డ.

* * *

సబబు

"మీ గొడుగుతో నా కన్ను పొడిచారండీ!"

"అబ్బే. ఈ గొడుగు నాది కాదండి. మా పక్కింటివాళ్లది."

—ఆర్. వీరభద్రరావు. (విశాపట్టణం).

* * *

ఒకడు: మీ పరీక్ష పేపరు ఎలా వుందిరా?

రెండవవాడు: తెల్లగానే వుందిరా.

—వా. అం. రా.

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad